

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
హైదరాబాద్ సిటీ
fb.com/vaartha



PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

17-8-2017 గురువారం సంపుటి :23 సంచిక : 197 పేజీలు :12 వెల : 5.00

రోహిత్ ఆత్మహత్య వ్యక్తిగతమే!

తేల్చిన రూపన్‌వాల్ కమిషన్

సెంట్రల్ వర్సిటీ పిహెచ్‌డి విద్యార్థి మరణం వెనుక ఎవరి ప్రమేయం లేదన్న కమిషన్ నివేదిక

2016 జనవరి 17న హాస్టల్ గదిలో ఆత్మహత్యకు పాల్పడిన రోహిత్



హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: సంచలనం సృష్టించిన హైదరాబాద్‌లోని సెంట్రల్ వర్సిటీ పిహెచ్‌డి విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్యకు వ్యక్తిగత కా రణాలేనని అలహాబాద్ మాజీ న్యాయమూర్తి ఎకె రూపన్ వాల్ కమిషన్ స్పష్టం చేసింది. రోహిత్ ఆత్మహత్యకు యూనివర్సిటీలో నెలకొన్న ఎలాంటి పరిస్థితులు కారణం కాదని ఆ కమిషన్ తేల్చింది. రోహిత్ ఆత్మహత్యపై పూర్తి స్థాయిలో వివరాలను వెలికితీసేందుకు కేంద్ర మానవ వనరుల శాఖ ఈ ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయడం తెలిసిందే. రోహిత్ ఆత్మహత్య తరువాత సెంట్రల్ వర్సిటీతో పాటు దేశంలోని అనేక ప్రాంతాలలో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగడం, ఈ సందర్భంగా పలుచోట్ల గొడవలు చెలరేగడం విదితమే. ఈ నేపథ్యంలో ఏకసభ్య కమిషన్ రోహిత్ ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై అన్ని కోణాల్లో విచారించింది. ఇదే ≫2

అందరికీ ఒకే చోట దెబ్బలా?



నేరెళ్ల ఘటనపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన హైకోర్టు

పోలీసుల తీరుపై ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: సిరిసిల్లా జిల్లా నేరెళ్లలో పోలీసుల లాఠీఛార్జీ ఘటనపై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఈ ఘటనలో బాధితులందరికి ఒకే విధంగా ఎలా దెబ్బలు తగిలాయని ప్రశ్నించింది. ఈ ఘటనపై బుధవారం జరిగిన విచారణపై హైకోర్టు తీవ్రంగా స్పందించడంతో పాటు పోలీసుల తీరుపై మండి పడింది. దీనిపై ఈ కేసులో డిఐజిని సుమోటోగా 11వ ప్రతివాదిగా చేరుస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. గతంలో తెలంగాణ హోం శాఖ ముఖ్య కార్యదర్శికి హైకోర్టు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. ఈ ఘటనలో గాయపడిన బాధితులకు ఎంజిఎం ఆసుపత్రికి చెందిన ఇద్దరు సీనియర్ వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహించి, నివేదికను సమర్పించాలని హైకోర్టు ఆదేశించడం విదితమే. దీనికి సంబంధించిన నివేదికను హోం శాఖ హైకోర్టుకు సీల్డ్ కవర్‌లో బుధవారం అందజేసింది. ఈ ఘ టనపై స్పందించిన హైకోర్టు అందరు బాధితులకు ఒకేచోట ≫2

జాగ్రత్తగా నియామకాలు



84వేల ఉద్యోగాల నియామకాలకు కార్యాచరణ

న్యాయపరమైన చిక్కులు లేకుండా నోటిఫికేషన్లు

టిఎస్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌దే గురుతర బాధ్యత

టిఎస్‌పిఎస్సీలో 90 మంది ఉద్యోగుల నియామకం

శాఖలవారీగా భర్తీకి నోటిఫికేషన్లపై కసరత్తులు షురూ!

కెసిఆర్ ఆదేశాలతో కడియం, చక్రపాణి విస్తృత భేటీలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు16: రాష్ట్రంలో కొత్తగా 84వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాల్సి ఉన్నందున శాఖల వారీగా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఘంటా చక్రపాణి నేతృత్వంలోని అధికారులు, ప్రభుత్వప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కనీసం వారానికోసారి సమావేశమై ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లోను, గురుకుల విద్యా సంస్థల్లోనూ వేలాది మంది ఉపాధ్యాయుల నియామకం జరపాల్సి ఉన్నందున దానికి సంబంధించి వెంటనే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని డిప్యూటీ సిఎం కడియం శ్రీహరిని ముఖ్యమంత్రి ఆదేశించారు. పంద్రాగస్టు వేడుకల్లో ముఖ్యమంత్రి ఉద్యోగ నియామకాలకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఆ మరునాడే బుధవారంనాడు డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి, పబ్లిక్‌సర్వీస్ కమిషన్ చైర్మన్ ఘంటా చక్రపాణి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌సి సింగ్ తదితరులతో సిఎం మాట్లాడారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుం డా ఖాళీలను భర్తీ చేయడం, కొత్త ఉద్యోగాల నియామకం ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏ పని చేపట్టినా వాటిని అడ్డుకోవడానికి కొన్ని ప్రతీప శక్తులు కాచుకుని కూచున్నాయని, ఉద్యోగ నియామక ప్రక్రియను కూడా కోర్టు కేసుల ద్వారా అడ్డుకుంటున్నాయని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, న్యాయపరమైన చిక్కులకు అవకాశం లేకుండా నోటిఫికేషన్లు జారీ చేసి నియామక ప్రక్రియ చేపట్టాలని సిఎం సూచించారు. నోటిపికేషన్లకు ముందే న్యాయశాఖ అధికారులతో చర్చించాలని సూచించారు. ఎవరైనా కోర్టులో కేసులు వేస్తే కూడా వాటని సమర్థంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సిఎం చెప్పారు. అధికారులంతా పూర్తి సమన్వయంతో పనిచేయాలని కోరారు. శాఖల వారీగా ఉద్యోగ ఖాళీలను తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉద్యోగ నియామక ప్రక్రియను వేగంగా చేపట్టడానికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేశామని, దీని ద్వారా ఇప్పటికే 58 నోటిఫికేషన్లు జారీ చేసి నియామక ప్రక్రియను ముందుకు తీసుకుపోతున్నట్లు టిఎస్‌పిఎస్సీ చైర్మన్ ≫2

టిఎస్‌పిఎస్సిపై సిఎం అసంతృప్తి

ఉద్యోగ నియామకాల ప్రక్రియను పర్యవేక్షించాలని కడియంకు ఆదేశం

అత్యవసర సమావేశం నిర్వహించిన డిప్యూటీ సిఎం 2లో

శాఖల వారీగా ఖాళీల వివరాలు ఇవ్వాలని ఉన్నతాధికారులకు ఆదేశం

21న మరోమారు సమావేశం నిర్వహించాలని నిర్ణయం



బుధవారం హైదరాబాద్‌లో దక్షిణ కొరియా టెక్స్‌టైల్ ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి కెటిఆర్

ముగింపు దశకు నయీం కేసు విచారణ

3నెలల్లో దర్యాప్తు ముగించాలని భావిస్తున్న సిట్

బడా నేతలు, బ్యూరోక్రాట్లపై చర్యలు లేనట్లే

శేషన్నను పరారీలో ఉన్న నేరగాడుగా చూపనున్న సిట్ 3లో

రెండు వేల ఎకరాల్లో మెగా టెక్స్‌టైల్ పార్కు

కంపెనీలు కోరుకున్న విధంగా ప్రోత్సాహకాలు

అంతర్జాతీయ పరిశ్రమలకూ చోటు

దక్షిణ కొరియా టెక్స్‌టైల్ ప్రతినిధులతో మంత్రి కెటిఆర్ భేటీ

హైదరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త: కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో ప్రధాన పెట్టుబడిదారులుగా ఉండాలని దక్షిణ కొరియా టెక్స్‌టైల్ ప్రతినిధులను మంత్రి కె.తారకరామారావు కోరారు. బుధవారం బేగంపేట క్యాంపు కార్యాలయంలో దక్షిణ కొరియా టెక్స్‌టైల్ ప్రతినిధి బృందంతో సమావేశం అయ్యారు. కొపాతి చైర్మన్, యంగోన్ కార్పోరేషన్ అధినేత కిహాంగ్ సుంగ్ బృందం నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. కాకతీయ పార్కు స్వరూపం, సౌకర్యాలను కొరియన్ బృందానికి వివరించిన మంత్రి కెటిఆర్, రెండు వేల ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే టెక్స్‌టైల్ పార్కు, దేశీయ పరిశ్రమలతో పాటు అంతర్జాతీయ పరిశ్రమలకు వేదిక కాబోతుందన్నారు. పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే కంపెనీలకు దేశంలోని ఏ రాష్ట్రం ఇవ్వలేనన్ని ప్రోత్సా హకాలు ఇస్తామన్నారు. అంతేకాకుండా ఆయా కంపెనీలు కోరుకున్న విధంగా పార్కులో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. టెక్స్‌టైల్ పార్కులోని పరిశ్రమల అవసరాల కోసం ఇక్కడి కార్మికుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఓ శిక్షణా సంస్థను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫలితంగా పలు అంతర్జాతీయ కంపెనీలకు తెలంగాణలో స్కిల్ లేబర్ అందుబాటులో ఉంటుందన్నారు. దీంతో పాటు తెలంగాణ ప్రభుత్వ పారిశ్రామిక ≫2

చరిత్ర సృష్టించనున్న ఇంటింటికి నల్లా

అర్బన్ మిషన్ భగీరథ ప్రాజెక్టు ప్రారంభం 2లో

628 కోట్లతో 183 గ్రామాలకు స్వచ్ఛమైన నీరు: మంత్రి కెటిఆర్

చైనాలో ఘనంగా వైశ్ సమాఖ్య అంతర్జాతీయ సదస్సు

2 దేశాల సంబంధాలు మరింత మెరుగు: డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు 16: అఖిల భారత వైశ్య సమాఖ్య (ఎవిఎఫ్)8వ అంతర్జాతీయ సదస్సు ఈసారి చైనాలో జరిగింది. చైనా రాజధాని బీజింగ్‌లో జరిగిన ఈ సదస్సుకు దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు. పంద్రాగస్టు రోజున అక్కడ భారత జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మ్యారియట్ హోటల్‌లో అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఆ సదస్సు ప్రాంగణం భారత మూడు రంగుల జెండాలతోనూ, మూడు రంగుల వస్త్రాలతోనూ కళకళలాడింది. ఎవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ అధ్యక్షతన ఈ సదస్సు సాగింది. అఖిల భారత వైశ్య సమాఖ్య అంతర్జాతీయ సదస్సు ప్రతిఏటా పంద్రాగస్టు రోజు ఏదో ఒక దేశంలో జరుగుతూ వస్తుంది. దేశంలోని సమాఖ్య ప్రతినిధులు ఆయా దేశాల్లో ఉన్న సమాఖ్య ప్రతినిధులు హాజరవుతారు. పంద్రాగస్టు రోజున చైనాలో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు కూడా జాతీయ స్థాయి ప్రతినిధులతో పాటు స్థానిక ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఎవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ మాట్లాడుతూ భారత దేశ చరిత్ర, సంస్కృతిని ప్రస్తావించారు. ప్రధాని నరేంద్రమోదీ భారత దేశ అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడుతున్న అంశాలను వివరించారు. భారత దేశ అభివృద్ధిలోనూ, జాతి పునర్ నిర్మాణంలో వైశ్య సమాజం ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చైనా,భారత సంబంధాలు ఎంతో మెరుగుపడాల్సిన అవసరం ఉందని, ఆయన తెలిపారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



బీజింగ్‌లో వైశ్యసమాఖ్య అంతర్జాతీయ సదస్సుకు హాజరైన ప్రతినిధులు



బీజింగ్‌లో జరిగిన అఖిల భారత వైశ్యసమాఖ్య అంతర్జాతీయ సదస్సులో ప్రసంగిస్తున్న సమాఖ్య జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ

గువాహతిలో తెలుగు ఐపిఎస్ అధికారికి అరుదైన గౌరవం

ప్రత్యేక పోలీసు అవార్డుతో సత్కరించిన అసోం సిఎం



గౌహతి, ప్రభాతవార్త: అసోం రాజధాని గౌహతిలో తెలుగు ఐపీఎస్ అధికారికి అరుదైన గౌరవం లభించింది. తెలుగు ఐపీఎస్ అధికారి డా.జీవీ శివప్రసాద్‌ను అసోం ముఖ్యమంత్రి మంగళవారం జరిగిన 71వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రత్యేక పోలీసు అవార్డుతో సన్మానించారు. 2005 బ్యాచ్‌కు చెందిన అసోం-మేఘాలయ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన శివప్రసాద్ అసోంలో విపత్తుల నియంత్రణలో సమర్థుడైన అధికారిగా ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. ముందుగా అసోంలోని టెర్రరిస్టు ప్రభావిత ప్రాంతంలో పోస్టింగ్ ఇవ్వబడిన ఆయన ఆ రాష్ట్ర పోలీసు శాఖలో అప్పగించిన ఏ పనినైనా విజయవంతంగా పూర్తి చేయడంలో దిట్టగా ప్రసిద్ధి చెందారు. ప్రస్తుతం శివప్రసాద్ అసోంలోని పర్వతప్రాంతమైన కార్బి ఆంగ్లాంగ్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

రెండు వేల ఎకరాల్లో మెగా టెక్స్‌టైల్ పార్కు

≫ విధానం, ప్రాధాన్యతల గురించి కొరియన్ ప్రతినిధి బృందానికి మంత్రి వివరించారు. వరంగల్ పార్కులో అవసరం అయితే దక్షిణ కొరియా కంపెనీలకు ప్రత్యేకంగా కొంత స్థలాన్ని కేటాయించేందుకు ఉన్నట్లు తెలిపారు. టెక్స్‌టైల్ రంగానికి తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత తమను ఆకట్టుకుందని సుంగ్ అన్నారు. వరంగల్ విమాన సౌకర్యం గురించి మంత్రి ఆరా తీశారు. దీనిపై స్పందించిన మంత్రి, అంతర్జాతీయ స్థాయి యాంకర్ ఇన్వెస్టర్లను దృష్టిలో ఉంచుకుని కేంద్రంతో మాట్లాడి త్వరలోనే వరంగల్‌లోని ఎయిర్ స్ట్రిప్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సమావేశంలో ఐటిశాఖ కార్యదర్శి జయేష్ రంజన్, టెక్స్‌టైల్ శైలజారామయ్యర్‌తో పాటు ఇతర అధికారులు ఉన్నారు. రెండు రోజుల పర్యటన కోసం తెలంగాణ వచ్చిన దక్షిణ కొరియా టెక్స్‌టైల్ ప్రతినిధి బృందం మంత్రితో సమావేశం తర్వాత పరిశ్రమల శాఖ, టిఎస్ఐఐసి, హ్యాండ్ లూమ్, టెక్స్‌టైల్ శాఖల అధికారులతో భేటీ అయింది. గురువారం మెగాటెక్స్‌టైల్స్ పార్కుతో పాటు స్థానికంగా ఉన్న పరిశ్రమలను పరిశీలించనున్నారు.

అందరికీ ఒకే చోట దెబ్బలా?

≫ గాయాలు అవడం ఏమిటనీ ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ రామచంద్రరావు వివ రణ ఇచ్చారు. ఈ కేసులో ఎస్ఐ రవీందర్‌ను ఇప్పటికీ సస్పెండ్ చేశామని తెలిపారు. అయితే ఆయన్ను ఎందుకు సస్పెండ్ చేశారో, దీనికి సంబంధించిన పూర్తి వివరాల ను కరీంనగర్ డిఐజికి ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో పాటు ఈ కేసులో డిఐజిని 11వ ప్రతివాదిగా చేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. బాధితులకు అందిస్తున్న వైద్య సేవల నివేదికను రెండు వారాల్లోగా తమకు అందించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ఎస్పీ విశ్వజిత్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుల తరపు న్యాయవాది హైకోర్టును కోరారు.

ఆత్మహత్య వ్యక్తిగతమే!

≫ సమయంలో అతని కుటుంబ సభ్యులు, తోటి విద్యార్థులను, వర్శిటీ అధ్యాపకులను విచారించింది. అనంతరం రోహిత్ ఆత్మహత్యపై ఒక అభిప్రాయానికి వస్తూ కేవలం వ్యక్తిగత కారణాలతోనే అతను ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు నిర్ధారించింది. ఇందులో ఎవరి ప్రమేయం లేదని, జీవితంపై వున్న ఒకింత అసంతృప్తి కూడా ఆత్మహత్యకు ఒక కారణం అయివుండవచ్చని కమిషన్ అభిప్రాయపడింది. ఇదే విషయాన్ని రోహిత్ ఆత్మహత్యకు ముందు రాసిన లేఖలో వెల్లడించాడని కమిషన్ వెల్లడించింది.

వర్శిటీ నుంచి రోహిత్ కొంత కాలం పాటు బహిష్కరణకు గురైన మాట వాస్తవమేనని, ఈ క్రమంలో అతను కొంతమేర మానసిక ఒత్తిడికి లోనైన మాట వాస్తవమేనని, అయితే ఈ ఒక్క కారణమే ఆత్మహత్యకు కారణం కాదని కమిషన్ తేల్చింది.

రోహిత్ ఆత్మహత్యలో వర్శిటీ అధికారులతో పాటు కేంద్ర మంత్రులు దత్తాత్రేయ, స్మృతి ఇరానిల పాత్ర ఎంతమాత్రం లేదని కూడా కమిషన్ తేల్చింది. ఈ మేరకు రూపన్ వాల్ కమిషన్ యుజిసికి ఒక నివేదిక ఇచ్చింది. 2016 జనవరి 17వ తేదీన రోహిత్ తన హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

హైదరాబాద్ కలెక్టర్‌గా యోగితా రాణా

హైదరాబాద్, ఆగస్టు1 6, ప్రభాతవార్త: జిల్లా నూతన కలెక్టర్‌గా యోగితా రాణా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం నాడు ఉత్తర్వులు వెలువడ్డాయి. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా ఉన్న ఆమెను హైదరాబాద్‌కు బదిలీ చేశారు. హైదరాబాద్ కలెక్టర్ రాహుల్‌బొజ్జా దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. గత మూడు నెలలుగా జాయింట్ కలెక్టర్ ప్రశాంతి ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

టిఎస్‌పిఎస్సిపై సిఎం అసంతృప్తి

ఉద్యోగ నియామకాల ప్రక్రియను పర్యవేక్షించాలని కడియంకు ఆదేశం

అత్యవసర సమావేశం నిర్వహించిన డిప్యూటీ సిఎం

శాఖల వారీగా ఖాళీల వివరాలు ఇవ్వాలని ఉన్నతాధికారులకు ఆదేశం

21న మరోమారు సమావేశం నిర్వహించాలని నిర్ణయం



బుధవారం హైదరాబాద్‌లో సమావేశమైన డిప్యూటీ సిఎం కడియం, సిఎస్, టిఎస్‌పిఎస్సి చైర్మన్

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : టీఎస్‌పీఎస్సీపై సీఎం కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఉద్యోగాల నియామకాల ప్రక్రియను పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరిని ఆదేశించారు. దీంతో కడియం బుధవారం మధ్యాహ్నం అత్యవసరంగా సచివాలయంలో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి, సభ్యులు, సీఎస్ ఎస్పీ సింగ్‌తో పాటు విద్యా శాఖ ఉన్నతాధికారులు, న్యాయ శాఖ, ఆర్థిక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా డీఎస్సీ నోటిఫికేషన్‌తో పాటు ఉద్యోగ నియామకాలకు సంబంధించి క్యాలెండర్ రూపొందించడం, ఇప్పటి వరకు ఇచ్చిన, భవిష్యత్తులో ఇవ్వనున్న నోటిఫికేషన్లకు సంబంధించి ఎలాంటి న్యాయపరమైన చిక్కులు ఎదురు కాకుండా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే, ఆర్టీసీ మినహా మిగతా అన్ని ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీల భర్తీపై చర్చించారు. సమావేశం అనంతరం మీడియా ప్రతినిధుల సమావేశంలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి మాట్లాడుతూ ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారన్నారు. సీఎం ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించడమే కాకుండా శాఖల వారీగా సంఖ్యను కూడా వెల్లడించారని పేర్కొన్నారు. సీఎం ఆదేశాల మేరకు ఈ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయడానికి, న్యాయపరమైన ఇబ్బందులులేకుండా టీఎస్‌పీఎస్సీ ద్వారా వెంటనే నోటిఫికేష ను ఇవ్వడానికి గల మార్గదర్శకాలను రూపొందించడంపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. ఉద్యోగాల నియామకాల ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఇకపై న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నోటిఫికేషన్లు ఇచ్చినప్పుడు ఎదురవుతున్న న్యాయపరమైన ఇతర ఇబ్బందులను అధిగమించేందుకు తీసుకోవాల్సి న చర్యలపై అధికారులతో చర్చించినట్లు వెల్లడించారు. ఈ ఖాళీల భర్తీకి జాప్యం కాకుండా ఉండేందుకు శాఖల వారీగా గుర్తించి వాటి భర్తీ కోసం అభ్యర్థులకు కావాల్సి న విద్యార్హతలు, రోస్టర్ పాయింట్లను కూడా రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఇదే అంశంపై చర్చించేందుకు మరోసారి ఈనెల 21వ తేదీన సచివాలయంలో సమావేశం కావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ, సాధారణ పరిపాలన విభాగం ముఖ్య కార్యదర్శి ఆధర్ సిన్హా, టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణిప్రసాద్, న్యాయ శాఖ కార్యదర్శి నిరంజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

17-8-2017
గురువారం
హేవళంబి నామ
సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం కృష్ణపక్షం

దశమి ఉ. 11.03
మృగశిర రా. 10.35
రా. మ. 1.30-3.00
వ. శే. ఉ. 7.00 వరకు
పునర్వర్జ్యం లేదు

SINGAM KUIL RED WEDNESDAY
Draw No:114 DrawDate on:16/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 784815
2nd Prize Rs.7.000/- 15178
3rd Prize Rs.3.500/-
23204 32693 41177 45321 52121
64107 69702 82602 94271 95543
4th Prize Rs.200/-
0730 1696 2111 3446 4056 4683 5779
6019 6096 7494
5th Prize Rs.100/-
0766 1081 3350 4762 4983 7979 8021
8130 8728 9667
6th Prize Rs.50/-
0075 1586 2240 3688 5921 7541 8791
0278 1649 2251 3903 5928 7658 8800
0315 1682 2370 4016 6048 7667 8995
0323 1727 2383 4479 6232 7696 9298
0415 1740 2401 4555 6310 7850 9319
0780 1808 2541 4703 6546 7860 9482
0851 1835 2552 4901 6682 7986 9496
0941 1900 2579 4933 6748 8101 9573
1008 1944 2878 5068 6903 8102 9706
1246 1977 2983 5106 6907 8143 9848
1251 1998 3028 5519 6989 8215
1296 2040 3200 5524 7009 8341
1388 2065 3283 5587 7019 8567
1441 2114 3343 5746 7091 8595
1461 2145 3537 5782 7102 8598

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 621566
2nd Prize Rs.7.000/- 13782
3rd Prize Rs.3.500/-
47707 51155 52540 62233 71625
84954 87355 90898 91710 97721
4th Prize Rs.200/-
0029 2197 2978 3501 3597 5623 7062
7245 9002 9748
5th Prize Rs.100/-
1071 2431 3674 4540 7096 7393 8240
8337 9626 9671
6th Prize Rs.50/-
0046 1809 3148 4577 5704 7521 8939
0361 1981 3167 4628 6126 7523 8944
0507 2033 3240 4682 6143 7534 8996
0654 2152 3310 4731 6161 7570 9044
0670 2170 3449 4849 6199 7733 9073
0673 2280 3520 4907 6224 7837 9107
0709 2321 3762 5253 6355 7958 9221
0826 2399 3871 5269 6455 8310 9817
0946 2400 3927 5294 6486 8314 9847
0992 2509 4073 5443 6496 8362 9925
1068 2676 4224 5510 6713 8402
1092 2715 4243 5566 6804 8455
1187 2989 4424 5610 7001 8603
1308 3080 4464 5667 7140 8687
1413 3122 4542 5696 7473 8906

ROSA DEER PEARL WEDNESDAY
Draw No:114 DrawDate on:16/08/17

ROSA SERIES
1st Prize Rs.10.000/- R 499881
2nd Prize Rs.7.000/- 29100
3rd Prize Rs.3.500/-
09601 13522 18269 19450 21305
31151 40804 45830 62919 65751
4th Prize Rs.200/-
0990 1121 1213 2085 2695 3478 4856
4868 5406 5613
5th Prize Rs.100/-
0401 1074 1398 1766 4021 4534 5353
5850 8837 9658
6th Prize Rs.50/-
0019 1427 3237 4374 6272 7468 9054
0489 1513 3249 4388 6334 7512 9070
0498 1515 3353 4871 6409 7535 9147
0515 1844 3435 5074 6458 7537 9381
0555 1860 3462 5193 6461 7563 9457
0703 1883 3538 5368 6472 7593 9641
0747 1888 3650 5615 6707 7676 9680
0840 2002 3842 5624 6723 7893 9835
0850 2144 3891 5690 6853 8025 9859
0855 2200 3954 5840 7016 8669 9999
0986 2249 3976 5853 7099 8681
1026 2594 4064 5860 7347 8755
1091 2709 4153 5954 7356 8774
1167 2755 4257 6090 7402 8868
1205 3156 4258 6180 7423 8904

DEER SERIES
1st Prize Rs.10.000/- D 374822
2nd Prize Rs.7.000/- 44307
3rd Prize Rs.3.500/-
00690 06802 14835 20795 22918
32647 47977 52384 58401 61517
4th Prize Rs.200/-
0016 0255 1924 2381 2667 3633 4184
4357 4785 8023
5th Prize Rs.100/-
0196 0809 1925 2322 2357 4492 5617
8648 9347 9568
6th Prize Rs.50/-
0051 1622 3566 5042 6651 7736 8808
0064 1651 3573 5065 6683 7826 8900
0091 1821 3935 5218 6751 7916 8967
0206 1855 3974 5299 6991 7934 9126
0267 2089 4025 5311 6994 7961 9162
0565 2110 4046 5389 7105 8139 9186
0657 2263 4078 5471 7247 8153 9364
0884 2670 4183 5633 7308 8298 9481
0908 2751 4409 5657 7332 8302 9721
0968 2987 4440 5790 7334 8313 9759
1234 3078 4550 5855 7420 8501
1267 3170 4587 5892 7471 8619
1449 3270 4607 6342 7551 8636
1547 3275 4705 6547 7708 8699
1594 3320 4831 6646 7726 8787

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:114 DrawDate on:16/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 045316
2nd Prize Rs.7.000/- 50907
3rd Prize Rs.3.500/-
00699 23258 31312 45318 69507
73210 75387 81588 87714 91368
4th Prize Rs.200/-
0848 2298 2570 2687 3758 4254 4975
5212 6246 7253
5th Prize Rs.100/-
0079 1428 1733 4360 4565 4829 5359
6025 6099 7446
6th Prize Rs.50/-
0072 1105 2549 4080 5481 7149 8902
0224 1353 2601 4206 5674 7255 8908
0227 1402 2887 4277 5683 7333 9255
0249 1464 2923 4586 5815 7385 9362
0567 1706 3298 4619 6041 7445 9471
0628 1782 3330 4676 6294 7511 9640
0682 2045 3333 4775 6339 7519 9685
0696 2056 3346 4784 6415 7750 9769
0700 2097 3467 4882 6439 8088 9976
0836 2202 3509 4894 6466 8124 9996
0927 2215 3550 4911 6701 8185
0988 2294 3746 5008 6790 8319
1032 2352 3944 5166 6797 8522
1049 2507 4045 5214 7053 8525
1099 2527 4072 5459 7065 8559

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 818446
2nd Prize Rs.7.000/- 29706
3rd Prize Rs.3.500/-
01046 09602 24470 36912 37629
49327 59612 62122 71460 81751
4th Prize Rs.200/-
0092 0382 0959 4308 5425 5843 6094
6880 8723 9503
5th Prize Rs.100/-
1315 1341 3254 3368 7439 7941 8279
8945 9155 9701
6th Prize Rs.50/-
0009 1813 3372 4656 5761 7070 8608
0134 1914 3396 4691 5832 7145 8759
0302 2138 3487 4851 5870 7613 8846
0313 2193 3541 5069 5951 7616 8915
0385 2204 3648 5207 6357 7724 8924
0570 2439 3764 5232 6468 7834 8984
0594 2574 3786 5309 6484 7846 9257
0735 2714 3866 5391 6489 7856 9571
0800 2825 3915 5412 6555 7917 9695
0828 2828 3997 5445 6700 7927 9883
0949 2935 4088 5516 6836 8098
1104 3112 4266 5565 6893 8103
1397 3130 4426 5732 6953 8291
1658 3178 4496 5737 6990 8438
1760 3357 4571 5745 7046 8576

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:114 DrawDate on:16/08/17

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 413595
2nd Prize Rs.7.000/- 79895
3rd Prize Rs.3.500/-
02755 04724 07876 32178 33660
42750 46068 71499 84931 92706
4th Prize Rs.200/-
1392 2135 2391 3961 4390 5035 5063
7655 8472 9141
5th Prize Rs.100/-
0015 0142 1286 1523 2225 2350 4920
5531 5834 9980
6th Prize Rs.50/-
0036 1743 2738 4051 6020 7980 9105
0115 1757 2843 4172 6046 8111 9112
0273 1827 2940 4175 6113 8127 9373
0337 1872 2975 4649 6191 8138 9534
0442 2027 3079 4673 6193 8201 9608
0449 2180 3092 4680 6263 8226 9617
0456 2420 3226 4948 6749 8320 9689
0564 2449 3268 4971 6849 8353 9777
0632 2504 3281 5004 7074 8372 9879
0637 2609 3341 5219 7147 8601 9972
0748 2620 3523 5514 7203 8622
1098 2640 3590 5572 7279 8869
1432 2669 3659 5717 7306 8910
1583 2730 3910 5793 7481 8917
1642 2733 4024 5823 7884 9096

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 510677
2nd Prize Rs.7.000/- 32820
3rd Prize Rs.3.500/-
01309 27833 31541 43323 44603
46212 86277 91059 92125 97771
4th Prize Rs.200/-
0322 1689 3311 4611 4735 6044 7069
8478 8886 9288
5th Prize Rs.100/-
1222 1974 2526 2861 4125 4235 4372
4709 7457 9189
6th Prize Rs.50/-
0239 1970 3725 4918 6498 8074 9479
0320 2005 3770 5057 6671 8212 9588
0539 2289 3775 5079 6947 8219 9719
0556 2334 3969 5283 7085 8388 9732
0820 2470 3970 5467 7110 8464 9764
0937 2471 4114 5507 7173 8493 9776
1010 2645 4134 5601 7199 8568 9849
1174 2657 4142 5664 7267 8792 9944
1198 2682 4189 5811 7316 8927 9982
1274 2992 4250 5821 7524 8985 9985
1359 3021 4421 5940 7842 9207
1362 3136 4431 6054 7935 9208
1376 3183 4581 6125 7951 9365
1635 3432 4639 6164 7998 9408
1656 3617 4725 6333 8020 9431

చరిత్ర సృష్టించనున్న ఇంటింటికి నల్లా

అర్బన్ మిషన్ భగీరథ ప్రాజెక్టు ప్రారంభం

628కోట్లతో 183 గ్రామాలకు స్వచ్ఛమైన నీరు: మంత్రి కెటిఆర్

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త: దేశచరిత్రలో 70ఏండ్లలో ఏరాష్ట్రం చేయనివిధంగా ఇంటింటికి నల్లా ఇచ్చి కేసీఆర్ ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తుందని ఐటి, పరిశ్రమల శాఖమంత్రి కె.తారకరామారావు అన్నారు. బుధవారం నగర శివారు కొంపల్లిలో రూ,628కోట్ల హెచ్ఎండబ్లుఎస్ఎస్‌బోర్డు నిధులతో అర్బన్ మిషన్ భగీరథ ద్వారా అవుటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న 183 గ్రామాలకు మంచినీటి సరఫరా కేంద్రాన్ని ఆయన మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం షాపూర్‌నగర్‌లో 220కోట్లతో ఏర్పాటు చేసిన రిజర్వాయర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన జరిగన సభలో ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజల వసతులు, అవసరాలను తీర్చేందుకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రణాళికా బద్ధంగా పరిష్కరించేందుకు మ్యానిఫెస్టోలోలేని పథకాలు కూడా ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ బిగించి కోటి కుటుంబాలకు స్వచ్ఛమైన నీరు అందించనున్నామన్నారు. ఒక్కో కుటుంబానికి 130లీటర్ల తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. తాగునీటితో పాటు కోటి ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. రాబోయే సంవత్సరం నాటికి ప్రతి ఇంటికి నల్లా ఇచ్చి మాట నిలబెట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయానికి ఇండ్లకు, పరిశ్రమలకు ఎర్రటి ఎండాకాలంలో కూడా 24గంటలు కరెంటు ప్రజలకు అందించిన ఘనత మాదే అన్నారు. ప్రజలకు మంచినీరు అందించడం ప్రభుత్వం కర్తవ్యంకాబట్టి అదినెరవేరుస్తున్నామని, ఐఎస్‌వో సర్టిఫికెట్ అందించిన స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సేవరేజ్‌బోర్డు వారు పట్టుదలతో ఉన్నారని, సంవత్సరం లోపు పూర్తి చేసి తీరుతామని అధికారులు ధీమా వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపి.మల్లారెడ్డి, ఎంపి.బూర నర్సయ్య, చేవెళ్ల ఎంపి. విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్‌రాజు, నరేందర్‌రెడ్డి, హెచ్ఎండబ్లు ఎస్ఎస్‌బోర్డు ఎండి దానం కిషోర్, మేడ్చల్‌జిల్లా కలెక్టర్ ఎంవి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బుధవారం కొంపల్లిలో మిషన్ భగీరథ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా స్థానికులతో మంత్రి కెటిఆర్

బోరుబావులన్నింటినీ తక్షణమే మూసివేయాలని చంద్రబాబు ఆదేశం

గుంటూరు మెడికల్, ఆగస్టు 16, ప్రభాతవార్త: ఎపిలో మూసివేయకుండా ఉన్న బోరుబావులను తక్షణమే మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలని సియం చంద్రబాబు పేర్కొన్నట్టు మంత్రి కామినేని తెలిపారు. బోరుబావి నుంచి ప్రాణాలతో బయటపడ్డ బాలుడు తల్లిని బుధవారం ఆయన గుంటూరు జిజిహెచ్‌లో పరామర్శించారు.. అనంతరం వైద్య ఆరోగ్యమంత్రి బాలుడ్ని జిజిహెచ్‌లో పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడును ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి కామినేని మాట్లాడుతూ బాలుడ్ని వెలికి తీయటంలో అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలను ఆయన ప్రశంసించారు. బోరుబావిలో బాలుడు పడటంతో అధికారులు హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టేలా సిఎం ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు.

జాగ్రత్తగా నియామకాలు

≫ ఘంటా చక్రపాణి ముఖ్యమంత్రికి వివరించారు. టిఎస్‌పిఎస్సీ ద్వారా ఇప్పటికే 5000 మందికి పైగా నియామకం అయ్యారని, మరో నెల రోజుల వ్యవధిలో 12వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ముగుస్తుందని సిఎంకు చెప్పారు. న్యాయపరమైన వివాదాలు కూడా కొలిక్కి వచ్చినందున త్వరలోనే గ్రూప్-1,గ్రూప్-2 ఫలితాలను ప్రకటిస్తామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసే భవిష్యతు త్తులో 84వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయాల్సి వున్నందున పబ్లిక్ సర్వీస్ కమిషన్ గురుతర బాధ్యత పోషించాలని సిఎం కోరారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు పని భారం పెరిగినందున అందులో కొత్తగా 90 మంది ఉద్యోగులను నియమించడానికి కూడా సిఎం అంగీకరించారు.

ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి, పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్ మన్ ఘంటా చక్రపాణి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్,ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు, న్యాయశాఖ కార్యదర్శి నిరంజన్‌రావు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి వాణీ ప్రసాద్, జిఎడి ముఖ్యకార్యదర్శి అధర్ సిన్హా తదితరులు సమావేశమయ్యారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియకు అవలంభించాల్సి న వ్యూహంపై చర్చించారు. శాఖలవారీగా ఉద్యోగాల భర్తీకి వెంట వెంటనే నోటిఫికేషన్లు జారీ చేయాలని నిర్ణయించారు. వచ్చేఏడాది ఏర్పడే ఖాళీల వివరాలను కూడా ముందుగానే తీసుకుని నియామకాలు చేపట్టాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి ఆదేశించిన విధంగా లక్షా 12 వేలకు పైగా ఉద్యోగాల నియామకాల సమస్యలను అధిగమించేందుకు నింతరం కృషి చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే కొన్ని నోటిఫికేషన్లపై కొందరు కోర్టుకు వెళ్లినందున ఈ కేసులకు సంబంధించి కూడా న్యాయ స్థానంలో సమర్థవంతంగా వాదనలు వినిపించాలని నిర్ణయించారు. నియామకాలను వివాదస్పదం చేయాలని కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా వుండి తెలంగాణ యువతకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు.

ప్రశ్నిస్తున్నామనే అరెస్టులు

- తెలంగాణను తెచ్చుకున్నది నీళ్లు, నిధులు, నియామకాల కోసమే
- ఉపాధి కల్పనే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండాలి
- ఉద్యోగాల సంఖ్యపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి
- దసరా తరువాత హైదరాబాద్‌లో బహిరంగ సభ: ప్రొఫెసర్ కోదండరామ్

ఖమ్మం, ఆగస్టు 16, ప్రభాతవార్త ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చమని అడుగుతున్నామని ప్రజలపక్షాన ప్రశ్నిస్తున్నమనే తమను అరెస్టు చేస్తున్నారని టిజెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ తెలిపారు. ఎన్ని నిర్భంధాలను విధించినా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సంకల్పం సిద్ధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. బుధవారం అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో ఉపాధికల్పన - ఉద్యోగల సాధన డిమాండ్‌తో సదస్సు జరిగింది. ఈ సదస్సులో కోదండరామ్ మాట్లాడుతూ అత్యధిక శాతం ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోవటం, సాగంటే భయపడే పరిస్థితి రావటం నిరుద్యోగుల పెరుగుదలకు కారణమైందన్నారు. ఒకప్పుడు దొరికితే ఉద్యోగం లేకుంటే వ్యవసాయం వైపు వెళ్ళేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఖచ్చితంగా ఉద్యోగం చేయాల్సిన పరిస్థితిల్లో యువత ఉన్నప్పుడు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కొరవడ్డాయని కోదండరామ్ తెలిపారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, పబ్లిక్‌రంగ సంస్థల నియమకాలు జంగడం లేదు. పబ్లిక్ సెక్టార్ రంగంలో ఉన్న టిఎస్ ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్ తదితర రంగాలలో కలిపి కలగూర గంప చేస్తున్నారని కోదండరామ్ ఆరోపించారు. 2014నాటికి రాష్ట్రంలో లక్ష ఉద్యోగ అవకాశాలున్నాయని ఈ మూడేళ్ల కాలంలో 47 వేల ఉద్యోగాలు ఖాళీలు ఏర్పడ్డాయని, కొత్త జిల్లాల ఏర్పాటుతో మరో 10 వేల ఉద్యోగాలు అందుబాట లోకి వచ్చాయన్నారు. పబ్లిక్‌రంగ సంస్థలలో 50 వేల ఖాళీలున్నాయన్నారు. 2 లక్షలకు పైబడి ఖాళీలుంటే ప్రభుత్వం భర్తీచేస్తామని చెబుతున్నది 27 వేల ఉద్యోగాలని ఇందులో కూడా స్పష్టత లేదన్నారు. టిఎస్ఆర్‌టీసీలో 3500 ఉద్యోగాలు కల్పించామని ప్రభుత్వం చెబుతుంటే అవి కాకి లెక్కలని సంస్థ ఉద్యోగులంటున్నారని కోదండ రామ్ తెలిపారు. ఎస్సై రాత పరీక్షలు జరిగి సంవత్సరం కావస్తున్నా ఫలితాలు విడుదల చేయలేదని ఆయన తెలిపారు. 55 శాతం ఉన్న వ్యవసాయ రంగం నుంచి 12 శాతం ఆదాయం వస్తుంటే అల్ప ఆధారిత రంగాల నుంచి 80 నుంచి 85 శాతం ఆదాయం వస్తుందని కోదండరామ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పోరాడమనే ఆ హక్కుతోనే గాడితప్పిన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చుకున్నది ఇసుక కాంట్రాక్టు ఇతర వ్యవహారాలకోసం కాదని, నిధులు, నీళ్లు, నియమకాల కోసమన్నారు. ఎవరికో కోపం వస్తుందని ప్రశ్నించడం మానుకోమని జయశంకర్ సార్ చెప్పినట్లు తెలంగాణాభివృద్ధికోసం కొట్లాడుతామన్నారు. కోపాలు, తాపాలకు, నిర్బంధాలకు భయపడబోమని తెలంగాణ యువతపక్షాన కొట్లాడుతామన్నారు.



బుధవారం ఖమ్మంలో మాట్లాడుతున్న టిజెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్

మాట తప్పిన కెసిఆర్: పువ్వాడ నాగేశ్వరరావు

2014 ఎన్నికల్లో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని తమపార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఏ ఒక్క హామీనికూడా నెరవేర్చే పరిస్థితి లేదని సిపిఐ సీనియర్ నాయకులు, ఖమ్మం మాజీ శాసనసభ్యుడు పువ్వాడ నాగేశ్వర రావు అన్నారు. తాము తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను వర్తింపచేసి బంగారు తెలంగాణాగా రాష్ట్రాన్ని మారుస్తామని చెప్పి నేడు ఆయన నీటి మాటలుగా మిగిలాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలంటూ తెలంగాణ ఉద్యమంలో యువతను ప్రలోబాలకు గురిచేసి నేడుమాత్రం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా మోసగిస్తున్నాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో సిపిఐతోపాటు టిజెఎసి ఉద్యమనేత కోదండరామ్ పాత్ర కీలకమైందన్నారు. అధికారంలోకి రాగానే టిజెఎసిని విస్మరించి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే గొంతు నొక్కుతున్నారన్నారు. స్వాతంత్ర్య సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినా, బడుగు, బలహీనవర్గాలకు నేటికీ సమ న్యాయం జరగలేదన్నారు. ప్రభుత్వానికి పేదల సంక్షేమానికి చేయవలసిన అన్ని అవకాశాలున్న ఆయా వర్గాలను విస్మరించి కేవలం తమ కుటుంబ ప్రయోజనాల నిమిత్తం పాలక కొనసాగిస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో యువత ఏకమై కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించేవరకూ సమరశీల పోరాటాలకుసన్నద్ధంకావాలన్నారు. ఈసదస్సులో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మారపాక అనిల్‌కుమార్, రాష్ట్రమహిళాసమాఖ్యఅధ్యక్షురాలు కళావతి, సిపిఐ జిల్లా కార్యదర్శి హేమంతరావు, టిజెఎసి జిల్లా ఛైర్మన్ డాక్టర్ పాపారావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ పాల్గొన్నారు.

రాహుల్ మాటలు కావవి, కుంతియా సొంత ప్రకటనలే

- కాంగ్రెస్ పార్టీలో ఎప్పటికైనా నేనే సిఎంను
- త్వరలో రాహుల్‌ను కలుస్తా - ఇక్కడి పార్టీ పరిస్థితిని వివరిస్తా
- సిఎల్‌పి ఉపనేత కోమటిరెడ్డి సంచలన ప్రకటనలు


బుధవారం నల్లగొండలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిఎల్‌పి ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త ప్రతినిధి: 2019 ఎన్నికల వరకు ప్రస్తుత పిసిసినే కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి కుంతియా వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపకలను సృష్టిస్తున్నాయి. దీనిపై బుధవారం సిఎల్‌పి ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండలో సంచలన వ్యాఖ్యలు చేశారు. కుంతియా కొందరికే నాయకుడిగా వ్యవహరిస్తూ ప్రకటనలిస్తున్నారని విమర్శించారు. 2019 వరకు ప్రస్తుత పిసిసి కొనసాగుతుందని కుంతియా చేసిన వ్యాఖ్యలు ఏఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీకి కావని, కుంతియా సొంత ప్రకటనలేనని విమర్శించారు. అసలు కుంతియా మాటలు ఎవ్వరూ నమ్మరన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎప్పటికైనా తానే సిఎంను అని కోమటిరెడ్డి మరోమారు ప్రకటించుకున్నారు. తెలంగాణ పిసిసి బాధ్యతలు యువకులకు ఇవ్వాలని, త్వరలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను కలుస్తానన్నారు. అదే సందర్భంలో ఇక్కడి పార్టీ పరిస్థితులను వారికి విన్నవించన్నుట్లు తెలిపారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఒక్కసారిగా సంచలనం సృష్టించాయి. యువజన కాంగ్రెస్ నుంచి రాజకీయ ఆరంగ్రేటం ప్రారంభించిన కోమటిరెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్‌కు సన్నిహితుడిగా ముద్ర పడ్డారు. వైఎస్ఆర్ హయాంలో మంత్రి పదువులను సైతం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరుగుతున్న ఉద్యమాల సందర్భంగా తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. దీంతో అప్పటి సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాకే చెందిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి పదవిని కట్టబెట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొదటి నుంచి కోమటిరెడ్డి-ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు ఉప్పు.. నిప్పుగా ఉంటున్నారు. తాను వదిలేసిన మంత్రి పదవిని ఉత్తమ్ తీసుకున్నాడని అప్పట్లో కోమటిరెడ్డి చెప్పారు. ఉత్తమ్‌కు పిసిసి ఇవ్వడాన్ని కూడా వ్యతిరేకించారు. అదిష్టాన ఆదేశంతో కోమటిరెడ్డి తగ్గారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలంటే పిసిసి పగ్గాలు ప్రస్తుతం ఉన్న వారి నుంచి తీసుకుని కొత్త వ్యక్తులకు ఇవ్వాలని కూడా వ్యాఖ్యలు చేశారు. తాను రాష్ట్ర పాదయాత్రను సైతం నిర్వహిస్తానని గతంలోనే కోమటిరెడ్డి ప్రకటన చేశారు. ఈ ప్రకటనకు పార్టీ నుంచి అంతగా స్పందన రాలేదు. పార్టీలోని వ్యక్తులపైనే కాదు, సిఎం కేసిఆర్‌పై కూడా వ్యాఖ్యలు చేశారు. ఆయన గజ్వేల్‌లో గెలువలేడన్నారు. తనపై పోటీ చేసి గెలవాలని, తనపై గెలిస్తే రాజకీయాలను నుంచి తప్పుకుంటానని కూడా సిఎం కేసిఆర్‌కు కోమటిరెడ్డి సవాల్ విసిరారు. బుధవారం కూడా టిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ప్రస్తుతం కోమటిరెడ్డి వ్యాఖ్యలపై అధిష్టానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే.

నేటి నుంచి మీజిల్స్, రూబెల్లా నివారణకు టీకాలు

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: తెలంగాణలో 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలలో మీజిల్స్, రూబెల్లా వ్యాధుల నివారణకోసం టీకాలు ఇచ్చే కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభంకానుంది. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి 5 వారాలపాటు అన్ని వైద్యశాలలు, పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లలో ఈ టీకాలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ స్కూల్‌లో పిల్లలకు టీకాలు వేసి రూబెల్లా టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పూల్‌బాగ్‌లో హైదరాబాద ఎంపి అసదుద్దీన్ ఒవైసీ, జామై నిజామియా స్కూల్‌లో డిప్యూటీ సిఎం మహమూద్ అలీ టీకాలను పిల్లలకు వేయనున్నారు. బడిబయట ఉన్న పిల్లలకుకూడా టీకాలు వైద్యసిబ్బంది వేయనున్నారు. రూబెల్లా టీకాలు వేయించడంవల్ల ఎలాంటి సమస్యలు రావనీ, పైగా ప్రాణాంతకమైన జబ్బుల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చని మంత్రి లక్ష్మారెడ్డి చెప్పారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలని తల్లిదండ్రులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. 4 వారాలపాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలో టీకాలు వేయించని, వేయించలేకపోయిన పిల్లలకు 5వ వారంలో తమ సిబ్బంది ఇంటింటికీ తిరిగి టీకాలు వేస్తారని మంత్రి తెలిపారు.

నేడు ఒయుకు న్యాక్ పీర్ కమిటీ రాక

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 16, ప్రభాతవార్త: ఒయుకి నేటి నుండి మూడు రోజులు యూనివర్సిటీస్ గ్రాంట్స్ కమీషన్ (యూజిసి) నుండి నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) నాక్ పీర్ కమిటీకి చెందిన 9 మంది సభ్యుల బృందం పర్యటించనుంది. అందుకు తగ్గట్లుగా ఉస్మానియా యూనివర్సిటీ ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా నాక్‌పీర్ కమిటీ న్యాక్ బృందానికి యూనివర్సిటీ ముందస్తుగా సబ్‌మిట్ చేసిన రిపోర్టు ఆధారంగా న్యాక్ బృందం పరిశీలించనుంది. ఇప్పటికే యూనివర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలలు, డిపార్టుమెంట్స్, స్టడీ సెంటర్స్, రీసెర్చ్ సెంటర్స్, అకాడమిక్ సపోర్టింగ్ సెంటర్స్, అడ్మినిస్ట్రేటీవ్ విభాగాలలు న్యాక్ బృందం వచ్చినప్పుడు ఏవిధంగా వారికి తమ వద్దనున్న డాక్యుమెంట్స్‌ను, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను, బోధనాతీరును, పరిశోధనలను, విద్యార్థులను, కోర్సువల్ల విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ఎలా వివరించాలనే విషయాలను ఈ నెల 7, 8, 9 తేదీలలో మాక్‌డ్రిల్‌ద్వారా వివరించారు. అదేస్థాయిలో న్యాక్ బృందం ముందు ప్రెజెంటేషన్ చేయడానికి సిద్ధమయ్యారు. ప్రధానంగా వారు టీచింగ్ - లెర్నింగ్ ప్రాసెస్ ఎలా జరుగుతుంది, ల్యాబులు విద్యార్థుల పరిశోధన, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పేటెంట్స్, ఐటి, వైఫై సేవలు, ఫాకల్టీ మెంబర్స్, డాక్యుమెంట్స్, అటెండెన్స్, కోర్సుల ఉపయోగాలు, విద్యార్థుల సంఖ్యతోపాటు యూనివర్సిటీకి ఇండస్ట్రీ సంబంధాలు, బెస్ట్‌ప్రాక్టీస్ ఇన్నోవేషన్, అడ్మినిస్ట్రేషన్ అకౌంటబులిటి, పరిపాలనా పారదర్శకంగా ఉందా, లేదా? అనే అంశాలను పరిశీలిస్తారు. అలాగే హౌట్‌రిచ్ ప్రోగ్రామ్స్ సమాజంకోసం చేస్తున్న సేవలు వివరాలను తెలుసుకుంటారు. ఒయు అనుబంధ కళాశాలలో కూడా పరిశీలించే అవకాశం ఉంది. యుజి విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా ఇన్‌ట్రాక్ట్ అయ్యే అవకాశం ఉందని తెలిసింది. ఈ న్యాక్ బృందం పర్యటనద్వారా యూనివర్సిటీకి మంచి గుర్తింపు వస్తుందని అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు ఎదురుచూస్తున్నారు.

తెలంగాణ ఏర్పడితే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామన్న హామీ ఏమైంది?

విద్యుత్ శాఖ కాంట్రాక్టు ఉద్యోగుల విలీనం మాదిరిగానే అందరినీ చేయండి

సిఎం కెసిఆర్‌కు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు..ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తామని మీరు ఇచ్చిన హామీ ఏమైందని..మూడేళ్ల పాలన దాటిని దాన్ని నిలబెట్టుకోలేదని సిఎం కేసిఆర్‌ను..టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఏళ్ల తరబడి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌ల పేరుతో వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న అభాగ్యులు ఎంతోమంది ఉండగా వారిలో ఒకశాఖలో పనిచేసే వారికి మాత్రమే విలీనం పేరుతో క్రమబద్ధీకరించే కార్యక్రమాన్ని మీరు చేపట్టారనీ, అయితే ఇది ఏఒక్క శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగులకే పరిమితం కాకూడదన్నారు. కొంతమందికి పంచభక్ష్య పరమాన్నాలు పెట్టి ఎక్కువమందికి పచ్చడి మెతుకులు పెట్టడం న్యాయం కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఆయన సిఎంకు తెలిపారు. అందులో అటవీశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల పరిస్థితి మరింత దుర్భరంగా, మానవత్వానికి తలవంపులు తెచ్చేదిగా ఉందని ఈమేరకు కేసిఆర్‌కు బుధవారం రాసిన లేఖలో రేవంత్‌రెడ్డి వివరించారు. ప్రధానంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉదో యగుల రెగ్యులరైజేషన్‌కు ఇబ్బందులు ఉంటే విద్యుత్ ఉద్యోగుల తరహాలో వారిని కూడా ఆయా శాఖల్లో విలీనం చేయాలని సిఎంకు రేవంత్ సూచించారు. అటవీశాఖలో పనిచేస్తున్న వాచర్లు, వర్కర్లు, స్ట్రకింగ్‌పోర్సు, అనిమల్ ట్రాకర్లు లాంటి తాత్కాలిక ఉద్యోగులను కూడా ఇలాగే చేయాలన్నారు. ప్రతి కాంట్రాక్టు ఉద్యోగికి రెగు ్యలర్ ఉద్యోగితో సమానంగా వేతనాలు ఇవ్వాలన్నారు. అంతేకాక రెగ్యులర్ ఉద్యోగులకు ఇస్తున్న అలవెన్స్‌లు, ఇతర సౌకర్యాలన్నీ వారికి కూడా వర్తిస్తూ తక్షణం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. అటవీ తదతర శాఖల్లో ఇప్పటిదాకా ఉద్యోగుల నుంచి మినహాయించుకున్న పిఎఫ్, ఈఎస్ఐ మొత్తాలను వారి ఖాతాలో తక్షణం జమచేయాలని, వీటి దుర్వినియోగం కావడానికి బాధ్యులైన వారిని గుర్తించి వారిపై తక్షణ చర ్యలు చేపట్టాని కేసిఆర్‌కు..రేవంత్ విజ్ఞప్తి చేశారు. కాగా ఈవిషయాలపై మీరు స్పందించకుండా కాంట్రాక్టు ఉద్యోగుల అరణ్యరోధనను పట్టించుకోకుండా నిర్ల క్ష్యవైఖరిని అవలంభిస్తే అన్యాయానికి గురవుతున్నా అటవీ, ఇతర శాఖల కాంట్రాక్టు ఉద్యోగుల పక్షాన వారికి మద్దతుగా ప్రజాందోళన చేపట్టడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధమవుతోందని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన పేకాటరాయుళ్లు

రూ.1.16 లక్షల నగదు స్వాధీనం, 13 మంది అరెస్టు


పేకాట ఆడుతూ టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన పేకాటరాయుళ్లు

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: పేకాటపై సర్కారు నిషేధం విధించిన తరువాత జూదగాళ్ల కొత్తదారులు వెతుక్కుంటున్నారు. జంట నగరాలతోపాటు శివారు ప్రాంతాలలో పేకాటరాయుళ్ల కొత్త అడ్డాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. నగరంలోని అబిడ్స్‌లో రహస్యంగా కొనసాగుతున్న ఇటువంటి స్థావరాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టుచేశారు. ఈ సందర్భంగా 13 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారివద్ద నుంచి 1,16,050 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ చీఫ్ లింబారెడ్డి దీనికి సంబంధించిన వివరాలను బుధవారం వెల్లడించారు. అబిడ్స్‌కు చెందిన భరత్ రుపారెల్ (38) అనే వ్యక్తి ఓ చిన్నపాటి వ్యాపారి. గృహోపకరణ వస్తువులను అమ్మే వ్యాపారం ఇతనికి ఉంది. అయితే ఈ వ్యాపారంలో ఆశించిన మేరకు లాభాలు రాకపోవడంతో తానుండే అపార్ట్‌మెంట్‌ను కొంతకాలంగా పేకాట స్థావరంగా మార్చాడు. అనంతరం తనకు బాగా తెలిసిన వ్యక్తులను ఈ స్థావరానికి రప్పించి పేకాట ఆడించేవాడు. ఇందుకుగానూ ప్రతి ఆటకు 500 రూపాయలను కమీషన్‌గా తీసుకునేవాడు. ఇలా తన అపార్ట్‌మెంట్‌లో ఐదారు టేబుల్స్ ఏర్పాటుచేసి ఒక్కో టేబుల్‌పై ముగ్గురి నుంచి ఐదుగురి వరకు పేకాట ఆడించేవాడు. దీనిపై సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం అర్థరాత్రి ప్రాంతంలో దాడిచేయగా పేకట అడ్డా యజమాని భరత్ రుపారెల్‌తో పాటు పేకాట ఆడుతున్న రాంకోఠికి చెందిన ప్రవీణ్‌కుమార్(61), అబిడ్స్‌కు చెందిన అబ్దుల్ అలీ (57), బర్కత్ అలీ నత్వానీ (58), సిరాజ్ అలీ (48), రాం జాన్ అలావుద్దీన్ (47), రాజేష్ వసంత్ (42), అరవింద్ కుమార్ (39), భవిన్ విత్లానీ (32), బిపిన్‌రుపారెల్(36), అనిల్ కుమార్ రుపారెల్ (56), అజయ్ కుమార్ రుపారెల్ (32), రితర్ష్ రుపారెల్(32) పేకాట ఆడుతూ దొరికిపోయారు. ఈ సందర్భంగా వీరందరి వద్ద 1,16,050 రూపాయల నగదుతోపాటు 104 పేక ముక్కలు లభ్యమయ్యాయి. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం అబిడ్స్ పోలీసులకు అప్పగించారు. సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ దాడి నిర్వహించారు.

ముగింపు దశకు నయీం కేసు విచారణ

- మూడు నెలల్లో దర్యాప్తు ముగించాలని భావిస్తున్న సిట్
- బడా నేతలు, బ్యూరోక్రాట్లపై చర్యలు లేనట్లే
- శేషన్నను పరారీలో ఉన్న నేరగాడుగా చూపనున్న సిట్

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: ఉమ్మడి ఏపిలో దశాబ్దంన్నర కాలంపాటు మాఫియా రాజ్యం నిర్వహించి గత ఏడాది పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమైన గ్యాంగ్‌స్టర్ నయీముద్దీన్ అలియాస్ నయీం కేసు విచారణ ముగింపు దశకు చేరుకుంది. ఈ కేసు విచారణను మూడు నెలల్లో పూర్తిచేయాలని సిట్ సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. సిట్ నిర్ణయంతో నయీం కేసులో సంబంధం ఉన్నట్లు తీవ్ర అభియోగాలు ఎదుర్కొంటున్న బడానేతలు, బ్యూరోక్రాట్లపై ఎలాంటి చర్యలు ఉండకపోవచ్చని తెలుస్తోంది. మరోవైపు నయీం కేసులో కీలకంగా ఉన్న నయీం కుడిభుజం శేషన్న ఆచూకీ లేకపోవడంతో అతన్ని పరారీలో ఉన్న నేరగాడుగా చూపాలని సిట్ నిర్ణయించినట్లుగా తెలిసింది. తెలుగు రాష్ట్రాల్లో మాఫియా కార్యకలాపాలు నిర్వహించి వ్యాపారవర్గాలతోపాటు రాజకీయవర్గాలను హడలెత్తించి వందల కోట్ల రూపాయలను సంపాదించి, సొంతంగా ప్రైవేటు సైన్యాన్ని కూడా ఏర్పాటుచేసుకుని పలుచోట్ల చాలా కాలంపాటు సమాంతర ప్రభుత్వాన్నికూడా నడిపిన గ్యాంగ్‌స్టర్ నయీం వ్యవహారంపై పోలీసుల విచారణ దాదాపు ముగిసినట్లుగా చెప్పాలి. గత ఏడాది ఆగస్టు నెలలో షాద్‌నగర్ ప్రాంతంలో పోలీసు కాల్పుల్లో నయీం చనిపోవడం తెలిసిందే. మొదట నక్సలైట్‌గా జీవితం ప్రారంభించి ఆ తరువాత పోలీసు ఇన్‌ఫార్మర్‌గామారి పోలీసులతో చేతులుకలిపిన నయీం అనంతర కాలంలో మాఫియా డాన్‌గా ఎదగడం తెలిసిందే. ఈ క్రమంలోనే ఉమ్మడి ఏపి హయాంలో దశాబ్దంన్నర కాలంపాటు అనేకవర్గాలను నయీం తన గ్యాంగ్‌తో హడలెత్తించాడు. ఇదే సమయంలో హంతక ముఠాను ఏర్పాటు చేసుకుని అనేక హత్యలు చేయడంతోపాటు అంతకుమించిన అరాచకాలకు పాల్పడిన నయీం ఈ క్రమంలో వేలాది ఎకరాల భూములను ఆక్రమించి వందల కోట్ల రూపాయలను సంపాదించడంతోపాటు అడ్డువచ్చిన వారిని అతికిరాతకంగా హత్యచేశాడు. నయీం ఎన్‌కౌంటర్ తరువాత అతని అరాచకాలు అనేకం వెలుగు చూశాయి. ఇందులో పసి బాలలపై అతని వికృతలైంగిక చర్యలు, వారి కిరాతక హత్యలు మరింత సంచలనం రేపాయి. నయీం ఎన్‌కౌంటర్ తరువాత చోటుచేసుకున్న అనేక పరిణామాలు రోజుకో మలుపు తిరగడంతోపాటు రాజకీయ, పోలీసు వర్గాల్లో తీవ్రప్రకంపనలు రేపాయి. నయీంతో అంటకాగినట్లు సీనియర్ ఐపిఎస్ అధికారులు, ఐఎఎస్ అధికారులతోపాటు రాజకీయ నేతలపై ఆరోపణలు రాగా ఇందులో కేవలం శాసనమండలి ఛైర్మన్ నేతి విద్యాసాగర్‌పైన మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదయ్యింది. ఇదే సమయంలో నయీంకు సహకరించినట్లు ఆధారాలతో రుజువుకాబడిన అప్పటి సిఐడి అదనపు ఎస్పీ మద్దిపాటి శ్రీనివాసరావు, సిసిఎస్ ఏసిపి చింతమనేని శ్రీనివాస్, మీర్‌చౌక్ ఏసిపి మలినేని శ్రీనివాసరావు, సంగారెడ్డి సిఐ మస్తాన్ వలీ, కొత్తగూడెం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్‌లపై సస్పెండ్ వేటువేశారు. నయీంతో సన్నిహితంగా ఉన్నట్లు ఫోటోలు వెలుగుచూడడంతో ఈ ఐదుగురిపై సర్కారు వేటువేసింది. దీంతోపాటు నయీంతో సంబంధాలున్నట్లు ఆరోపణలు వచ్చిన మరో 20 మందికి తాఖీదులు జారీచేశారు. ఇదే సమయంలో ముగ్గురు ఎమ్మెల్యేలు, మరో ముగ్గురు ఎమ్మెల్సీలతోపాటు మరికొందరు ప్రజాప్రతినిధులు, కొందరు పోలీసు అధికారులు నయీంకు సహకరించినట్లు సిట్ ఆధారాలు లభించాయి. దీంతోపాటు తుంగతుర్తి ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్‌పై కేసు నమోదు చేసేందుకు సిట్ సిద్ధమై చివరి నిమిషంలో వెనుకంజవేసింది. మొత్తం మీద నయీం కేసును విచారించిన సిట్ అధికారులు 227 కేసులు నమోదు చేయగా ఇదే సమయంలో 128 మందిని అరెస్టు చేయడంతోపాటు 109 మందిని కస్టడీలోకి తీసుకుని విచారించారు. దీంతో 895 మంది సాక్షులను విచారించారు. దీంతోపాటు తొమ్మిది కేసుల్లో ఛార్జిషీటు దాఖలు చేయగా 22 కేసుల్లో విచారణ పూర్తయ్యింది. ఈ కేసులకు సంబంధించిన ఛార్జిషీటులను దాఖలు చేసేందుకు సిట్ అధికారులు రెడీ అవుతున్నారు. మిగతా కేసుల్లో విచారణ ఇంకా కొనసాగుతోంది. నయీం వ్యవహారంలో అతనికి సహకరించిన 14 మంది కరుడుగట్టిన నేరగాళ్లపై పిడి అమలుచేసి జైలుకు పంపారు. నయీం కేసులో ఏడాది కాలంలో సిట్ సాధించిన పురోగతి ఇది. ఈ కేసు విచారణ ఇంకా సాగదీసేందుకు సిట్‌తో పాటు సర్కారుకు ఇష్టం లేదని తెలిసింది. ఈ నేపథ్యంలోనే నయీం ఉదంతంలో విచారణలో ఉన్న కేసుల దర్యాప్తును త్వరిగతిన పూర్తిచేయడంతోపాటు అన్ని కేసులకు సంబంధించిన ఛార్జిషీట్లను మూడు నెలల్లో ఆయా ప్రాంతాలలోని కోర్టుల్లో దాఖలుచేయాలని సిట్ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన కసరత్తులు వేగంగా సాగుతున్నాయి. ఇదే విషయాన్ని ఈ కేసును పర్యవేక్షిస్తున్న ఓ సీనియర్ అధికారి మీడియాకు వెల్లడించడం గమనార్హం. నయీం కేసు విచారణను ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ సాగదీయకూడదని, ఇలాచేస్తే ప్రజల్లో అనుమానాలు పెరిగిపోయి కొత్త సమస్యలకు తావిచ్చే అవకాశం ఉండడంతో సిట్ ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. దీనిపై సిట్ అధికారులు ఇప్పటికే సర్కారుకు సమాచారం కూడా ఇచ్చినట్లు తెలిసింది.

బడా బాబులు, బ్యూరోక్రాట్లపై చర్యలు లేనట్లే, పరారీలో ఉన్న నిందితుడుగా శేషన్న

ఇదిలావుండగా నయీం కేసులో సిట్ విచారణ ముగింపు దశకు చేరడంతో ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బడా రాజకీయనేతలు, సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులపై చర్యలు లేనట్లేనని చెప్పాలి. నయీం వ్యవహారంలో గతంలో రాజకీయంగా ఓ వెలుగువెలిగిన నాయకులతోపాటు నిఘా విభాగం, ఎస్ఐబిలో పనిచేసిన వారిపై తీవ్రంగా అభియోగాలు రావడం తెలిసిందే. ముఖ్యంగా పూర్వపు నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలలో ఈ నాయకుల అండదండలతోనే నయీం తన అనుచరులతో కలిసి వేలాది ఎకరాల భూములను ఆక్రమించుకున్నారని సిట్‌కు ఆధారాలు లభించాయని వార్తలు రావడం విధితమే. దీంతోపాటు వీరి సహకారంతోనే నయీం ముఠా కొందరు వ్యాపారులతోపాటు ఇంకొందరు రాజకీయ నాయకుల నుంచి కోట్లాది రూపాయలను బలవంతంగా వసూలు చేయడం, సెటిల్మెంట్లకు పాల్పడడం, భారీగా ఆయుధాలను సమకూర్చుకున్నట్లు వార్తలు వచ్చాయి. నయీంకు సహకరించిన వారిలో ఇద్దరు సీనియర్ ఐపిఎస్ అధికారులు మరో ఇద్దరు ఐఎఎస్‌లు, మూడు రాజకీయ పార్టీలకు చెందిన ఐదుగురు బడా నేతలున్నట్లు వార్తలు వినవచ్చాయి. నయీం కేసు విచారణను మూడు నెలల్లో ముగించాలని సిట్ నిర్ణయించడంతో వీరందరిపై ఎలాంటిచర్యలూ ఉండే అవకాశాలులేవని చెప్పాలి. మరోవైపు నయీం కేసులో మిస్టరీగా ఉన్న మాజీ నక్సలైట్ శేషన్న విషయంలోనూ సిట్ ఒక అభిప్రాయానికి వచ్చినట్లుగా కనిపిస్తోంది. నయీం కేసులో శేషన్నను పరారీలో ఉన్న నిందితుడుగా చూపాలని సిట్ నిర్ణయించినట్లు తెలిసింది. నయీం కేసు విచారణ ముగించాలని నిర్ణయించడంతో ఈలోపు శేషన్న దొరికే అవకాశాలు లేకపోవడంతో అతడిని పరారీలో ఉన్న నేరగాడుగా చూపాలని సిట్ నిర్ణయించినట్లు సమాచారం.

వార్త

ఐకమత్యం ద్వారా చిన్న చిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కానీ విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

-సాలస్ట్

కమ్ముకొస్తున్న కాలుష్య మేఘాలు

కాలుష్య నివారణకై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు జఠిలం చేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. లక్షలాది మంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాల వ్యాధులబారినపడి మంచానికి పరిమితమై అసువులుబాస్తున్నారు. కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల్లో పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది. వాయు, నీటి కాలుష్యాలు నగరజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరోకపక్క రోజురోజుకు గ్రామాల నుండి నగరాలకు వలస వచ్చేవారు ఎక్కువ కావడం సమస్యను మరింత జఠిలం చేస్తున్నది. మురికివాడల నిర్మూలనానికి పాలకులు ఎంత ప్రయత్నం చేస్తున్నా మరోకపక్క కొత్తకొత్తవి పుట్టుకొస్తున్నాయి.

దేశంలోని ఆరు మెట్రోనగరాలు ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, ముంబాయి, బెంగళూరు, హైదరాబాద్‌లలో జరిపిన ఒక సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం, నీటి, గాలి నాణ్యత, వాతావరణంలో మార్పులు, అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఈ సర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు పోట్లుపొడస్తుందనే విషయం వెలుగు చూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు వెల్లడించింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్‌నగరంలో నీటి, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. వాహన కాలుష్యం పరిస్థితి పరిమితులు దాటిపోయింది. హైదరాబాద్‌నగర శివారులోని పరిశ్రమలు గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఆపులేకుండా పోతున్నది. దాదాపు ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన ఒక కొలిక్కిరాలేదు. ఇప్పటికీ ఈ పరిశ్రమలు మూసిలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదంగా పరిణమిస్తున్నాయి. ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్యకాసారంగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టుపక్కల ప్రాంతాల వారికి తీవ్రఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇక నగర రోడ్లపై నడుస్తున్న వాహన కాలుష్యం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. 1989 నాటి మోటార్ వాహనాల చట్టంలోని రూల్ 115 ప్రకారం నిర్ధారిత ప్రమాణాలకు మించి పొగవదిలే వాహనాలపై జరిమానా విధించాలి. అప్పటికీ అదుపు కాకపోతే ఏకంగా వాహనాలను స్వాధీనం చేసుకోవాలి. పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించి పొగలు వదులుతున్న ఏ వాహనమైనా చట్టపరిధిలోకి వస్తుంది. ఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తే అటు రోడ్డు రవాణా సంస్థలో కానీ, ఇటు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల వాహనాలు రోడ్లపై తిరిగే అవకాశం లేదు. 1993లో మొదటిసారిగా వాహన కాలుష్యనియంత్రణ కోసం కాలుష్యనియంత్రణ మండలి ఎసిబిని ఏర్పాటు చేశారు. అప్పటి నుండి అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. నిబంధనలను రూపొందిస్తున్నారు. మార్పులు చేర్పులు చేస్తున్నారు. అయినా ఆశించిన ఫలితాలు రావడం లేదు. ఎయిర్ యాక్ట్ 1987 సెక్షన్ 31(ఎ) కింద హైదరాబాద్‌లోని పెట్రోల్ పంపుల్లో దాదాపు ఇరవై వరకు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. నిబంధనలను అతిక్రమించిన వారికి జరిమానాతోపాటు జైలుశిక్ష కూడా విధిస్తామని హెచ్చరించారు. జంటనగరాల్లో తిరిగే ప్రతివాహనంవిధిగా పరీక్షించుకోవాలని నిబంధన కూడా విధించారు. నాలుగేళ్ల తర్వాత కూడా ఆశించిన ఫలితాలు రాకపోవడంతో కొత్త పథకాలను ముందుకు తెచ్చారు. కాలుష్య సర్టిఫికేట్ (పీయూసీ)ఉన్న వాహనాలకే ఇంధనం పోయాలనే కొత్త నిబంధనలు విధించారు. ఇవన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. ప్రయోగాలు విఫలమ వుతున్నాయే తప్ప ఫలితాలు రావడం లేదు. ఫలితంగా వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, దుమ్మూధూళి పెరుగుతున్నది. వాహనాలసంఖ్య పెరిగే కొద్దీ పర్యావరణం అంతా కలుషితమైపోతున్నది. పెట్రోల్లో జరుగుతున్నకల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. ఈకల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలుఫలితాలు ఇవ్వడంలేదు. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేకవ్యాధులకు గురవుతున్నారు.

గతంలో కొలంబియా విశ్వవిద్యాలయంలోని పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాలకంటే భారత్ అట్టడుగున ఉన్నట్లు వెల్లడించారు. భారత్‌లో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా ఐదురెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి క్యాన్సర్ దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని వెల్లడించారు. ప్రత్యేకించి భావితరం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు వెల్లడైంది. ఐదేళ్లలోపు బాలబాలికల్లో దాదాపు 14 శాతం శ్వాససంబంధిత వ్యాధులకు చికిత్స పొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్న విషయం ఆందోళన కలిగిస్తున్నది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ పక్షవాతానికి, ఊపిరితిత్తులకు క్యాన్సర్‌కు మూలం అవుతున్నదనే విషయం వెల్లడించారు. ప్రజల ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈ కాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించి అమలు చేయాలి. అన్నిటికంటే ముఖ్యంగా ఈ పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు త్రికరణశుద్ధిగా కృషి జరగాలి.

> మత రాజ్యంగా అవతరించకపోవడమే స్వాతంత్ర్య భారతదేశం సాధించిన ప్రధాన విజయాల్లో ఒకటి.
>
> ■ కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్



> వేర్పాటువాదం, ఉగ్రవాదాలతోపాటు సమాజంలో విద్వేషాన్ని రగిల్చే అన్నిరకాల శక్తులపై భారతీయులంతా ముక్తకంఠంతో పోరాటం చేయాలి.
>
> ■ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ



ప్రజావాక్కు

కొత్త కళాశాలలను ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణుల సంఖ్య పెరుగుతోంది. ఈ కారణంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సీట్ల కొరత ఏర్పడుతోంది. కొత్తగా ప్రైవేట్ కళాశాలలు వెలుస్తున్నా ప్రభుత్వం డిగ్రీ కళాశాలల ఏర్పాటులో తగిన శ్రద్ధ చూపడం లేదు. విద్యార్థులు అరకొర సౌకర్యాలు గల ప్రైవేట్ కళాశాలలను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థుల నుంచి వేల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నాయి. బీఎస్సీ, బీకామ్‌కంప్యూటర్స్‌లు బీఎస్సీ మైక్రో బయోలాజీ, ఫిషరీస్ వంటి వృత్తి విద్యాకోర్సులు ప్రభుత్వ కాలేజీల్లో అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ కళాశాలల్లో చేరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రొఫెషనల్ కోర్సులకు ప్రాధాన్యం ఇస్తూ కొత్త డిగ్రీ కళాశాలలను ప్రారంభించాలి.

■ జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

కఠిన శిక్షలు విధించాలి

అవినీతి నిరోధక శాఖ ఎన్ని విస్తృతమైనదాడులు జరిపి అవినీతిపరులను పట్టుకుంటున్నా సమాజంలో జలగల వలె అవినీతిపరుల సంఖ్య తగ్గడం లేదు. కేసు నమోదు చేసిన దర్యాప్తు విచారణకు ఎక్కువ సమయం పట్టడం వలన కొందరు దోషులు తప్పించుకుంటున్నారు. అలాగే అవినీతిపరులు, అక్రమార్కులకు కఠిన శిక్షలు పడేందుకు అవినీతి నిరోధక చట్టాలకు పదును పెట్టాల్సిన అవసరం ఉంది. కనుక ఎసిబి దాడులు జరిపినప్పుడు పట్టుబడిన అవినీతిపరుల ఆస్తిపాస్తులను, కుటుంబ సభ్యులు, ఇతర సమాచారాన్ని ప్రసార మాధ్యమాలలో చూపించాలి.

■ ఎన్.రాజేష్, శ్రీకాకుళం

ప్రాణాలను హరిస్తున్న అతివేగం

రహదారులపై వాహనాల అతివేగం నిత్యం ఎంతో మంది ప్రాణాలను తీస్తుంది. ప్రభుత్వం ఏర్పాటుచేసిన పాయింట్ల వద్ద తప్ప ఎవరూ పట్టించుకోవడం లేదు. అవసరం లేకున్నా కొందరు ఆకతాయిలు వాహనాలను అతివేగంతో నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారు. నిత్యం ఎంతో మంది అతివేగం కారణంగా ప్రాణాలను కోల్పోతున్నా అధికారుల్లో చలనం ఉండటం లేదు. అన్ని రహదారులపై పర్యవేక్షణ ఎక్కువ చేసి, వాహనాల వేగాన్ని నియంత్రించాలి.

■ కె.శ్యామ్‌సుందర్

దళితులకు భూపంపిణీ చరిత్రాత్మకం

తెలంగాణ ప్రభుత్వంలో దళితుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం. ప్రభుత్వం దళితుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. గత ప్రభుత్వాలు ఏనాడు దళితుల గురించి ఆలోచించలేదు. మన స్వరాష్ట్రం ఏర్పాటు చేసుకున్న తర్వాత ప్రభుత్వం దళితుల కోసం ప్రతిష్ఠాత్మకమైన దళితుల భూ పంపిణీ పథకం ప్రవేశపెట్టి ఇప్పటి వరకు మూడువేల మంది దళిత కుటుంబాలకు ఎనిమిదివేల ఎకరాలను పంపిణీ చేశారు. దళితులకు భూ పంపిణీ పథకం చరిత్రాత్మకం.

■ గుండమల్ల సతీష్‌కుమార్, నారాయణపురం

మట్టి గణపతులనే పూజిద్దాం

వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఇండ్లలోనూ, కాలనీలలోనూ చిన్నా, పెద్దా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం మామూలే. ఈ విగ్రహాలలో కొందరు మట్టి విగ్రహాలను, మరి కొందరు ఆకర్షణకోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటారు. అయితే మట్టి విగ్రహాలే పర్యావరణానికి, జీవరాసులకు మంచివని గ్రహించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల వాటిలోని రసాయనాలు నీటిలో కలిసిపోయి నీరు కలుషితమవుతుంది. ఆ చెరువు నీటిని తాగిన పశుపక్ష్యాదుల ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నాయి. దయచేసి రంగుల మాయలోపడి, ఆకర్షణ వలలో పడి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను కొనవద్దు.

■ సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

ఎక్కడి గుంతలు అక్కడే

ఘనత వహించిన విశ్వనగరం మన హైదరాబాద్ నగరంలో ఎక్కడి గుంతలు అక్కడే పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రహదారులపై నెలకొన్న లెక్కలేనన్ని గోతులు రవాణా వ్యవస్థకు ఏమాత్రం యోగ్యంగా లేవు. నరకప్రాయం, రహదారులపై గోతులను పూడ్చి సక్రమంగా ఏర్పాటు చేయాలని చేసే విజ్ఞప్తులు ఇప్పటికి కాదు. ఇది ఒక ప్రహసనమే. తరచు రహదారి ప్రమాదాలకు నిలయంగా మారిపోతోంది. అన్ని రహదారులు గుంతలతో కూడుకొని ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణం అన్ని రహదారుల పరిస్థితిని మెరుగుపరచాలి.

■ మిస్సుల శివరామకృష్ణ, అత్తాపూర్

లౌడ్‌స్పీకర్లతో ఇబ్బంది

వివిధ మతాలకు చెందిన ప్రార్థనా మందిరాలలో లౌడ్‌స్పీకర్లు పెట్టడం వలన ప్రజలకు ఎంతో ఇబ్బంది కలిగిస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, వ్యాధిగ్రస్తులు వారి బాధలు వర్ణనాతీతం. తెల్లవారు జామున నాలుగు గంటలకే మొదలయ్యే ఈ ప్రహసనం కొన్ని ముఖ్యమైన రోజులలో అర్థరాత్రి వరకు సాగుతుంది. దేవునిపై భక్తి ఉంటే నిశ్శబ్దంగా ప్రార్థన చేసుకోవచ్చు. అంతేకాని ఇలా మైకులు పెట్టి పాటలు పాడడం, ప్రార్థనలు చేయడం ప్రజలలో చికాకు కలిగించి ఉన్నకాస్త భక్తి పోయేటట్టు చేస్తుంది.

■ ఎన్.శంకరరావు, హైదరాబాద్

అసంతృప్తికి లోనవుతున్న రజకులు

విశాఖనగరంలో ఉన్న అసంఖ్యాక రజకుల సంక్షేమంకోసం లక్ష రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన దోభీఘాట్ లక్ష్యం నెరవేరనందున మూతపడింది. నీటిసదుపాయం లేక, నిర్వహణా లోపాల కారణంగా ప్రారంభించిన ఏడాదికే శిథిలావస్థకు చేరింది. ఫలితంగా జి.వి.యం.సి. ఏర్పాటు చేసిన దోభీఘాట్ ఎటువంటి సదుపాయాలు లేకుండా వెంటనే మూతపడటంపై రజకులు అసంతృప్తికి లోనవుతున్నారు.

■ సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపాలనుకునేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

కాసుల వసూళ్ల కోసమే కార్పొరేట్ స్కూళ్లు?

పి.వి.ప్రసాద్

కార్పొరేట్ స్కూళ్లు కాసుల వసూళ్ల కోసమే నడుపుతున్నారన్న ఆరోపణలను నిజం చేస్తున్నాయి. ఐఐటి, టెక్నో, ఒలింపియాడ్ తదితర పేర్లు గొప్పగా ఉన్నా ఆ పేర్లను అడ్డం పెట్టుకుని ఫీజులు దండిగా వసూళ్లు చేయడంలో ముందుంటున్నాయి. నర్సరీ నుంచి ఐఐటి, ఐఎఎస్ ఫౌండేషన్ కోర్సులు బోధిస్తామని ప్రకటనలు గుప్పిస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆ ప్రకటనల ఆర్భాటానికి వలలో పడుతున్నారు. ఈ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పిస్తే వారి చదువులు, భవిష్యత్తు బాగుంటాయన్న భ్రమతో ప్రైవేట్ పాఠశాలల కోసం ఆరాటపడుతున్నారు. రాష్ట్రంలో దాదాపు 11వేల ప్రయివేట్ పాఠశాలలున్నాయి. 24 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో చదువుతున్నారు. ఈ 11వేల పాఠశాలల్లో దాదాపు ఎనిమిదివేల పాఠశాలల్లో ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు ఎక్కువగా ఉంటున్నాయి. కొంచెం జనంలో పేరు సంపాదించుకున్న పాఠశాలల్లో ఎవరైనా చదవాలంటే ఏటా కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టాల్సిందే. ఈ ప్రైవేట్ పాఠశాలల ధనదాహం విద్యాశాఖ అధికార యంత్రాంగానికి తెలియదని చెప్పలేం. కానీ ఎందుకనో ఇప్పటి వరకు ఈ ఫీజుల వసూళ్లను నియంత్రించే విధానాలు ఏవీ అమలు చేయకపోవడం అనుమానాలకు దారితీస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత విద్యాశాఖ నిర్వహించిన అధ్యయనంలో ప్రైవేట్ పాఠశాలల నిర్వాకం బయటపడింది.

విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులకు చెబుతున్న చదువులకు ఎక్కడా పొంతన ఉండటం లేదని వెల్లడయింది. గణితంలో గుణకారం, భాగాహారం, కూడిక, తీసివేతలు వంటివి ఆరు నుంచి 10వ తరగతి వరకూ ఉన్న విద్యార్థులు కూడా చేయలేని దుస్థితిలో ఉన్నట్టు తేలింది. భారీగా ఫీజులు వసూలు చేయడాన్ని నియంత్రించాలన్న ఉద్దేశ్యంతో కమిటీలు ఏర్పాటయినా కార్యరూపం దాల్చలేదు. 2009లో నవీన్ మిట్టల్ కమిటీ అధ్యయనం చేసి నివేదిక రూపొందించింది. దానిపై 91,92 జీవోలు భారీ అయినా ఫలితం ఏమిటో తెలియలేదు. హైదరాబాద్‌లోని ఒక కార్పొరేట్ స్కూలులో నాలుగో తరగతి ఫీజు గత ఏడాది 45వేల రూపాయలు ఉండేది. ఈ ఏడాది 65వేల రూపాయలకు పెంచేశారు. అబిడ్స్ ప్రాంతంలోని పేరున్న ఒక పాఠశాల ఒకటో తరగతిలో అడ్మిషన్‌కు డొనేషన్‌గా లక్ష రూపాయల వరకూ వసూలు చేస్తోంది. ఇక్కడితో సరిపెట్టకుండా ఏటా ఫీజు రూపంలో 32వేల రూపాయలు వసూలు చేస్తోంది. శంషాబాద్‌లోని ఓ సాధారణ స్కూలులో గత ఏడాది 6వ తరగతికి 14వేల రూపాయల ఫీజు ఉండగా ఈసారి 22వేల రూపాయల వరకు పెంచారు. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ విద్యాసంస్థ స్కూలు ఫీజులను 19 శాతం పెంచుతున్నట్టు ప్రకటించినా 30 శాతం వరకు పెంచేసిందని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖకు ఫిర్యాదు చేశారు. ఇలాగే రవాణా ఫీజును 15వేల నుంచి 25వేలకు పెంచేశారని తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు.

కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో నాలుగోతరగతి ఫీజు గత ఏడాది 33వేల రూపాయల వరకు ఉండగా, ఈ ఏడాది మరో 10వేలు ఎక్కువ చేశారు. ఈ వ్యవహారం కోర్టు వరకు వెళ్లింది. 'వన్‌టైం స్పెషల్ యాక్టివిటీ ఫీ' పేరుతో లక్షలు వసూలు చేస్తుంటే ఆ స్కూళ్లపై ఏం చర్యలు తీసుకున్నారని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. దాంతో విద్యాశాఖ హడావిడిగా 162 స్కూళ్లకు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకొంది. నోటీసులు జారీ అయిన తరువాత ఆ స్కూళ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఎంతవరకు ఫీజులు వసూలును క్రమబద్ధీకరించారు? సమాధానం లేని ప్రశ్నలుగా మిగిలి పోయాయి. కార్పొరేట్ స్కూళ్ల ధనదాహానికి ప్రభుత్వ యంత్రాంగం అడ్డుకట్ట వేయలేక పోవడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది. ఉన్నత స్థాయిలోనే చాపకింద నీరులా లంచాలు ప్రవహించడంతో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి,

తెలంగాణలో ప్రాథమిక విద్య

తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక విద్యాప్రమాణాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు లెక్కలు (గణితం) ఇంగ్లీషు పాఠ్యాంశాల్లో చాలా వెనుకబడి ఉన్నారు. మెజార్టీ విద్యార్థులు లెక్కల్లో కూడిక, తీసివేతలు కూడా నేర్చుకోవడం లేదని తేలింది. అలాగే ఇంగ్లీషులో చిన్న సులభమయిన వ్యాకమైనా చదవలేకపోతున్నారు. 2016కు సంబంధించి యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు (ఎఎస్ఇఆర్) విడుదల చేసిన నివేదికలో ఈ వాస్తవాలు వెల్లడయ్యాయి. హైస్కూలు విద్యార్థులు ఎక్కువ శాతం మంది 2,3 తరగతి పుస్తకాలను చదవలేని పరిస్థితి కనిపించింది.

ఈ నివేదికలో దేశం మొత్తం మీద 589 గ్రామీణ జిల్లాలో అధ్యయనం కింద తీసుకున్నారు. 17,473 గ్రామాలను సర్వే చేశారు. 3,50,232 గృహాల కుటుంబాల నుంచి 3-16 ఏళ్లలోపు 5,62,305 మంది పిల్లలను అధ్యయనం చేశారు. 6 నుంచి 8 తరగతులకు చెందిన విద్యార్థులలో 34.6 శాతం మంది కనీసం రెండవ తరగతి పాఠ్యపుస్తకాలను చదవలేని స్థితిలో ఉన్నారు. 57.2 శాతం మంది పిల్లలు లెక్కలు చేయలేకపోతున్నా రు. 3 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థుల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. రంగారెడ్డి జిల్లాలో మూడవ తరగతి చదువుతున్న పిల్లల్లో 4.4 శాతం మంది 1 నుంచి 9 వరకు అంకెలను కూడా గుర్తించలేకపోతున్నారు. 37.4 శాతం మంది తీసివేతలు చేయగలుగుతున్నా భాగాహారం చేయలేని స్థితిలో ఉన్నారు. 4.7శాతంమంది మాత్రమే భాగాహారం చేయగలుగుతున్నారు. ఇదే సమస్య ఇంగ్లీషు చదివే విద్యార్థుల్లో కనిపిస్తోంది. 3వ తరగతి విద్యార్థుల్లో 12.1 శాతం మంది కేపిటల్ లెటర్స్ చదవలేకపోతున్నారు. 9.2 శాతం మంది కేపిటల్ లెటర్స్ చదవగలుగుతున్నా చదివి చదవలేకపోతున్నారు. 21 శాతం మంది చిన్న అక్షరాలు చదవగలుగుతున్నారు. పదాలు చదవలేకపోతున్నారు. 27.7శాతంమంది 'వర్డ్స్' చదవ గలుగుతున్నా వాక్యాలు అసలు చదవలేకపోతున్నారు. 30.1 శాతం మంది మాత్రమే వాక్యాలు చదవగలుగుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, నమోదు 59.6 శాతం వరకు ఉంది. ❐

మారుతున్న ప్రపంచాన మారని చైతన్యం

శ్రీశ్రీ రవిశంకర్



చైతన్యపు స్థిరత్వాన్ని గుర్తించిన నాడు చంచలమైన ఈ ప్రపంచంలో మనం హాయిగా ఉండగలం. చాలాసార్లు మానవులు సరిగ్గా దీనికి వ్యతిరేకంగా చేస్తుంటారు. వారు ప్రపంచాన్ని గురించి స్థిరమైనదిగా భావిస్తూ, దైవాన్ని సందేహిస్తూ ఉంటారు. ఏమాత్రం ఆధారపడదగని వాటిపైనే ఆధారపడి జీవిస్తూ, ఆ ఆధారం పోయినప్పుడు కుంగిపోతారు. అనిశ్చితిలో ఉండటం మనలో శాశ్వతత్వాన్ని పొందాలనే కోర్కెకు దారితీస్తుంది. ఈ ప్రపంచాన అత్యంత స్థిరమైనది తాను (ఆత్మ) మాత్రమే. ప్రపంచం మార్పు చెందేది. ఆత్మ మార్పు లేనిది. నీవు మార్పు చెందని దానిపై ఆధారపడి, మార్పును అంగీకరించాలి. ప్రతీదీ మార్పుచెందేదేదని, చంచలమైనదేనని అంగీకరించటంలో నీవు స్థిరంగా ఉన్నప్పుడు నీవు ముక్తుడవు అన్నమాట. అజ్ఞానం విషయంలో నీకు సందేహాలున్నట్లయితే నీవు బాధలకు, ఉద్వేగాలకు గురవుతావు. అజ్ఞానం ఉన్నదనే ఎరుక నీలో ఉన్నతమైన జ్ఞానాన్ని ప్రేరేపించి, ఆనందాన్ని విరబూయిస్తుంది. ప్రజలు చాలా సార్లు స్వేచ్ఛను స్థిరమైనదిగా భావిస్తుంటారు. అదే స్వేచ్ఛను నీవు చంచలంగా, స్థిరంగా లేనప్పుడు కూడా పొందగలిగితేనే అది నిజమైన స్వేచ్ఛ. నీ స్థిరత్వం, లేదా చంచలత్వం అనేవి చాలాసార్లు బయటి ప్రపంచంపై ఆధారపడి ఉంటాయి. బయటి ప్రపంచపు అస్థిరత్వాన్ని గూర్చి నీవు నిశ్చయంగా ఉండగలిగితే అప్పుడు ఆత్మ ఉనికిపై నిశ్చయమైన నమ్మకం, దానిపై విశ్వాసం వస్తాయి. జ్ఞానం కలిగి ఉన్నప్పుడు మాత్రమే మనిషి ఈ చంచలమైన జీవితంలో సైతం ఉత్సాహపూరితంగా ఉండగలడు. సాధారణంగా అనిశ్చితిలో ఉన్నప్పుడు లేదా సందేహాల వలయంలో ఉన్నప్పుడు ప్రజలు పనులను చేయకుండా వేచి చూసేధోరణిలో ఉంటారు. అనిశ్చితిలో ఉన్నప్పుడు పనిచేయడం అనేది జీవితాన్ని ఒక ఆటగా, ఒక సవాలుగా మార్చివేస్తుంది. అనిశ్చితిలోఉండటమంటే జరిగేదాన్ని జరగనివ్వటం. బయటి ప్రపంచాన్ని స్థిరమని, శాశ్వతమని భావించటం వల్ల ఉదాసీనత జనిస్తుంది. ఆత్మ ఉనికిపై గల సందేహాలు భయాన్ని పుట్టిస్తాయి. భౌతికపదార్థాల అస్థిరతను గుర్తించిన నాడు ఆత్మజ్ఞానంపై మనసు స్థిరమవుతుంది. జీవితకాలం చాలా చిన్నదని నీవు భావించిననాడు నీవు అసహనానికైనా లోనవుతావు. లేదా మరింత ఎరుకతో ఉంటావు. జీవిత కాలం చాలా ఎక్కువని నీవు భావించిన నాడు నీవు దుఃఖపడుతూఉంటావు. లేదా సూక్ష్మ బుద్ధితో ప్రవర్తిస్తావు. నీవు ఆనందంగాఉంటూ, చేస్తున్నపనిని ప్రేమిస్తూ ఉన్నప్పుడు నీకు సమయం గురించిన స్పృహే ఉండదు. నీవు కాలం కంటే ముందుగా ప్రవర్తి స్తున్నప్పుడు కాలం ఎంతకీ గడవక, సాగదీస్తున్నట్లుగా 'బోర్'గా అనిపిస్తుంది. కాలం నిన్నుదాటి పరుగెడుతున్నప్పుడు నీకు ఆశ్చర్యం వేస్తుంది. అబ్బురపడతావు. సంఘటనలు ఎందుకిలా జరుగుతున్నాయో నీకు అర్థంకాదు. లోతైన ధ్యానంలో నీవు కాలంగా మారిపోతావు. ఇక సంఘటనలన్నీ నీలోనే జరుగుతుంటాయి.

ఆకాశంలోమబ్బులు సంచరిస్తున్నట్లుగా సంఘటనలు నీలో జరుగుతూ ఉంటాయి. నీవే కాలమైనప్పుడు నీవు తెలివికలిగి, ప్రశాంతంగాఉంటావు. బుద్ధి, ఆనందంగా ఉన్నప్పుడు వికసిస్తుంది. అప్పుడు సమయం చాలా తక్కువగా అనిపిస్తుంది. బుద్ధి విచారంలో ఉన్నప్పుడు ముడుచుకుపోతుంది. అప్పుడుకాలం చాలా ఎక్కువగా సాగుతున్నట్లు అనిపిస్తుంది. బుద్ధి నిశ్చలంగా, సమంగా ఉన్నప్పుడు కాలాన్ని దాటిపోతుంది. ఈ ఆనంద విచారాలలో ఏది బాగా ఎక్కువైనా, దాన్నుంచి తప్పించుకోవటానికి అనేక మంది మద్యపానాన్నో, లేదా నిద్రపోవటాన్నో ఆశ్రయిస్తుంటారు. అయితే ఆ స్థితిలో మెదడు మందకొడిగా, లేదా అపస్మారకంగా ఉంటుంది. అట్టిస్థితిలో అది ఆత్మను అనుభూతి చెందలేదు. మనస్సు లేని స్థితి, కాల రహిత స్థితి, అదే సమాధి. అదే శాంతి. నిజమైన శాంతి, నీ గాయాలను మాన్పే ధన్వంతరి. బుద్ధి ఏవిధంగా కాలాన్ని గ్రహిస్తూ ఉంటుందో అదే విధంగా కాలంలోని ఈ క్షణానికి తనదైన ఒక బుద్ధి ఉంటుంది. ఆ బుద్ధి చాలా పెద్దది. అద్భుతమైన, అనంతమైన సమన్వయశక్తి కలిగినది. ఆలోచనఅనేది ఈ క్షణంలో కలిగిన ఒక అల మాత్రమే. అందుచేత సమాధిలో గడిపే కొద్ది క్షణాలూ బుద్ధికి అనంతశక్తిని చేకూరుస్తాయి. నీకు నిద్ర పట్టే కొద్ది క్షణాలముందూ, లేక నీవు నిద్ర లేచిన వెంటనే కొద్ది క్షణాలూ నీ మనస్సు కాలరహిత స్థితిని అనుభవిస్తుంది. కొన్ని భౌతిక రూపాలూ, కొన్ని రూపాలు లేనివీ, వీటి కలయికే జీవితం. అనుభూతులకు రూపంలేదు. కాని వాటి వ్యక్తీకరణకు రూపం ఉంటుంది. ఆత్మ రూపం లేనిది. కాని ఆత్మను కలిగి ఉండే ప్రదేశానికి రూపం ఉంది. ఇదే విధంగా వివేకం, దయ, వీటికి రూపంలేదు కానీ వాటి వ్యక్తీకరణకు రూపం ఉంటుంది. రూపాలులేనివాటిని తీసివేస్తే నీవు జడమై, భౌతిక సుఖాల వలలో పడి పరాధీనుడవైపోతావు. రూపం కలవాటినన్నిటినీ తీసివేసినా నువ్వు కేవలం కలలుకంటూఉండిపోయి, సన్యాసివైపోతావు, లేదా అనుభూతుల సంతులనం కోల్పోతావు. మనకు నమ్మశక్యంగానంత అందాన్నో ఆనందాన్నో చూసినప్పుడు ఇది నిజమా అని ఆశ్చర్యపోతాం. చాలాసార్లు మనం నిజమని అనుకునేది ఆనందకరంకాకుండా పోతుంది. కాబట్టి విషాదాన్ని చూసినప్పుడు అది నిజమేనని ఖచ్చితంగా తెలిసినా, కలేమో అని అనుకుంటూ ఉంటాం. అంటే నిజమైన దాన్నికలగానూ, కలను నిజంగానూ భావిస్తున్నామన్న మాట. నిజానికి కష్టాలన్నీకలలే. నిజంకావు. జ్ఞానికి, తెలివైన వానికి ఆనందం ఒక్కటే నిజమైనదని తెలుసు. ఎందుకంటే అదొక్కటే నీ నిజమైన ప్రకృతి గనుక. కష్టాలు, విషాదాలు మన జ్ఞాపకాల నుండే పుడతాయి. కనుక అవి నిజంకావు. ప్రతీదాన్ని కలగానే చూసినప్పుడు నీవు నీ నిజమైన ప్రకృతికి లోబడతావు. పొరపాటునైనా కలను నిజంగా భావిస్తే అదే పీడకలగా పరిణమిస్తుంది. కల విషయంలో తికమకలేవీ ఉండవు. ఇదంతా కలేనా అనినీవు ఆశ్చర్య పోతూ ఉండగానే నీవు నిజంలోకి మేలుకుంటావు. సంఘటనలు వస్తూపోతూఉంటాయి. పువ్వులలాగేవాడిపోతూ ఉంటాయి. అయితే ప్రతి సంఘటనలోనూ, ప్రతి వ్యక్తిలోనూ ఎంతోకొంత మధువు ఉంటుంది. ఒక తుమ్మెద వలే ప్రతీ సంఘటన నుండిమంచిని గ్రహిస్తూ సాగిపో. క్షణం తీరికలేని తుమ్మెదగా మారిపో. నీలోనీవై ఉండిపో. ❐

(రచయిత: ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు)

తరాలు మారుతున్నా తేలని వర్గీక'రణం'

తాతపూడి రవీంద్రనాథ్ టాగోర్

వర్గీకరణ ముద్దంటూ మాదిగలు వద్దంటూ మాలలు మొత్తంగా అందరూ రోడ్డుమీదికెక్కారు. దశాబ్దాలు గడిచినా ఈ సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వాలు దాటవేస్తున్నాయి. దీనివలన మాలమాదిగ సామాజికవర్గాలు రెండూ పరస్పరం కత్తులు దూసుకుంటుంటే పరిష్కరించాల్సిన పెద్దలు చోద్యం చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వర్గీకరణోద్యమాన్ని పరిశీలించి తగిన సూచనలు చేయవలసిన బాధ్యత అందరిపైనా ఉంది. పందొమ్మిది వందల ఎనభైవ దశకంలో తెలుగుదేశం పార్టీ పుట్టకముందే ఎస్సీ రిజర్వేషన్‌లలో 'వర్గీకరణ'అన్న డిమాండ్ బయటకు వచ్చింది. బి.సి రిజర్వేషన్లలోని ఎ,బి,సి,డిలు ఉత్తరభారతంలోని వర్గీకరణ ఈ నినాదానికి ప్రేరణ అని చెప్పవచ్చు. యూనివర్శిటీలలో చదువుకొనే విద్యార్థులు కొంత మంది సీనియర్ ఉద్యోగులు, విద్య, ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాలలో మాదిగల వెనుకబాటును గుర్తించి, రిజర్వేషన్ ఫలాలను మాల సామాజికవర్గమే ఎక్కువగా పొంది మాదిగలకు తగిన న్యాయం జరగకుండా చేసారన్న విషయాన్ని పూర్తి గణాంకాలు ఆధారాలతో కరపత్రాలు ప్రచురించి ప్రపంచానికి తెలియచేసారు. 1983లోనే వర్గీకరణ కోరుతూ విశాఖపట్నంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు బహిరంగంగా విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడమేకాకుండా పెద్దఎత్తున సభ కూడా జరిగింది. అయితే మాదిగలలో రగులుకుంటున్న అసంతృప్తిని పసిగట్టి నివారణ చర్యలు చేపట్టవలసిన దళిత(మాల) నాయకులు ఏ విధమైన చర్యలు చేపట్టకపోగా మాదిగల అసంతృప్తిని పరిగణించకుండా ఒంటెద్దుపోకడలతో మాదిగల మనోభావాలను దెబ్బతీసారు. తరువాతి కాలంలో ఈ నినాదం రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించి 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడడంతో ఉద్యమ రూపం దాల్చింది. అయితే మాదిగల జనాభారీత్యా మహబూబ్‌నగర్, అనంతపురంలలో ఎక్కువగా ఉన్న ప్రకాశంజిల్లాలోనే ఉద్యమం పుట్టడానికి కారణం. అక్కడి అణచివేతకు మాదిగల ఆత్మగౌరవానికి గతంలో జరిగిన పోరాట నేపథ్యాలే కారణాలుగా గుర్తించవలసి ఉంటుంది. మాదిగల ఆక్రందనలను అర్థం చేసుకున్న నాటి తెలుగుదేశం ప్రభుత్వం 2000లో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలులోనికి తెచ్చింది. వర్గీకరణ ఫలాలు కేవలం నాలుగు సంవత్సరాలపాటు అనుభవించిన మాదిగలకు 2004లో గౌరవసుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ఆశనిపాతంలా తగిలింది. కోర్టుకెక్కిన మాలలు వర్గీకరణను రద్దుచేయించడంలో గెలుపుపొంది ఉండవచ్చు కాని మాదిగల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారని చెప్పకతప్పదు. లేకుంటే బలమైన అంబేద్కర్ భావజాలాన్ని వంటపట్టించుకున్న ఆంధ్రప్రదేశ్ మాలలు మాదిగలతో కలిసి ఇప్పటికే రాజ్యాధికారం దిశగా దూసుకుపోయి ఉండేవారు. వర్గీకరణ విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోనికారణంగా ఇప్పటికీ రాజ్యాధికారం కవితల్లోను పాటల్లోను వాట్సప్, ఫేస్‌బుక్ చాటింగుల్లో అప్పుడప్పుడు జరిగే మీటింగుల్లో మాత్రమే చూస్తున్నాం. అయితే వర్గీకరణ విషయంలో మాలలతో చర్చలు జరపకుండా రోడ్డుకెక్కడం మాదిగలు చేసిన చారిత్రాత్మక తప్పిదమని చాలా మంది అభిప్రాయం. కొంత మంది మాదిగ/మాల పెద్దలు చర్చల కోసం సూచనలు చేసినా ఉద్యమనాయకత్వం వాటిని పెడచెవిన పెట్టిన మాటవాస్తవం. ఎప్పటికైనా మాలమాదిగల మధ్య ఒక అంగీకారం వస్తే తప్ప వర్గీకరణ సమస్య రాజ్యాధికార కాంక్ష తీరవేకావనేది దృఢంగా వినిపిస్తుంది. అప్పుడే ఈ అంతులేని రణానికి అంతిమగీతం పాడగలమని మాల మాదిగలు తెలుసుకోవాలి. ఇక్కడ మరోవాస్తవాన్ని మాదిగలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు గౌరవసుప్రీంకోర్టు కెళ్లినప్పుడు మాదిగనాయకత్వం దండోరాసభల మీద దృష్టిపెట్టింది కానీ కోర్టులో ఇంప్లీడ్ అయ్యే విషయంలో పూర్తి నిర్లక్ష్యాన్ని చూపించింది. కనీసం రివ్యూపిటిషన్ కూడా వేయకపోవడానికి కారణం నాయకత్వపు అలసత్వమో లేక అవగాహనలేమో తెలుసుకోవలసిన బాధ్యత మాదిగలపైనే ఉంది.

2004 నుండి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 'ఉషా మెహ్రా'కమిటీని మాత్రం వేయగలిగిందే తప్ప ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమైతే చూపలేకపోయింది. మరోకమిటీ వేసి కాలయాపన చేయడాన్ని మాదిగనాయకత్వం వ్యతిరేకించలేకపోయింది. సమిష్టి నాయకత్వంతో మొదలయిన మాదిగల వర్గీకరణోద్యమం అనేక మార్పులు చేర్పులు చెంది ఏకనాయకత్వానికి చేరుకొని ఒత్తిళ్లు, ఒరవళ్లకు అనేక ఆటుపోట్లకులోనై ఈనాటి స్థితికి చేరిన విషయం అందరికీ విదితమే. రెండుదశాబ్దాలు దాటిపోయినా వర్గీకరణ సాధించుకోలేకపోవడానికి గల కారణాలను కూలంకుషంగా చర్చించి అంచనాకువచ్చి మార్గాంతరాలను వెతకవలసిన అవసరం మాదిగలందరిపైనా ఉంది. గతంలో ఎన్నోసార్లు లక్షలాది మందితో దండోరాసభలు నిర్వహించి మాదిగల బలాన్ని బలగాన్ని సమాజానికి ప్రభుత్వానికి ప్రదర్శించడం జరిగింది. కానీ సమస్య పరిష్కారంలో ఇంకా సఫలీకృతం కావలసి ఉంది. అటువంటప్పుడు చేసే ప్రక్రియలో మార్పులేకుండా ఫలితంలో మార్పుసాధ్యం కాదన్న నిజాన్ని మాదిగలు మనస్ఫూర్తిగా ఒప్పుకొని మార్గాన్వేషణ మొదలుపెట్టాలి. దానికోసమైఇప్పటి పరిస్థితులను పూర్తిగా అవగాహన చేసుకోవాలి. 2014 ఎన్నికలలో పెద్దమాదిగ అవతారమెత్తిన నేటి ముఖ్యమంత్రి వర్గీకరణకు కట్టుబడి ఉంటానన్న నేటిముఖ్యమంత్రి మెజారిటీ మాదిగ ఓట్లు పొందిన నేటి ముఖ్యమంత్రి పదవి చేపట్టాక ఆ దిశగా ఏమిచేసారో లేక తమ మాటకెందుకు కట్టుబడి ఉండలేదో మాదిగలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ పార్టీలోని మాదిగ ప్రముఖులు నేటి ముఖ్యమంత్రి నుండి సమాధానం రాబట్టాలి. అయితే నేటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్గీకరణ దిశగా ఏమీచేయలేదనడం కూడా పూర్తి ఆమోదయోగ్యంకాదు. ఎందుకంటే వర్గీకరణ జరగవలసింది విద్య, ఉద్యోగ, సంక్షేమ రంగాలలో. వీటిలో విద్య ఉద్యోగాలు రాజ్యాంగ పరిధిలోకివస్తాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదని గౌరవ సుప్రీంకోర్టు తేల్చిచెప్పి జరిగిన వర్గీకరణను కొట్టివేయడం జరిగింది. కానీ సంక్షేమరంగం నాన్ స్టాచరీ కాబట్టి రాష్ట్రప్రభుత్వం ఈ రంగంలో వర్గీకరణ చేయవచ్చు. అందువలనే నేటి రాష్ట్రప్రభుత్వం జి.వొ.నెం.25/2015 ద్వారా సంక్షేమ రంగంలో వర్గీకరణ చేసింది. దీని ద్వారా కనీసం ఎనభై శాతం మాదిగలకు మేలుకలుగుతుంది. కానీ ఈ జి.వో ఆచరణలో, ఈసమాచారాన్ని మాదిగ ప్రజానీకానికి చేరవేయడంలో అటు ప్రభుత్వం, ఇటు మాదిగ నాయకత్వం తగిన శ్రద్ధ చూపలేదు. కారణాలు అన్వేషించాలి. ఇకపోతే మాదిగలకు మేలుజరగాలన్న మాదిగలు సంఘటిత శక్తిగా ఎదగాలన్నా మాదిగ ఉద్యమానికి పూర్వవైభవం రావాలన్నా మాదిగసమాజం, మాదిగనాయకత్వం కింది సూచనలు పాటించాలి. వ్యక్తి నాయకత్వం నుండిసమిష్టి నాయకత్వానికి మారాలి. ఎందుకంటే వ్యక్తి కంటే సంఘం చాలా గొప్పది. విద్య, ఉద్యోగ రంగాలలోరిజర్వేషన్ల వర్గీకరణ ముఖ్యమైనదే. అయినప్పటికీ అదొక్కడే మాదిగ సమాజానికి సంపూర్ణ అవసరం కాదని వర్గీకరణతోపాటు మరికొన్ని లబ్ధికూర్చే అంశాలను డిమాండ్ చేయాలి. వర్గీకరణ చట్టబద్ధతకోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఢిల్లీకి పంపాలి. జి.ఒ.నెం.25/2015ను చిత్తశుద్ధితో అమలుపరిచేవిధంగా చర్యలు చేపట్టాలి. రుణాలు, వాహనాలు, వ్యవసాయభూపంపిణీ, ఇంటిస్థలాలు, పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీలు మొదలైన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జనాభా ప్రాతిపదికన మాదిగలకు రావలసిన వాటా వారికి చేరేవిధంగా చర్యలు తీసుకోవాలి. నిబంధనలు సరిగా అమలు చేయని అధికారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలి. మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి లిడ్‌కాప్‌ను అనుసంధానం చేయాలి. లిడ్‌కాప్ రాయితీలు మాదిగలకు మాత్రమే అందుబాటులో ఉండేలాచేయాలి. 50ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసున్న చర్మకారులకు డప్పు కళాకారులకు నెలకు మూడువేల ఫించను ఇవ్వాలి. జిల్లాకో మాదిగ కన్వెన్షన్ హాల్‌ను నిర్మించాలి. మాదిగలకు ప్రతిగ్రామంలో సమాధి ప్రాంగణాలను నిర్మించాలి. ఎండలో చెప్పులు కుట్టి జీవనంసాగిస్తున్న చర్మకారులకు లెదర్‌క్లినిక్‌లు ఏర్పాటు చేయాలి. వ్యవసాయ కూలీలుగా ఉన్న ప్రతి మాదిగ కుటుంబానికి మూడెకరాల వ్యవసాయ భూమిని కేటాయించాలి. ప్రభుత్వ కాంట్రాక్టులలోను, చౌకదుకాణాల మంజూరీలోను మాదిగలకు దామాషా పద్ధతిన వాటా ఇవ్వాలి. ఇవి ఉదాహరణగా చెప్పినవి మాత్రమే. మాదిగ సమాజం. ఉద్యోగులు, ఇతర రంగాలలో ఉన్నవారు సంఘాలు నాయకులు ఏకతాటిపైకివచ్చి పైన తెల్పిన విషయాలపై కూలకషంగా చర్చించి సమిష్టినాయకత్వంలో ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువస్తే మాదిగసామాజికవర్గానికి మేలు జరుగుతుంది. ❐

బోరు బాలుడు మృత్యుంజయుడు

11 గంటలపాటు కష్టపడి బయటకుతీసిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

వినుకొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త: మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో బోరు బావిలో పడ్డ బాలుడు అనుమోలు చంద్రశేఖర్‌ను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా బయటకు తీశారు. మంగళ వారం సాయంత్రం 4.30గంటల సమయంలో ఆడుకుంటూ పిల్లవాడు బోరుబావిలో పడ్డాడు. సమాచారాన్ని అందుకున్న మండల ప్రభుత్వ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని బాలుడ్ని రక్షించేందుకు ఏర్పాట్లు ప్రారంభించారు. ప్రొక్లెయిన్ల సాయంతో బోరు బావికి సమాంతరంగా పెద్ద గుంత తవ్వడం ప్రారంభించారు. జిల్లా ఎస్పీ అప్పలనాయుడు హుటాహుటిన ఉమ్మడివరం చేరుకుని బాలుడ్ని రక్షించేందుకు చర్యలు ప్రారంభించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలను యుద్ధప్రాతిపదికన రప్పించారు. కలెక్టర్ కోన శశిధర్ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు ఎప్పటికప్పుడు పనితీరును గమనిస్తూ సూచనలు, సలహాలు ఇచ్చారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అక్కడికి చేరుకుని పనితీరును పర్యవేక్షించారు. సుమారు రాత్రి 10 గంటల సమయంలో భారీ వర్షం కురిసింది. దీంతో పనులు కొద్దిసేపు మందకొడిగా సాగాయి. సమయం గడిచే కొద్దీ ప్రతిక్షణంలోనూ ఉత్కంఠ క్షణక్షణం పెరిగిపోతూ వచ్చింది. బాలుడ్ని ఎప్పుడు బయటకు తీసినా సురక్షితంగా ఉంచేందుకు వైద్య శాఖ సిబ్బంది అన్నీ ఏర్పాట్లు చేశారు. సుమారు తెల్లవారుజామున 2.40గంటల సమయంలో బాలుడి కాళ్లు బయటకు



బాలుడిని ఎత్తుకున్న తల్లితోపాటు సంతోషం వ్యక్తం చేస్తున్న మంత్రి కామినేని

కనపడే సరికి అక్కడకు వచ్చిన ప్రజల కేరింతలు చెప్పడానికి వీలుకాలేదు. మరో రెండు నిమిషాల్లోనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది చాకచక్యంగా బాలుడ్ని బయటకు తీశారు. ఆప్రాం తమంతా ఒక్కసారిగా ఉద్వేగానికి గురైంది. అరు పులు, కేరింతలు, చప్పట్లతో మారుమ్రోగింది. బయటకు వచ్చిన బాలుడు ఒక్కసారిగా చేతులు ఊపడంతో పోలీసు అధికారులతో సహా అందరూ ఆనందంతో గంతులు వేశారు. వెంటనే

108 వాహనంలోకి తరలించి చికిత్స నిర్వహించారు. శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు బాలుడ్ని ఎత్తుకొని సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారుల పనితీరును ప్రతి ఒక్కరూ మెచ్చుకున్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి దుస్థితి రాకుండా నిరుపయోగంగా ఉన్న బోరు బావులను గుర్తించి వాటిని మూసివేయాలని ఆదేశించారు. అనంతరం బాలుడ్ని గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు, స్థానిక పోలీసులు, వైద్య సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు. నర్సరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు, ఆర్డీవో రవీందర్, తహశీల్దారు శివనాగిరెడ్డి, రూరల్ సీఐ టీవీ శ్రీనివాసరావు, పట్టణ సీఐ జి.శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మరో కొన్ని గంటల్లో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులి కుమారుడు హరీష్ వివాహం గుంటూరులో జరగనుంది. అయినప్పటికీ బోరు బావిలో పడ్డ పిల్లవాడి కోసం ఆయన రాత్రంతా వర్షంలో తడుస్తూ అక్కడే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించడాన్ని ప్రజలు ప్రశంసించారు. బాలుడు సురక్షితంగా బయటకు వచ్చినందుకు తనకెంతో సంతోషంగా ఉందని, దానికి మించింది మరొకటి లేదని తెలిపారు.



బుధవారం మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనం

జనవరి నుండి జూలై వరకు 7100 ఉద్యోగాలు

తిరుపతిలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్: మంత్రి లోకేష్



బుధవారం అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

విజయవాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త: ఈ సంవత్సరం జనవరి నుండి జూలై వరకూ రాష్ట్రానికి 7100ఉద్యోగాలు, రూ.1982కోట్లు పెట్టుబడులు వచ్చాయని ఐటి మంత్రి నారా లోకేష్ తెలిపారు. వెలగపూడి సచివాలయంలో ఏపీ ఎలక్ట్రానిక్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ, ఏపి నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ అధికారులతో బుధవారం మంత్రి నారా లోకేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన అన్ని కంపెనీలు వీలైనంత త్వరగా కార్యకలాపాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతీవారం జరుగుతున్న పనులపై రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. విశాఖపట్నంలో ఫింటెక్ వ్యాలీ ఏర్పాటు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, ఫింటెక్‌లో గ్లోబల్ లీడర్స్‌గా ఉన్న కంపెనీలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించాలని అన్నారు.

తిరుపతిలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్

తిరుపతిలో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్2 కి కేంద్రం ఆమోదం లభించిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. అనంతరంపురంలో నిర్మిస్తున్న ఇంక్యుబేషన్ సెంటర్, తిరుపతిలో నిర్మిస్తున్న ఐటి బిజినెస్ సెంటర్, విశాఖపట్నంలో నిర్మిస్తున్న మిలీనియం టవర్స్ పనులు గురించి మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాపులపాడు ఐటి టౌన్‌షిప్, మంగళగిరి ఐటి స్పేస్‌లో మౌలిక వసతులు కల్పన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఐటి కంపెనీలు రాష్ట్రానికి రావాడానికి కావాల్సిన ఆఫీస్ స్పేస్ నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు తీసుకుని ఏళ్ల గుడుస్తున్నా పనులు ప్రారంభించని కంపెనీలకు కేటాయింపులు రద్దు చేసి భూమిని ఎపిఐఐసి స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐటి సెక్రెటరీ విజయానంద్, ఎపి ఐఐసి ఎండి బాబు, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో వల్లి కుమారి, ఏపీఎన్ఆర్టీ ఛైర్మన్ వేమూరు రవి పాల్గొన్నారు.

రంజిత్ బాషాను అభినందించిన మంత్రి నారా లోకేష్



బుధవారం సచివాలయంలో ఓఎస్డీ రంజిత్ భాషాను సత్కరిస్తున్న మంత్రి లోకేష్

విజయవాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త: రెవెన్యూశాఖలో కీలక సేవలు అందించినందుకుగాను డిప్యూటీ కలెక్టర్ రంజిత్ భాషా ఈ ఏడాది మూడు అవార్డులు వరించాయి. ఆయన సేవలకు గుర్తింపుగా మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు. ఆయన ప్రస్తుతం డిప్యుటేషన్‌పై పంచాయతీరాజ్, గ్రామణాభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేష్ వద్ద ఓఎస్డీగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా రంజిత్ భాషాకు బుధవారం ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ వెలగపూడి సచివాలయంలోని తన కార్యాలయంలో దుశ్శాలువతో సత్కరించి అభినందించారు.

తాండవ జలాశయం నుంచి నీటిని విడుదలచేసిన మంత్రి అయ్యన్నపాత్రుడు



తాండవ రిజర్వాయరు నుంచి నీటిని విడుదల చేస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం (నాతవరం), ఆగస్టు 16, ప్రభాతవార్త: రైతాంగం కోరినట్టుగానే తాండవ జలాశయం నుంచి నీటిని విడుదలచేస్తున్నామని, నీటిని పొదుపుగా వాడుకోవాలని, తద్వారా ఖరీఫ్‌ను చేజిక్కించుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖామాత్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు రైతాంగాన్ని కోరారు. బుధవారం తాండవ జలాశయం నుంచి ప్రధాన కాలువలు రెండింటికి ఆయన సాగునీరును విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండవ రిజర్వాయర్ కింద 51,465 ఎకరాల ఆయుకట్టు భూములు ఉన్నాయన్నారు. వీటిలో 34,869 ఎకరాలు విశాఖ జిల్లాకు చెందినవి కాగా, 18,776 ఎకరాలు తూర్పుగోదావరి జిల్లాకు చెందినవన్నారు. ప్రస్తుతమున్న 364 అడుగుల నీటిమట్టం ఉందన్నారు. అంటే పంట కాలువలకు విడుదలచేయగలిగిన నీరు 15 టిఎంసిలకు సమానమన్నారు. ఈ నీటిని ఎడమకాలువకు 200 క్యూసెక్కులు, కుడికాలువకు 100 క్యూసెక్కులు, తాండవ ఏటికి 35 క్యూసెక్కులు చొప్పున విడుదలచేస్తే కేవలం 50నుంచి 60 రోజులుకుమాత్రమే సరిపోతోందన్నారు. ఈ విషయాన్ని రైతాంగం గమనించి త్వరితగతిన 20 నుంచి 30 రోజులలోగా నాట్లు పూర్తిచేసుకుంటే కాలువలకు నీటివిడుదలను నిలుపుదల చేయడంద్వారా అవసరమైన సమయంలో నీటిని పొందేందుకు మరో 20 నుంచి 30 రోజులకు సరిపోయే నీరు లభ్యమవుతుందన్నారు. ఇలాంటి పరిస్థితిలో ఏమాత్రం వానదేముడు కరణించి వర్షాలు పడినా ఖరీఫ్‌ను దక్కించుకోగలమని ఆయన అశాభావం వ్యక్తంచేసారు.

రూ.44,140 కోట్ల వ్యయంతో ప్రాజెక్టుల నిర్మాణం

టిడిపిని నమ్ముకున్నవాళ్లు ఎన్నటికీ నష్టపోరు: మంత్రి దేవినేని

నందిగామ, ఆగస్టు 16, ప్రభాతవార్త: రాష్ట్రంలో గడిచిన మూడేళ్ళ కాలంలో సాగునీటి పథకాల అభివృద్ధికి రూ.44,140కోట్లు వ్యయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎపి జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకున్నవారు ఎన్నటికి నష్టపోరన్నారు. పార్టీని విశ్వసించిన వారు పదవులకోసం ఆరాట పడాల్సిన అవసరంలేదన్నారు. వారికి సముచిత గౌరవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కలుగచేస్తారన్నారు. నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా దేవినేని ఉమా సన్నిహిత అనుచరుడు చిరుమామిళ్ళ శ్రీనివాసరావు(బుజ్జి)ని నియమితులయ్యారు. బుధవారం మధ్యాహ్నం పట్టణశివారు చందాపురంలోని బుజ్జి ఇంటికి ఉమా స్వయంగావచ్చి అభినందించారు. ఆయనను సత్కరించారు. అనంతరం గ్రామ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ సాక్షిగా తనకు లభించిన పదవికి వన్నె తీసుకుని వస్తానని బుజ్జి చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలతో మమైకమయి వారి కష్టాలను స్వయంగా తెలుసుకుని దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ప్రజా సహకారంతో పార్టీని పెట్టిన కేవలం ఎనిమిది నెలల వ్యవధిలో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ తీసుకున్న సంచలనాత్మక నిర్ణయాలు సామాన్యులను అసామాన్యులుగా మార్చాయన్నారు. ఆయన వారసునిగా ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన చంద్రబాబు రాష్ట్ర రూపురేఖలను మార్చేసారన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లోను అనుహ్య అభివృద్ధిని రాష్ట్రం సాధించటానికి కారకులయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వార్ధపూరిత విధానాల కారణంగా రాష్ట్రం రెండుగా విడి పోయినప్పటికి ఆంధ్ర ప్రదేశ్‌ను గడిచిన మూడేళ్ళకాలంలో అనుహ్యంగా అభివృద్ధి చేసారన్నారు. రాష్ట్రంలో సాగునీటి రంగంలో అద్భుతాలను చంద్రబాబు చేస్తున్నారన్నారు. కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం దశాబ్దాల స్వప్నంగా మిగిలి వున్న దశలో కేవలం అయిదునెలల వ్యవధిలో పట్టిసీమ పథకాన్ని నిర్మించి కలను సాకారం చేసారన్నారు. కృష్ణా డెల్టా పరిధిలోని అయిదులక్షల ఎకరాల మాగాణి పంటలకు సకాలంలో ఈ పథకం ద్వారా సాగునీరు లభ్యమగుతుందన్నారు. పురుషోత్తమ పట్టణం ప్రాజెక్ట్‌ను కుడా రికార్డు స్థాయిలో ప్రకటించిన గడువులోనే ప్రారంభించి మెట్ట ప్రాంతానికి సాగునీరును అందించగలుగుతున్నామన్నారు. రాష్ట్రంలోని 13జిల్లాల్లో 11జిల్లాలకు గోదావరి జలాలను అందచేస్తామన్నారు, గోదావరి మిగులు జలాలను సద్వినియోగం చేయటానికి అవసరమయిన ప్రాజెక్ట్‌లను ప్రభుత్వం నిర్మిస్తుందనా న్నరు. మరో మూడునెలల్లో 28 ప్రాజెక్ట్‌లను 13వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తామన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంద్వారా కృష్ణాజిల్లాలోని మెట్ట ప్రాంతాలకు సాగునీరందిస్తామన్నారు. రూ.4వేలకోట్లు నిర్మించే ఈ పథకం ద్వారా ఏడువేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. మున్నేరు(పోలవరం) ప్రాజెక్ట్ కాల్వలకు కొత్తగా ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి కృష్ణానీటి పంపిస్తామన్నారు. మున్నేటి నుంచి మిగుల జలాలు వృధాగా పోకుండా ఆనకట్ట నిర్మాణం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రజలుగాని, పార్టీ కార్యకర్తలుగా నష్టపోలేదన్నారు. 24ఏళ్ళుగా పార్టీనే నమ్ముకున్న చిరుమామిళ్ళ బుజ్జి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎఎంసీ ఛైర్మన్ పదవిని కానుకగా అందించారన్నారు. దివంగత మంత్రి దేవినేని వెంకటరమణ అనుచరునిగా బుజ్జి పార్టీ కోసం పదవులకతీతంగా పనిచేసాడన్నారు. రాష్ట్ర ప్రజలందరి కల, ముఖ్యమంత్రి మానస పుత్రిక పోలవరం ప్రాజెక్ట్ వచ్చే ఏడాది నాటికి అందుబాటులోకి వచ్చి తీరుతుందన్నారు. ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య. మున్సిపల్ ఛైర్మన్ వై.పద్మావతిసాంబశివరావు, వైస్ ఛైర్మన్ వడ్డెల్లి అశోకకుమారి, జిల్లా తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కోటవీరబాబు, బిసిసెల్ ప్రధానకార్యదర్శి అంగడాల పూర్ణచంద్రరావు, కౌన్సిలర్లు గుర్రం ఝాన్సీ, కొండూరు లక్ష్మీ, మనబోతు శ్రీరామ, రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



బుధవారం చందాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి దేవినేని, చిత్రంలో ఎమ్మెల్యే సౌమ్య, నందిగామ ఎఎంసి నూతన ఛైర్మన్ బుజ్జి

వంశధారలో రణరంగం

హిరమండలంలో ఉద్రిక్తత -పోలీసులకు, నిర్వాసితులకు మధ్య రగడ

హిరమండలం, ఆగస్టు 16, ప్రభాతవార్త: నిర్వాసిత గ్రామ పొలాల్లో పోలీసులు, నిర్వాసితులు మధ్య బుధవారం రణరంగంగా మారింది. నిర్వాసితుల గ్రామాలైన పాడలి, దుగ్గుపురం గ్రామాలకు చెందిన ఇటీవల వరినాట్లు ఉడిచిన పొలాలను జెసిబి యంత్రాలతో మొత్తం చదును పోలీస్ బలగాలతో చేస్తుండగా నిర్వాసితులు ఒక్కసారిగా రావడంతో యుద్ధవాతావరణం నెలకొంది. కొంతమంది పోలీసులు జెసిబి డ్రైవర్ నిర్వాసితుల చేతుల్లో గాయాలపాలవ్వగా కొంతమంది నిర్వాసితులకు కూడా గాయాలయ్యాయి. ఘర్షణకు దిగిన నిర్వాసితులందరినీ వ్యాన్‌లో పోలీసులు ఎక్కించి అరెస్టులు చేశారు. మంగళవారం నిర్వాసిత గ్రామాలైన తులగాం గ్రామ పొలాల్లో వరినాట్లు వేసి పొలాలను నేలమట్టం చేయడంతో ఆ గ్రామ నిర్వాసితులు పాడలి, దుగ్గుపురంచెందిన భూములకు కూడా పరిహారాలు అందజేశారు. అలాంటప్పుడు వారిభూముల్లో ఎందుకు మట్టి తీయరని అనడంతో ఈ రెండు గ్రామాలకు చెందిన వరి ఉడిచిన భూములను జెసిబితో చదును చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. సంఘటన స్థలం వద్ద పాలకొండ ఆర్‌డిఒ రెడ్డి గున్నయ్య, తహశీల్దార్ కాళీప్రసాద్, వంశధార అధికారుల సమక్షంలో యుద్ద వాతావరణం నెలకొంది. సంఘటన వద్ద జిల్లా ఎస్పి త్రివిక్రమవర్మ పరిస్థితిని సమీక్షించారు. వారం రోజులక్రితం వంశధార జలాశయం గార్లపాడు బ్లాక్‌ను మార్గం మూసివేసి పోలీస్‌బలగాలతో మట్టి పనులు చేసినప్పుడు నిర్వాసితులు అందరూ వచ్చి పనులు నిలుపుదల చేయాలని కోరినా అరెస్టులు చేశారని ఇప్పుడు ఖరీఫ్ సీజన్‌కు గాను వరినాట్లు వేసిన తర్వాత పొలాలను చదునుచేయడం బాధాకరమన్నారు. వేసవిలో మట్టి తవ్వకాలు చేసి ఉంటే ఈ గొడవ చేసేవాంమని కాదని, పొలాలకు ఖర్చు పెట్టామని, రెండు నెలలు అవకాశం ఇస్తే పంట చేతికి వస్తుందన్నారు.



వంశధార నిర్వాసిత భూములవద్ద పోలీసులతో ఘర్షణపడుతున్న నిర్వాసితులు

అర్చకుల వేతనాల్లో కోత విధింపు సరికాదు

సిఎం చంద్రబాబుకు బ్రాహ్మణ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఐవైఆర్ కృష్ణారావు లేఖ

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: అర్చకుల వేతనాల్లో కోత విధింపు సరికాదని, రూ.10వేల నుంచి రూ.5వేలకు తగ్గించడం సరికాదని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఐవిఆర్ కృష్ణారావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి లేఖరాసారు. అర్చకుల వేతనాల్లో కోత విధింపు సరికాదని తన లేఖలో పేర్కొన్నారు. హిందుమతాన్ని దెబ్బతీయడానికి బయట శత్రువులు అవసరం లేదని, గ్రామాల్లో హిందుత్వం కనిపించకుండా పోవడానికి ఇలాంటి ఆలోచనలు చాలని ఐవిఆర్ తన లేఖలో పేర్కొన్నారు. సుప్రికోర్టు ఆదేశాల మేరకు రూ.250కోట్ల రూపాయల ఫండ్ ఏర్పాటయిందన్నారు. ఇతర ఆలయాల కంట్రిబ్యూషన్ కలిపితే రూ.500కోట్లు ఉన్నాయని గుర్తుచేశారు. ఈ నిధులతో అర్చకులకు నెలకు రూ.10వేల వేతనం ఇవ్వవచ్చని సూచించారు. శ్రీశ్రీశ్రీ చినజీయర్‌స్వామి ట్రస్టులు తమ అర్చకులకు రూ.20వేలు ఇస్తున్నాయని, అలాంటిది అర్చకులకు పదివేల నుంచి ఐదువేలకు తగ్గించాలని ఆలోచించడం సరికాదన్నారు. కాగా ఆదాయం లేని ఆలయాల్లో పనిచేసే అర్చకులు, ఉద్యోగుల జీతాల్లో కోత విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. నెలకు రూ.10వేల రూపాయల కనీస వేతనం అందజేసేందుకు గతంలో ప్రత్యేక నిధి ఏర్పాటు అయింది. గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న అర్చకులకు రూ.10వేల నుంచి రూ.5వేలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వంపై నిరసనలు వ్యక్తమవుతుండగా, మరోవైపు దీనిపై ఐవిఆర్ కృష్ణారావు లేఖరాసారు.

పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కెటిఆర్



బుధవారం గండిమైసమ్మ-దుండిగల్ మండలం డి.పోచంపల్లిలో డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో ఎంపి మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, జిహెచ్ఎంసి కమిషనర్ జనార్దన్‌రెడ్డి తదితరులు

డి.పోచంపల్లిలో 1600డబుల్ ఇళ్లకు భూమిపూజ

హైదరాబాద్, ఆగస్టు 16ప్రభాతవార్త: రాష్ట్రంలోని పేదలందరూ ఆత్మగౌరవంతో బ్రతకాలన్నదే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కె.తారకరామారావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ-దుండిగల్ మండలం, డి.పోచంపల్లి గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 191లో డబుల్‌బెడ్‌రూం ఇండ్లనిర్మాణానికి ఆయన బుధవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమంకోసం కెసిఆర్ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. పేదల నివాసం ఉండేందుకు గత ప్రభుత్వాలు అగ్గిపెట్టలాంటి ఇండ్లను అసంపూర్తి పనులతో లబ్ధిదారులకు అందజేయడంతో పాటు సదరు ఇండ్లకు అయ్యే వ్యయాన్ని మొదలుగా సగం చెల్లించి మిగతా సగం బ్యాంకు వాయిదాల ప్రకారం చెల్లించాలని తెలిపి పేదలను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడంతో పాటు వారిని ఆర్థికంగా దెబ్బ తీశారన్నారు. అయితే నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.18వేల కోట్ల రూపాయల నిధులతో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఒక్కో ఇంటికి రూ. 8లక్షల 65వేల చొప్పున కేటాయిస్తూ రెండు బెడ్ రూంలు, కిచెన్, హాల్‌తో కూడిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఆధునికంగా నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 1లక్ష ఇండ్ల నిర్మాణం చేపట్టామన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 9వేల ఇండ్లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అందులో భాగంగా డీ.పోచంపల్లి, బౌరంపేట, గాగిల్లాపూర్ గ్రామాలలో ఇప్పటికే స్థల సేకరణ పూర్తి చేసి జీహెచ్ఎంసీ అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు. డీ.పోచంపల్లిలో 9అంతస్తులతో కూడిన 15బ్లాక్‌లలో 1600 ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టగా 11బ్లాక్‌లు టెండర్లు పూర్తి చేసుకొని పనులు మొదలై శరవేగంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. పనుల విషయంలో ఎక్కడా రాజీపడకుండా దీర్ఘకాలం నాణ్యతతో ఉండేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పేదలపక్షపాతి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడు సంతోషంగా జీవించినప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని భావించిన సీఎం కేసీఆర్ తదనుగుణంగా పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన వారందరికి అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతతో నిర్మాణాలను చేపట్టి వీటిని గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 9వేల డబుల్ ఇండ్ల నిర్మాణం చేపట్టినందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీ మల్లారెడ్డి, మేడ్చల్ కలెక్టర్ ఎంవీ.రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, జడ్పీవైస్‌చైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ నర్సు కవితశ్రీశైలంయాదవ్, ఎమ్మార్వో మల్లయ్య, ఎంపీడీవో అరుణ, సర్పంచ్ ముదిరాజ్ మల్లయ్య రాములుగౌడ్, ఎంపీటీసీ సభ్యులు తలారి యాదగిరి, బొంగునూరి పద్మజనార్దన్‌రెడ్డి, ఈఈ క్రిష్ణయ్య, డీఈ నర్సయ్యలతో పాటు ఈవోపీఆర్ అండ్ ఆర్డీ జ్యోతిరెడ్డి, ఆర్‌ఐ రేణుకాదేవి, కార్పొరేటర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీసభ్యులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో సివి ఆనంద్‌ను అభినందిస్తున్న పౌర సరఫరాల శాఖ ఉద్యోగులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే ఏదైనా సాధ్యమే

పౌరసరఫరాల కమిషనర్ సివి.ఆనంద్


హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చని పౌరసరఫరాల కమిషనర్ సివి ఆనంద్ అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పనిచేస్తే ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుందని అన్నారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా ఉత్తమ సేవలు అందించినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ, సంస్థ, లీగల్ మెట్రాలజీ ఉద్యోగులు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం కమిషనర్‌ను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందని, ఈ అవార్డు ఒక్కరి విజయం కాదని, సమిష్టి కృషితో ఇది సాధ్యమయ్యిందన్నారు. నాకు అవార్డు వస్తే మీకందరికీ వచ్చినట్టే. శాఖలోని ప్రతి ఒక్కరు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కింది స్థాయి నుండి పై స్థాయి వరకు నిజాయితీగా, నిబద్ధతతో పనిచేయడం వల్లే అవార్డు లభించిందని. నీతి, నిజాయితీగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్న మార్పు మీ అందరిలో రావడం వల్లే ఈ రోజు పౌరసరఫరాల శాఖకు మంచి గుర్తింపు లభిస్తోందన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సత్వర ఫలితాల లక్ష్యంగా చేపట్టిన సంస్కరణలు, విధాన నిర్ణయాల అమలులో ఉద్యోగుల కృషి వల్ల పౌరసరఫరాల శాఖకు ప్రశంసలు లభిస్తున్నాయన్నారు.

పాలమూరు ప్రాజెక్టులపై కాంగ్రెస్ నాయకుల అనవసర రాద్ధాంతం: మంత్రి జూపల్లి



హైదరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులపై విపక్షాలు అనవసర రాద్దాంతం చేస్తున్నాయనీ రాష్ట్ర పంచాతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. టిఆర్ఎస్ఎల్పీలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌ఛైర్మన్ నిరంజన్‌రెడ్డి, ఆజిల్లా ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్యయాదవ్‌లతో కలిసి మాట్లాడుతూ కేవలం మూడేళ్లలో అవిభక్త పాలమూరు జిల్లా పచ్చబడుతుంటే ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ జిల్లా ప్రాజెక్టులపై విపక్షాలు మూకుమ్మడిగా జరిపిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న వారంతా తెలంగాణ వ్యతిరేకులేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరి వరకూ కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబుల వద్ద ఉండి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన నాయకులు, పార్టీలు ఈసమావేశంలో పాల్గొన్నాయని, 14 ఏళ్లు పోరాడి తెలంగాణ సాధించిన టిఆర్ఎస్ పార్టీ మాత్రమే ఈసమావేశంలో లేదని ఆయన వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు పాలమూరు జిల్లా ప్రజల ఉసురుపోసుకున్న వారంతా ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రజలపై ఎక్కడలేని ప్రేమ, ప్రాజెక్టులపై ఆవేదన ఒలకబోశారని ఆయన ఎద్దేవా చేశారు. గత 15 ఏళ్లలో పాలించిన కాంగ్రెస్-టిడిపిలకు చెందిన నలుగురు సిఎంలు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకున్న పాపానపోలేదని జూపల్లి దుయ్యబట్టారు. కేసిఆర్ సిఎం అయినతర్వాతే పాలమూరు ప్రాజెక్టుల్లో కదలిక వచ్చిందని, పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసేందుకు శ్రద్ధపెట్టి 7లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చారనీ, నియోజకవర్గానికి లక్ష చొప్పున రాష్ట్రంలో మొత్తం కోటి ఎకరాలకు సాగునీరు ఇచ్చే లక్ష్యంతో కేసిఆర్ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని ఆయన పేర్కొన్నారు. అయితే 70 ఏళ్లలో చేయలేని పనిని కేసిఆర్ మూడేళ్లలోనే చేసి చూపిస్తున్నారనీ సంతోషించడానికి బదులు ఈప్రాజెక్టులు పూర్తయితే తమకు పుట్టగతులుండవని బెంగతో కాంగ్రెస్ నాయకులు వాటిని అడ్డుకునే కుట్రలు చేస్తున్నారనీ అందులో భాగంగానే కోర్టుల్లో, గ్రీన్‌ట్రిబ్యునల్‌లో కేసులు వేయిస్తున్నారనీ కేసులు వేసినవారంతా కాంగ్రెస్ నాయకులేనని వారిలో చాలామంది కాంగ్రెస్ బి-ఫారంతతో పోటీ చేసిన వారేనని మంత్రి కృష్ణారావు స్పష్టం చేశారు. సమైక్య రాష్ట్రంలో ఎలాంటి ద్రోహపూరిత మాటలు చెప్పారో ఇప్పుడు కూడా అవే మోసపు మాటలు చెబుతున్నారని ఆయన దుయ్యబట్టారు. పాలమూరు జిల్లా మీద కేసిఆర్‌కు ప్రేమ ఉంది కాబట్టే తెలంగాణ రాగానే ఎవరూ అడగకపోయిన రూ.35 వేల కోట్లతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును మంజూరు చేశారన్నారు. నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లా ప్రాజెక్టులపై దమ్ముంటే ప్రజల్లో తేల్చుకునేందుకు కాంగ్రెస్ నాయకులు రావాలని సవాల్ చేశారు. రౌండ్‌టేబుళ్లు కాదు..ఉమ్మడి యాత్రలు చేద్దామన్నారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రాంతానికో వైఖరి ప్రదర్శించి ప్రజల్లె అయోమయం సృష్టించారనీ, ఇప్పుడు సాగునీటి ప్రాజెక్టులపై జిల్లాకో విధానాన్ని అవలంభిస్తూ నీచరాజకీయాలు చేస్తున్నారనీ ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకునే వారిని ప్రజలే పాతరేస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు అఃలపక్ష సమావేశం పేరుతో జిల్లాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. మూడళ్లే తమ పాలనలో తీసుకున్న అనేక చర్యల వల్ల ఆయకట్టు పెరిగిందన్నారు.

టిఆర్ఎస్ పాలనలో నెరవేరని ప్రజల ఆకాంక్షలు: చాడ



హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: రాష్ట్రంలో మూడేళ్ల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, కోరికలు నేరవేరడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. సచివాలయం నుండి ప్రజలకు మంచి పాలన అందించడానికి అనేక చర్యలు తీసుకుంటామని ఆనాడు వాగ్దానం చేశారన,ఇ అయితే గత మూడేళ్ళుగా రాష్ట్ర పరిపాలన సచివాలయం నుండి సాగనందున ప్రజలు అనేక ఇబ్బందులకు గరౌతున్నారన్నారు. ఇటీవల రైతు ప్రగతి భవన్ ముందు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేనందున ప్రజలు నేరుగా ప్రగతిభవన్‌కు వెళ్ళి నిరసన తెలుపుతున్నారన్నారు. ముఖ్యమంత్రి సచివాలయానికి రానందున దీని ప్రభావం మంత్రులు, అధికారులపై పడుతోందన్నారు. సచివాలయంలో పనులు జరిగే పరిస్థితి లేదని గ్రహించిన ప్రజలు సచివాలయానికి రాకపోవడం వల్ల సచివాలయం బోసిపోతున్నదని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్వరలో లక్ష మందికి పైగా నిరుదోవ్యగుల యువతకు ఉద్యోగాలు ఇస్తామన్న ప్రకటన నమ్మశక్యంగా లేదని అన్నారు. గత మూడేళ్ళ నుండి నిరుద్యోగ యువతకు డిఎస్సి నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. మాటల ముఖ్యమంత్రే కాని చేతల ముఖ్యమంత్రి కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, నియామకాల సమస్యలు పరిష్కరిస్తామని ఆనాడు ముఖ్యమంత్రి చేప్పిన మాటలు ఆచరణకు నోచుకోలేదన్నారు. రాష్ట్ర పరిపాలన సామన్య ప్రజల పరిస్థితులు మెరుగుపడేటట్లు లేదని కార్పోరేట్ వర్గాల ఆస్తులు పెరగడానికే ఉపయోగపడుతోంద విమర్శించారు. రాష్ట్రం ఏర్పడితే ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని టిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో చెప్పారని, కాని ఆచరణలో దానికి విరుద్ధంగా ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ధర్నాలను నిషేధించి ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసి ముఖ్యమంత్రి నియంతలా పనిచేస్తున్నారన్నారు. ధర్నాచౌక్ పరిరక్షణ కమిటి ఆధ్వర్యంలో ఆగస్టు 21న ఢిల్లీలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సచివాలయంలో అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలని, వాగ్దానం చేసిన ప్రకారం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.

నిరుద్యోగులను మభ్యపెట్టేందుకే ఉద్యోగ ప్రకటనలు!: బిజెపి

హైదరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త: టిఆర్ఎస్ ప్రభుత్వ ఈమూడేళ్ల పాలనలో 27,660 నియామకాలు చేశామని సిఎం స్వయంగా చెప్పారనీ, అయితే ప్రభుత్వం మాత్రం 22,468 పోస్టుల వివరాలను వెల్లడించాయనీ..మరి మిగతా 5129 నియామకాలు ఎక్కడికి పోయాయని, కాకిఎత్తుకు పోయిందా? అని బిజెపి ప్రశ్నించింది. ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం భర్తీ చేసిన 22,468 పోస్టుల్లో 10,499 పోస్టులు పోలీసు విభాగంలోనివేనని, అంటే మీరు భర్తీచేసిన పోస్టుల్లో 50% పోలీస్‌కానిస్టేబుల ఉద్యోగాలేనని ఆపార్టీ అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆరోపించారు. సిఎం 84,875 ఉద్యోగ ఖాళీలను మరికొన్నినెలల్లో నియామకాలు చేపడుతామని మంగళవారం నాటి స్వాతంత్ర్య వేడక ప్రసంగంలో చెప్పారనీ ఇన్నీరోజులు ఈఉద్యోగాలను భర్తీ చేయకపోవడానికి కారణం ఏంటని, ఎవరు అడ్డుకున్నారనీ? ఏప్రతిపక్షం అడ్డుపడిందని? 84,875 ఖాళీలు ఏమైనా ఇప్పుడే పుట్టుకొచ్చాయా? అని ఆయన ప్రశ్నించారు.

20న టిఎస్‌ఎంసెట్ (బైపిసి) తుది విడత సీట్ల కేటాయింపు

హైదరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త: టిఎస్ఎంసెట్ (బైపిసి) తుది విడత సీట్ల కేటాయింపు ఈనెల 20న చేయనున్నారు. దీనికోసం గురువారం సర్టిఫికేట్ వెరిఫికేషన్..శుక్రవారం వరకు ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. మొదటి విడతలో సీట్లను పొంది..ఆయా కాలేజీల్లో జాయినింగ్ రిపోర్టు చేయని వారు మాత్రమే ఈ తుది విడత కౌన్సిలింగ్‌కు దరఖాస్తు చేయాలని అధికారులు విద్యార్థులకు సూచించారు

మంత్రి కెటిఆర్‌ను బర్తరఫ్ చేయాలి

ప్రజా సంఘాల డిమాండ్



బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న నలమాస కృష్ణ, చిత్రంలో నారాయణరావు, విశ్వేశ్వరరావు తదితరులు

హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 16, ప్రభాతవార్త: నేరెళ్ల ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, రాష్ట్ర మంత్రి కెటిఆర్‌ను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్, పౌర హక్కుల సంఘం, పలు ప్రజా సంఘాల డిమాండ్ చేశాయి. ఘటనకు కారణమైన సిరిసిల్ల ఎస్సీతోపాటు మరో 18 మంది పోలీసులను పదవి నుంచి తోలంగించాలని, వారిపైన ఎస్సీ, ఎస్టీ కేసులను నమోదు చేయాలని, బాధితులపైన మోపిన అక్రమ కేసులను ఎత్తివేసి వారికి మేరుగైన వైద్యం అందించాలని, స్థానిక ప్రజలకు పోలీసుల వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని, సిరిసిల్ల జిల్లాలో సెక్షన్ 30ను ఎత్తివేసి రాష్ట్ర వ్యాప్తంగా ఇసుకు మాఫియాను రద్దు చేసి ఇసుక కాంట్రాక్టర్ల పేర్లును బహిర్గతం చేయాలని, ఇసుక మాఫియా దౌర్జన్యాలు, దాడులపై న్యాయ విచారణ జరిపించాలని ఆ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజా ఫ్రంట్ అధ్యక్షుడు నలమాస కృష్ణ, ఉపాధ్యక్షుడు చిక్కుడు ప్రభాకర్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్, నారాయణరావు, ప్రొఫెసర్లు పి.ఎల్.విశ్వేశ్వరరావు, అన్వర్‌ఖాన్, కె.వై.రత్నం, సిఎంఎస్ నాయకురాలు దేవేంద్ర, రవీంద్ర తదితరులు మాట్లాడుతూ ఫ్రంట్ నాయకత్వంలో ఇటీవల 23 మంది సభ్యులు గల ఒక బృందం వేములవాడలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల ఘటన బాధితుడు పరామర్శించడం జరిగిందని, అలాగే రామచంద్రపురంలో భూమయ్య ఇసుక ప్రమాదంలో మరణించిన ఘటన, ఇసుక మాఫియాపైన చర్చించడం జరిగిందన్నారు.గత ఏడాది కాలంగా మిడ్‌మానేరు ప్రాంతంలో ఉన్న ఇసుకను చట్టవిరుద్ధంగా భారీగా మాఫియా తరలించుకు పోతున్నదని, ఇసుక తరలింపుతో పర్యావరణం దెబ్బతినడమే కాకుండా, ప్రాణాలకు నష్టం జరుగుతున్నదని అక్కడి ప్రజలంతా వ్యతిరేకించి ఆందోళనలు చేస్తున్నారని అయినా ప్రభుత్వం అండతో స్థానిక అధికార పార్టీ రాజకీయ నాయకులు, ఆదిపత్య శక్తులు, రెవిన్యూ పోలీసు అధికారులతో మిలాఖతై ప్రజలపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజల సంపదను దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. ప్రతి రోజు 1500 లారీలలో ఇసుకు తరలిపోతున్నదని, దీని విలువ సంవత్సరానికి 50 వేల కోట్ల రూపాయలని, వారన్నారు. గత నెల 3వ తేదీ అర్ధరాత్రి వందలాది మంది పోలసులు ఆ గ్రామంలోకి ప్రవేశించి 8 మందిన ఇతీసుకుపోయి చిత్ర హింసలకు గురిచేశారని, అంతేకాకుండా వరిపైన హత్యానేరం కేసులు నమోదు చేయడం జరిగిందని వారు ఆరోపించారు. ఇంత ఘోరం జరుగుతున్నా ముఖ్యమంత్రి కెసిఆర్ ఏలాంటి చర్యలు తీసుకోకపోగా వారి ముఖాన దళితులు అని బోర్డు రాసిఉందా ? అని ఎదురు దాడికి తిరగడం దేనికి నిదర్శనమో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక రాష్ట్ర మంత్రి కెటిఆర్ బినామిలే ఇసుక దందా నడుపుతున్నాయని, మరొక వైపు బాధితులను పరామర్శించడానికి వచ్చి మాకు ఎటువంటి ప్రమేయం లేదని, అనుకోకుండా జరిగిందని, వారిపైన చర్యలు తీసుకుంటామని, కేసులు ఎత్తివేస్తామని, మేరుగైన వైద్యం అందిస్తామని, ఎస్ఐని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని వారు ఆరోపించారు. ఈ నేరళ్ల ఘటనపై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

జిఎస్టికి నిరసనగా 20 నుంచి సమ్మె

దక్షిణ మధ్య రైల్వే జోనల్ కాంట్రాక్టర్లు



బుధవారం హైదరాబాద్‌లో సమ్మె గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దక్షిణ మధ్య రైల్వేస్ జోనల్ కాంట్రాక్టర్స్ ఉపాధ్యక్షుడు అఫ్సర్ రియాజ్, కార్యదర్శి కె.సురేందర్‌రావు, తదితరులు

హైదరాబాద (పంజాగుట్ట), ఆగస్టు 16, ప్రభాతవార్త: రైల్వే కాంట్రాక్టు పనుల్లో జూన్ 30కంటే ముందు కేటాయించిన టెండర్లకు జీఎస్టీ పన్ను విధానాన్ని అమలు చేయాడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 20నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఇండియన్ రైల్వే ఇన్ ఫ్రాస్టక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ (ఐఆర్ఐపీఏ) దక్షిణ మధ్య రైల్వే జోనల్ కాంట్రాక్టర్స్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దక్షిణ మధ్య రైల్వేస్ జోనల్ కాంట్రాక్టర్స్ ఉపాధ్యక్షుడు అఫ్సర్ రియాజ్, కార్యదర్శి కె.సురేందర్‌రావులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి అమలులోకి తీసుకొచ్చిన జీఎస్టీ పన్ను విధానాన్ని గతంలో కేటాయించిన పనులకు కూడా అమలు చేయడం వల్ల దక్షిణ మధ్య రైల్వే పరిధిలో పనిచేస్తున్న ఎర్త్ వర్కర్స్, ట్రాక్ వర్క్స్, బ్రిడ్జ్ వర్క్స్, బిల్డింగ్స్, బాలస్ట్ సప్లై పనులు చేస్తున్న కాంట్రాక్టర్లపై దాదాపు రూ.400కోట్లు అదనపు భారం పడుతుందని అన్నారు. దీంతో దక్షిణ మధ్య రైల్వేలో జరుగుతున్న 3వేల కోట్లరూపాయల పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ సమస్యపై ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ, రైల్వే మంత్రి సురేష్ ప్రభు, రైల్వే బోర్డు చైర్మన్ తదితరుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయిందన్నారు. దీంతో ఐఆర్ఐపీఏ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా టూల్ డౌన్ పేరుతో పనులను పూర్తిగా నిలిపివేయనున్నట్లు తెలిపారు. సుమారు పదివేల మంది కార్మికులు ఉపాధి కోల్పోనున్నారని తక్షణమే జీఎస్టీ కౌన్సిల్, రైల్వే మంత్రి స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమ్మె గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు పీవీజీఎస్ రెడ్డి, వై.రాధకృష్ణ, ఎస్.లక్ష్మీ నారాయణ, కె.ఆశీర్వాదం, మెహర్, మల్లికార్జున్, డీ.శ్రీనివాస్, శేషగిరిరావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువుల కొరతలేకుండా చూడాలి: వ్యవసాయ కార్యదర్శి పార్థసారథి

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: క్షేత్ర స్థాయిలో రైతులకు విత్తనాలు, ఎరువులు, ఇతర ఉత్పాదకాల విషయంలో కొరత లేకుండా చూడాలని వ్యవసాయ కార్యదర్శి సి.పార్థసారథి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ పంటలకు ఎరువుల లభ్యత, యాసంగి పంటలకు విత్తనాలు, ఎరువుల అవసరాలను ఆయన బుధవారం అధికారులతో సమీక్షించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ పంటలను బలోపేతం చేశాయని, రైతుల్లో ఉత్సాహాన్ని నింపాయని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎరువుల అవసరాలు, అందుబాటులో ఉన్న ఎరువుల స్థితిగతులపై వ్యవసాయ కమిషనర్ డా.ఎం.జగన్‌మోహన్, హాకా, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. యాసంగి పంటలకు విత్తనాలు, ఎరువుల అవసరాలు, క్షేత్ర స్థాయిలో వాటి అందుబాటుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకూడదని సూచించారు. యాసంగి పంటలకు పంటల వారిగా అంచనాలను, అవసరాలను, ప్రతిపాదనలను ప్రభుత్వానికి సత్వరమే పంపాలని వ్యవసాయ కమిషనర్‌ను కోరారు. దానికనుగుణంగా క్షేత్ర స్థాయిలో జిల్లా స్థాయి అధికారులతో చర్చించాలని అన్నారు. ముఖ్యమంత్రి ఆకాంక్షలకనుగుణంగా విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చపాడలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కమిషనర్ డా.ఎం.జగన్‌మోహన్, మార్క్‌ఫెడ్ జిఎం కె.రాములు, తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ ఏజెన్సి డైరెక్టర్ డా.కేశవులు, హాకా, సీడ్ కార్పొరేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

జిహెచ్‌ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి హఠాన్మరణం



సింగిరెడ్డి సతీమణి స్వర్ణలతను పరామర్శిస్తున్న మంత్రులు జగదీశ్వర్‌రెడ్డి, పి.మహేందర్‌రెడ్డి (ఇన్‌సెట్) శ్రీనివాస్‌రెడ్డి (ఫైల్)

హైదరాబాద్ (సైదాబాద్), ఆగస్టు 16 ప్రభాతవార్త: జిహెచ్‌ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్, టిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి(54) అనారోగ్య కారణాలతో బుధవారం తెల్లవారు జామున కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. సింగిరెడ్డి దాదాపు వారంరోజుల నుంచి సోమాజి గూడలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రితో చికిత్స పొందు తున్న సింగిరెడ్డి ఆరోగ్యం బుధవారం తెల్లవారు జామున మరింత మించడంతో సుమారు 3 గంటల సమయంలో ఆయన తుది శ్వాస విడి చారు. సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి భార్య సింగిరెడ్డి స్వర్ణలత ప్రస్తుతం సైదాబాద్ డివిజన్ నుంచి టిఆర్ఎస్ కార్పొరేటర్‌గా ఉన్నారు. సింగిరెడ్డికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుమార్తె అమెరికాలో చదువుకుంటుండగా కుమారుడు నగర ంలోనే ఇంజనీరింగ్ చదువుతున్నాడు. నిజాం కళాశాలలో డిగ్రీ చదివిన సింగిరెడ్డి ఆ తర్వాత ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. 1982లో స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. టిడిపిలో పలు పార్టీ పదవుల్లో పనిచేశారు. తెలుగుయువత నగర అధ్యక్షుడిగా, టిడిపి నగర ఉపాధ్యక్షుడిగా, హరికృష్ణ యువసేన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా పనిచేశారు. అందరితో కలుపుగోలుగా ఉండే సింగిరెడ్డి తనకు ఇష్టం లేకున్నా టిడిపి అధిష్టానం ఒత్తిడి మేరకు 2009లో సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్‌గా టిడిపి నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించారు. తెలంగాణా ఉద్యమ నేపథ్యంలో రాష్ట్రంలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలతో టిఆర్ఎస్‌లో ఆయన టిఆర్ఎస్‌లో చేరారు. గత ఏడాది జరిగిన జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి భార్య సింగిరెడ్డి స్వర్ణలత టిఆర్ఎస్ నుంచి విజయం సాధించారు.

ప్రముఖుల పరామర్శ: మంత్రులు జగదీశ్వర్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, హైద్రాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్, సినీ నటుడు నందమూరి హరికృష్ణ, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నగర, రాష్ట్ర నాయకులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు సైదాబాద్‌లోని సింగిరెడ్డి నివాసానికి వచ్చి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సైదాబాద్‌లోని ఎర్రగుంట స్మశానవాటికలో సింగిరెడ్డి అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. సింగిరెడ్డి హఠాన్మరణంతో సైదాబాద్‌లో విషాద వాతావరణం నెలకొంది.

గోడ కూలి ఇద్దరు కూలీల మృతి

హైదరాబాద్ (మెహిదీపట్నం), ఆగస్టు 16, ప్రభాతవార్త: భవనం నిర్మాణంలో ఉండగా ప్రహరీ గోడ కూలి ఇద్దరు కూలీలు మృతి చేందిన సంఘటన బుధవారం మెహిదీపట్నం పరిధి యందలి అయోద్యానగర్ ప్రాంతంలో జరిగింది దీంతో ఆప్రాంతంలో విషాదం అలుముకుంది.మృతి చేందిన ఇరువురు కూలీలు కృష్ణ 27,నాగేష్ 38గా గుర్తించారు. వీరు మహబూబ్‌నగర్ జిల్లా నుండి నగరానికి వలస వచ్చి రోజువారి కూలి పనులు చేసుకుంటూ గుడిమల్కాపూర్ బోజగుట్ట ప్రాంతంలోని అయోద్యనగర్‌లో నివాస ముంటున్నారని తెలింది. కృష్ణ, నాగేష్‌తో పాటు మరికొంత మంది భవన నిర్మాణానికి కూలీ పని నిమిత్తం వచ్చారు.ఇరువురు మృతి చేందడంతో ఇతర కూలీలు కుటుబసభ్యులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న బందువులు మృతి చేందిన వారి కుటుంభాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.మృతుల బంధువులతో పాటు పలువురు కూలీలు ఆందోళనకు దిగారు. ఇంటి యజమాని వచ్చి మృతుల కుటుంభాలకు నష్టపరివారం అందించేవరకు మృతదేహాలు కదులనివ్వమని ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేప్పట్టారు. విషయం తెలుసుకున్న ఆసిఫ్‌నగర్ ఎ.సీ.పీ.గౌస్‌మోయినుద్ధి, ఆసిఫ్‌నగర్ పోలీస్ ఇనిస్పేక్టర్ వేంకటేశ్వర్లు ఘటనాస్థలానికి చేరుకుని కుటుంభ సభ్యులకు నచ్చ జేప్పే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమపథకాలు అందేవిదంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.కేసు నమోదు చేసుకుని మృత దేహాలను ఉస్మానియా మార్చురికి తరలించారు.

మెసెంజర్‌గా దశరథ్ సేవలకు గుర్తింపు

సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ సుజాత యాదవ్

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలో 26 ఏళ్లుగా సైకిల్ మెసెంజర్‌గా పని చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ ఇన్‌సెంటివ్ పతకాన్ని సాధించిన ఆ శాఖ కార్యదర్శి ఎం.జగదీశ్వర్, సాంఘీక సంక్షేమ బోర్డు చైర్‌పర్సన్ రాగం సుజాతా యాదవ్‌లు అభినందించారు. దశరత్ చేసిన సేవలను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవేడుకల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా ఇన్‌సెంటివ్ సర్టిఫికెట్, బంగారు పతకం, రూ.5 లక్షల చెక్కును అందుకున్న దశరత్ బుధవారం సచివాలయంలో కార్యదర్శి జగదీశ్వర్, సంక్షేమ బోర్డు చైర్ పర్సన్ సుజాతా యాదవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు దశరథ్‌ను అభినందించారు. దశరథ్‌కు అవార్డు రావడం సంతోషకరమని, మరింత బాధ్యతగా పనిచేసి అందరి మన్ననలు పొందాలని సూచించారు. తనకు ఈ అవార్డు ప్రకటించిన ప్రభుత్వానికి, ప్రభుత్వ కార్యదర్శి జగదీశ్వర్‌కు దశరథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రూ.5 లక్షలను తన అమ్మాయి వివాహం కోసం వినియోగిస్తానని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.



కాకర చిప్స్

కావలసినవి

కాకరకాయలు-పావుకిలో, పసుపు-అరచెంచా, ఉప్పు-తగినంత
పెరుగు, మజ్జిగ-ఒక చిన్న కప్పులో, నూనె-200గ్రా
కొత్తిమీర-సన్నగా తరిగినది కొంచెం, కారం- ఒక చెంచాడు

తయారుచేసే విధానం

ముందుగా కాకరకాయలు శుభ్రంగా కడిగి చిప్స్‌లా సన్నగా, గుండ్రంగా తరుక్కో వాలి. తరిగిన ముక్కలకు కొంచెం పసుపు రాసి, పెరుగు కాని, మజ్జిగ కాని పోసి ముక్కలు మునిగేవరకు నీళ్లుపోసి పొయ్యిమీద ఉంచాలి. ఒకటి రెండుసార్లు నీళ్ల తెర్లాక ముక్కలు మరీ మెత్తబడకుండా చూసుకొని పొయ్యిమీద నుంచి దింపి వెంటనే నీళ్ల పోయేలా వడకట్టి చల్లారాక ముక్కల్లో నీళ్ల కూడా పిండేయాలి. పొయ్యి మీద బాండీ పెట్టి నూనెపోసి బాగా కాగాక, కాకరకాయ చిప్స్‌లా బాగా వేయించుకోవాలి. అన్ని ముక్కలు వేయించుకొని ఒక పళ్లెంలో టిష్యూ పేపరు వుంచి దానిలో నూనెలో నుంచి తీసిన ముక్కలు పోయాలి. నూనెను పేపరు లాగేస్తుంది. ఇప్పుడు వేగిన కాకరకాయ చిప్స్‌కు తగినంత ఉప్పు, కారం కలుపుకొని చల్లారాక డబ్బాల్లోగాని, సీసాల్లో గాని భద్రపరిస్తే వడియాల్లా చాలాకాలం నిల్వ వుండటమే గాక, ఎంతో రుచిగా, ఆరోగ్యకరంగా కూడా వుంటాయి. కాకరకాయ చిప్స్ పిల్లలకు మొదట్లో ఇష్టం లేకపోయినా ఆరోగ్యానికి మంచిది. కనుక నెమ్మదిగా అలవాటు చేయండి. రసం, సాంబారులో బాగుంటాయి. ప్రయాణంలో కొన్ని కాకరకాయ చిప్స్‌ను ఉంచుకుంటే హోటల్ తిండి తినటం వల్ల వచ్చే వికారాలను అరికట్టవచ్చు. ❐

నిత్యయవ్వనానికి...!

ఎప్పటికైనా, ఎవరైనా వృద్ధాప్యంలోకి అడుగుపెట్టక తప్పదు. కానీ వృద్ధాప్యంలో పడ్డాక కూడా 'మీకు ఇంత వయసున్నట్టు కనబడరు' అనే మెచ్చుకోలు పొందామంటే అది మన ఆరోగ్యాన్నీ, ఆహారపు అలవాట్లను సూచిస్తుంది. ఇంకా అనవసరపు ఆందోళనలకు లోనుకాకుండా, పొల్యూషన్ బారినపడకుండా ఉంటే కాలాన్ని పది- పదిహేనేళ్లు వెనక్కు తిప్పుకోవచ్చు. అదెలాగో పరిశీలిద్దామా!



చిన్ననాటి నుంచే ఆహారపు అలవాట్లు ఒక క్రమపద్ధతిలో ఉంటే అది మన శరీర సౌందర్యానికి చక్కని పునాదిగా ఉపయోగపడుతుంది. శరీరానికి అందాల్సిన పోషకాలు, విటమిన్లు సమపాళ్లలో అందించాలి. ఆహారంలో నూనెలు, కొవ్వులు, కోలాలు, కాఫీలు లేకుండా చూసుకోవాలి. ఆరోగ్యంగా ఉన్నవారి శరీరతత్వం సౌందర్యాన్నే సూచిస్తుంది. మీరు తినే ఆహారంలో తప్పనిసరిగా ఇక్కడ ఇచ్చినవి జత చేసుకుంటే 'మీరే కాలేజ్' అనిపించుకోవడం ఖాయం. ఇవన్నీ రోగ నిరోధక శక్తిని పెంచేవే కాక జీర్ణక్రియ చక్కగా పనిచేయడానికి ఉపయోగపడతాయి. మీ ఆహారంలో అవి ఎంత శాతం ఉంటున్నాయో ఒకసారి చెక్ చేసుకోండి.

ప్రకృతి ప్రసాదితాలు పళ్లు-కూరలు

క్యాబేజీ, బ్రొకోలీ, ముల్లంగి, ఉసిరి, క్యారెట్ ఇవన్నీ విటమిన్లు సమృద్ధిగా గల కూరగాయలు. విటమిన్ ఎ, సిలు కంటి చూపుకు, కంటికి సంబంధించిన జబ్బులనుంచి రక్షణనిస్తాయి.

పాలకూర లేదా ఇతర ఆకుకూరలన్నీ శరీరానికి కావలసిన ఐరన్‌ను అందించి అనీమియా బారిన పడకుండా చేస్తాయి. సమృద్ధిగా పోషకాలను అందించే కళ్లకింపైన రంగులున్న కూరగాయలు గుండె జబ్బులను, మానసిక వత్తిడి, డిజార్డర్స్ వంటి సబ్బుల నుంచి రక్షణనిస్తాయి.

ఇంకా క్యాన్సర్‌ను నిరోధించే లక్షణాలు కూడా వీటిలో ఉన్నాయి. ఇక పళ్ల విషయానికొస్తే బొప్పాయి, అరటిపండు, సపోటాల్లో ఐరన్, పొటాషియం, విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మానికి నిగారింపునిచ్చి యవ్వనంగా కనిపించేలా చేస్తాయి.

కూరగాయలు ఎక్కువగా ఉడికిస్తే అందులో ఉన్న పోషకాలు, ఖనిజాలు నష్టపోతాం.

టమాటా: అధిక రోగనిరోధకశక్తి గల కూరగాయ టమాటా. ఇది గుండె సంబంధిత వ్యాధులను, ఉదర, నోటి, పేగు క్యాన్సర్లను అరికడుతుంది. ఇందులో 'ఎ', 'ఇ' విటమిన్లు ఎక్కువగా ఉండడం వల్ల కళ్లకు, చర్మానికి చాలా మంచిది. టమాటాను బ్యూటీపార్లర్‌లో ఫేస్ మాస్కుల్లో కూడా ఉపయోగిస్తారు.

ఎండుఫలాలు: బాదం, పిస్తా, జీడిపప్పుల్లో విటమిన్ ఇ, ఐరన్, పొటాషియమ్, జింక్, ఒమెగా-3ఫాటీ ఆసిడ్స్ ఉంటాయి. ఇవన్నీ శరీర సౌందర్యాన్ని పెంచేవి. ఇందులో ఉండే నూనెలో ముఖం కాంతివంతంగా కనిపించడానికి ఉపకరిస్తాయి.

పెరుగు-తేనె: పెరుగులో చలువ చేసే గుణం ఉంటుంది. ఇది అరుగుదలను మెరుగుపరిచే ఆహారం. తేనె శక్తినిచ్చే ఔషధం. తేనె వత్తిడిని తగ్గించడమే గాక మతిమరుపును కూడా అరికడుతుంది.

బెర్రీస్: స్ట్రాబెర్రీస్, నల్లద్రాక్ష, బ్లూబెర్రీస్, నేరేడు పండ్ల వంటి వాటిలో సైటో కెమికల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ నిరోధకశక్తిని కలిగి ఉంటాయి. నేరేడుపండ్లలో విటమిన్ ఎ, సి ఉంటాయి. ఇవి చక్కెరవ్యాధిని నిరోధిస్తాయి. వీటిలో అరుగుదలను పెంచే గుణాలు కూడా ఉన్నాయి.

సోయాబీన్స్: ఇవి హార్మోన్ ఇంబాలెన్స్‌ను అరికడుతుంది. బ్రెస్ట్, పేగు, ఉదర క్యాన్సర్ల నివారణకు ఉపయోగపడతాయి. వయసు పైబడనీయకుండా ఇందులో ఉన్న సైటిక్ యాసిడ్స్ ఉపయోగపడతాయి. హార్ట్, అల్జీమర్ జబ్బులను, ఈస్ట్రోజన్‌ను అరికడుతుంది. మెనోపాజ్ దశను దరిచేరకుండా నిరోధిస్తుంది.

నీళ్లు-పళ్లరసాలు: శరీరం మెరుస్తూ ఉండాలంటే రోజూ ఎంత ఎక్కువ నీరు తాగితే అంత మంచిది. ఒకటి, రెండు కూరగాయల, లేదా పళ్లరసాలు తీసుకోవడం చాలా మంచిది. సొరకాయ, దోసకాయ, ఆరెంజ్, బత్తాయి, నిమ్మరసం చాలా మంచిది. కొబ్బరి నీళ్లలో కూడా అందాన్ని పెంచే గుణాలు అధికం.

పుచ్చకాయ: పుచ్చకాయ చర్మ సౌందర్యానికి చాలా మంచిది. ఇందులో ఎ, బి, సి విటమిన్‌లు పుష్కలంగా ఉండి చర్మాన్ని పునరుజ్జీవింప చేస్తాయి. గింజల్లో ఉన్న సోడియం, జింక్, విటమిన్-ఇ గుణాలు యవ్వనంగా కనిపించేలా చేస్తాయి.

కొకోవా: ఇందులో ఫ్లేవనాయిడ్స్ సమృద్ధిగా ఉండి ఆరోగ్యవంతమైన రక్త ప్రసరణకు సహకరిస్తాయి. లో, హై బ్లడ్‌ప్రెషర్స్‌ను నివారిస్తుంది. దీన్ని కేకుల్లో, మిల్క్‌షేక్స్‌లో వాడడం మంచిది. ఇక చాక్లెట్స్ అయితే బిట్టర్ చాక్లెట్స్ ఉపయోగించాలి. ఇతర చాక్లెట్లలో ఉన్న ఫాట్ ఇందులో ఉండకపోవడం వల్ల ఇవి అందాన్ని పెంచడానికి ఉపయోగపడతాయి.

ఇక్కడ ఇచ్చిన ఆహారపు సూత్రాలన్నీ పాటిస్తే ఇంతకు మించిన ఆరోగ్య, సౌందర్య సాధనాలు ఇక వేరే ఏమీ ఉండవనేది మీరే గ్రహిస్తారు. ఇవి కాకుండా కొద్దిపాటి వ్యాయామం సరిపోతుంది. ఇక ఆలస్యం చేయకుండా ఈ రోజే ఈ ఆరోగ్య సూత్రాల్ని పాటించి నవయవ్వనం సొంతం చేసుకోండి మరి. ❐

కువైట్ సంపాదన కంటే సంసారం ముఖ్యం

వ్యథ

రామా, కృష్ణా అనుకుంటూ గడపాల్సిన వయస్సులో ప్రియురాలిని జపిస్తూ తపించే భర్తను ఏమనాలో తెలియడం లేదు. పడచు ప్రేమికుల్లా ఇల్లొదిలి పారిపోయిన అక్రమ జంటకు వివేకం కల్పించడం ఎలాగో అర్థం కావడం లేదు. ముదురు వయసు మోహానికి మందువుందో లేదో చెప్పి పుణ్యం కట్టుకోండి. నా వయస్సు 51 సంవత్సరాలు. నా భర్తకు 57 ఏళ్లు. మాకు ఇద్దరు కొడుకులు ఉన్నారు. బతుకుతెరువు కోసం నేను 20ఏళ్ల క్రితం కువైట్‌కు వెళ్లాను. అక్కడ పలు చాకిరీలు చేసి డబ్బు మిగిల్చి నా భర్తకు పంపుతున్నాను. నేను పంపిన డబ్బుతో ఆయన ఇల్లు, పలం సమకూర్చారు. ఇద్దరు కుమారులు 10వ తరగతి వరకు చదివి చాలించేశారు. నా భర్త సరిగా పట్టించుకోకపోవడంతో పిల్లలకు చదువు, సంధ్యలు అబ్బలేదు. అయితే ఒకడు మెకానిక్ షెడ్డులో, రెండవ అబ్బాయి ఇల్లు కట్టే మేస్త్రిగా పనిచేస్తున్నారు. నేను ఆరునెలలకో, సంవత్సరానికో ఒకసారి వచ్చి అందరిని చూసి వెళ్లేదాన్ని. నెలక్రితం ఇక్కడికి వచ్చిన తరువాత నా భర్త భాగోతం బయటపడింది. ఆయన మరొక వ్యక్తి భార్యతో అక్రమ సంబంధం కలిగి వున్నాడని తెలిసింది. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలున్నారు. ఆమె వయసు కూడా నా వయస్సే. ఆమె భర్తకు 60 ఏళ్లు వుంటాయి. వారిద్దరి మధ్య సరైన సఖ్యత లేకపోవడంతో నా భర్తకు వలవేసి, బుట్టలో వేసుకున్నది. మా ఆయన ద్వారా నగలు, కొంత ఆస్తి సమకూర్చుకున్నది. అన్ని వివరాలు ఆరాతీసి, తెలుసుకుని మా ఆయన్ను నిలదీశాను. తొలుత బుకాయించినప్పటికి ఆఖరికి నిజం ఒప్పుకున్నాడు. ఆమె అంటే తనకు ప్రాణం అని చెప్పాడు. తమ ఇద్దరి మధ్య వున్న సంబంధం ఆమె భర్త, పిల్లలకు తెలుసన్నాడు. ఎవరికీ అభ్యంతరం లేనప్పుడు రాద్ధాంతం ఎందుకని ప్రశ్నించాడు. కువైట్‌లో వున్న భార్యను తలంచుకుంటూ జీవించడం తనకు వీలుకాదని తేల్చిచెప్పాడు. ఇక చేసేది లేక మా పల్లెలోని పెద్దల వద్ద, మధ్యవర్తుల ద్వారా ఆయన్ను మార్చే ప్రయత్నం చేశాను. అందరు కలిసి ఆయన్ను మందలించారు. ఇక నుంచి ఇద్దరు కలవకూడదని, అలా జరిగితే ఊరి నుంచి వెలివేస్తామని భయపెట్టారు. ఆమెను కూడా పిలిపించి మందలించారు. ఊరిపెద్దల మధ్య ఇద్దరు తలొంచుకుని నిలబడ్డారు. ఇక నుంచి తప్పు చేయమని హామీ ఇచ్చారు. అయితే ఆ రాత్రే ఇద్దరు కలిసి ఊరొదిలి వెళ్లిపోయారు. పోలీసుల సహాయంతో పదిరోజులు వెదికి ఇద్దరిని పట్టుకున్నాం. కేసులు పెట్టి పరువుపోగొట్టుకోవడం ఇష్టం లేక మా వారిని బలవంతంగా విజయవాడకు తీసుకొచ్చి, అద్దె ఇంట్లో కాపురం పెట్టాం. కొడుకులు ఇద్దరూ ఏదో ఒక పని చేసుకుని బతకవచ్చని నిర్ణయించుకున్నాం. అయితే ఆయన ఆమె ఎడబాటును తట్టుకోలేక నిద్రాహారాలకు దూరమవుతున్నాడు. ఆమెను చూడకుండా, ఆమెతో మాట్లాడకుండా బతకలేనంటున్నాడు. ఒక్కసారైనా ఫోన్‌లో అయినా మాట్లాడించమని ప్రాధేయపడుతున్నాడు. ఫోన్‌లో మాట్లాడితే అడ్రసు చెప్పేస్తాడని భయంగా వుంది. మాట్లాడించకపోతే చిక్కిశల్యమవుతాడనిపిస్తున్నది. ఈ దశలో నా భర్తను మార్చుకునే మార్గం చెప్పండి. - కాంతమ్మ, విజయవాడ



అమ్మా! మీ భర్త, అతని ప్రియురాలు ఇద్దరు ముదురు వయసులో మోహానికి గురవుతున్నారన్న దానిలో సందేహం లేదు. చాలామందిలో వయస్సు పైబడినా కోర్కెలు తగ్గవు. అక్కడక్కడా కొందరిలో విపరీత కాంక్షలు బయటపడుతుంటాయి. విపరీతమైన శృంగార కోర్కెలతో తపిస్తుంటారు. జతకోసం వేయికళ్లతో వెదుకుతుంటారు. వివేకం, విజ్ఞత, సభ్యత, సంస్కారం లాంటివి మర్చిపోయి, ప్రవర్తిస్తుంటారు. కొందరు మహిళల్లో 'నింఫోమ్యానియా' అన్న రుగ్మత వుంటుంది. వారికి సిగ్గు, బిడియం వుండవు. మంచి, చెడు మర్చి శృంగారం కోసం పరితపిస్తుంటారు. అలాగే పురుషుల్లోను శృంగారోన్మాథం తలెత్తే అవకాశాలున్నాయి. ఇలాంటి వారిద్దరు జతైతే దేన్ని లెక్కచేయరు. చావడానికైనా, చంపడానికైనా సిద్ధపడే ప్రమాదం వుంది. ఇలాంటి శృంగారోన్మాదులు చాలా అరుదుగా తారసపడుతుంటారు. మీ భర్త, ఆమె ప్రియురాలు ఇద్దరిలోను ఈ సమస్య వుందని అనుకోవాల్సి వుంది. అయితే వారిద్దరు తప్పుదారి పట్టడంలో మీరు, ఆమె భర్త తీరు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మీరు డబ్బు సంపాదన కోసం కువైట్ వెళ్లి అతన్ని విస్మరించారు. భార్య దూరంగా వున్నప్పుడు సహజంగానే మనసు దారి మళ్లే అవకాశం వుంది. ధర్మం పాటించేవారిలో స్వయం నియంత్రణా వుంటుంది. కోర్కెలు, వాంఛలు ఎక్కువగా వున్నవారు దారి తప్పే ప్రమాదం వుంది. అలాగే మీ భర్త ఆమెకు దగ్గరయి వుంటారు. ఆ విషయం మీ పిల్లలకు తెలిసిన చేసేది లేక మిన్నకుండిపోయి వుంటారు. ఇక మీ వారితో వివాహేతర బంధం ఏర్పరచుకున్న స్త్రీ భర్తలో ఏదో లోపం వుండివుండవచ్చు. అందుకే అతనికి విషయం తెలిసినా, చేసేది లేక సమ్మతించి వుంటారు. అలాగే వారి పిల్లలు మీవారు చేసే ఆర్థిక సహాయానికి లొంగిపోయి వుంటారు. కారణాలు ఏవైనప్పటికి మీ ఇరుకుటుంబాలు పరువు పోగొట్టుకున్నాయి.

మీరు డబ్బు సంపాదనలో పడి భర్త, పిల్లలను పట్టించుకోకపోవడం పొరపాటు. అయితే ఇకనైనా వారిని మార్చుకోవాలన్న ఉద్దేశ్యం మంచిదే. మీవారిని సైకియాట్రిస్టు వద్దకు తీసుకెళితే ప్రయోజనం వుంది. మితిమీరిన కోర్కెలు తగ్గించడానికి మందులు వున్నాయి. అలాగే కౌన్సెలింగ్ ద్వారా అతని ఆలోచనల్లో మార్పు తీసుకురావచ్చు. మీరు కూడా ఇకనైనా కువైట్ సంపాదన మాని వున్నదానితో సంసారాన్ని తీర్చిదిద్దుకునే ప్రయత్నం చేయించండి.

లేతవయస్సు వ్యామోహమైనా, ముదురు వయసు మోహమైన తగ్గించవచ్చని గ్రహించండి. అనుభవం వున్న సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టు వద్దకు తీసుకెళితే ప్రయోజనం వుంది. మితిమీరిన కోర్కెలు తగ్గించడానికి మందులు వున్నాయి. అలాగే కౌన్సెలింగ్ ద్వారా అతని ఆలోచనల్లో మార్పు తీసుకురావచ్చు. మీరు కూడా ఇకనైనా కువైట్ సంపాదన మాని, వున్నదానితో సంసారాన్ని తీర్చిదిద్దుకునే ప్రయత్నం చేయండి. వీలైతే ఆమెకు కూడా కౌన్సెలింగ్, చికిత్స చేయించండి. లేతవయసు వ్యామోహమైనా, ముదరు వయసు మోహమైన తగ్గించవచ్చని గ్రహించండి. అనుభవం వున్న సైకాలజిస్ట్ లేదా సైకియాట్రిస్టును కలిస్తే మీ సమస్య సులభంగా పరిష్కారమవుతుంది. - **డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,** సైకాలజిస్ట్



గర్భిణులు బహుపరాక్!

క్రమం తప్పకుండా డాక్టర్ చెకప్:

బిడ్డ పుట్టకముందు నుంచి మొదలుపెట్టి నెల తప్పడంతో మొదలైన గర్భధారణ నాటి నుంచి 40వారాల వరకు క్రమం తప్పకుండా డాక్టర్‌ను సందర్శిస్తుండాలి. గర్భధారణ జరిగాక మొదటి ఏడునెలల్లో ప్రతినెలా క్రమం తప్పకుండా డాక్టర్‌ను కలవాలి. ఏడోనెల నుంచి తొమ్మిదో నెల వరకు ప్రతినెలలో రెండుసార్లు, తొమ్మిదో నెల నుంచి ప్రసవం వరకు ప్రతివారం డాక్టర్‌ను సంప్రదిస్తూ ఉండాలి. గర్భవతికి హైబీపి, డయాబెటిస్ వంటి సమస్యలు ఉంటే పైన పేర్కొన్న కాలవ్యవధిలోపే డాక్టర్ సలహా మేరకు వైద్య సందర్శనలు జరగాలి. డాక్టర్‌ను సందర్శించిన ప్రతిసారీ గర్భధారణ సమయంలో పెరుగుతున్న బరువు (మెటర్నల్ వెయిట్ గెయిన్), బీపీ, శరీరం లోంచి కోల్పోయే ప్రొటీన్లను తెలుసుకునేందుకు మూత్రపరీక్షలు తప్పక చేయించాలి. వీటికి తోడు గర్భవతిలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని డాక్టర్ సూచించే ఇతర పరీక్షలు, బిడ్డ ఎదుగుదలను పరిశీలించేందుకు వీలుగా చేసే యుటిరైన్ సైజ్ పరీక్షను చేయించుకోవాలి. అన్ని సూక్ష్మపోషకాలూ, విటమిన్లు, మినరల్స్ అందేలా పోషకాహారంలో తాజాపండ్లు, ఆకుకూరలు, పాల ఉత్పాదనలు తీసుకోవాలి. గర్భధారణ సమయంలో కొన్ని విటమిన్లు, మినరల్స్ అదనంగా అవసరమవుతాయి. అయితే ఈ విటమిన్లు, మినరల్స్ స్వాభావికంగానే లభ్యమైతే అది మేలు. ఒకవేళ అలా జరగకపోతే కాబోయే తల్లికి విటమిన్ సప్లిమెంట్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ఉదాహరణకు కాబోయే తల్లి తన బిడ్డకు పుష్కలంగా పాలు పట్టాలంటే ప్రతిరోజూ 10మైక్రోగ్రాముల విటమిన్ డి అందాలి. మొదటి మూడు నెలలూ ఫోలిక్‌యాసిడ్ తీసుకోవాలి. దీనివల్ల పుట్టబోయే బిడ్డలో వెన్నెముకకు సంబంధించిన లోపాలను నివారించవచ్చు. ❐

ఎండిన ఆకులు

ఆధ్యాత్మికం

సాయిబాబా వద్ద మేఘశ్యాముడు అనే భక్తుడు ఉండేవాడు. ఆయనకు సాఠే అనే పేరుగల మరొక భక్తుడు సాయిని శివునిగా అర్చించుటకు షిరిడీ పంపుతాడు. షిరిడీ చేరాడు మేఘుడు. మేఘునకు శివుడంటే పరమప్రీతి. శివునకు బిల్వార్చన చాలా ఇష్టం. షిరిడీ దరదాపులలో బిల్వవృక్షాలు లేవు. అందుకని మేఘశ్యాముడు, ఎంతోదూరం కాలి నడకన, పాదరక్షలు లేకుండా పయనించి, బిల్వదళాలు సేకరించి తెచ్చేవాడు. బిల్వదళాలు లేకుండా అర్చించడం ఆయనకు (మేఘునకు) ఇష్టం ఉండేది కాదు. ఇష్టం ఉన్నచోట కష్టం గుర్తుకు రాదు. అతడు తన కష్టాన్ని లెక్కచేయక బిల్వపత్రాలతో సాయిని సంతృప్తికరంగా పూజించేవాడు.

అలా పత్రాలు తేవటానికి, నిర్ణయించుకున్న పూజాసమయం కూడా మించిపోయిన సందర్భాలు ఉన్నాయి. మేఘుడు బిల్వపత్రాలు తెచ్చి, తనను అర్చించేదాకా, మిగతా కార్యక్రమాలు జరిగేవి కావు. సాయిబాబాకు తమలపాకులు పూజాసమయంలోగాను, విడిగాను సమర్పించేవాడు భక్తులు. సాయిబాబా కిళ్లీలు వేసుకునేవారలు. కిళ్లీలను రాధాకృష్ణమాయి అనే మరో భక్తురాలు సాయికి సమర్పించేది. ఒక్కొక్కసారి సాయి కొన్ని కిళ్లీలను అక్కడున్న భక్తులకు సమర్పించేవారు. ఒకసారి హేమాడ్‌పంత్‌కు స్వప్నం వచ్చింది. ఆ స్వప్నంలో దంబోలీకి చెందిన స్వామి విమలానంద దర్శనం ఇచ్చారు. స్వామి విమలానంద హేమాడ్‌పంత్‌తో రేపు మధ్యాహ్నం 12 గంటల సమయానికి వంద తమలపాకులు వక్కలు పట్టుకుని రా అని ఆదేశించారు. స్వప్నం అయిపోయింది. హేమాడ్‌పంత్ స్వప్న వృత్తాంతాన్ని మరువలేదు. ఇలా స్వప్నాలతో మహనీయులు భక్తులకు సాక్షాత్కరిస్తారు.

ఆదేశాలను ఇస్తారు. అప్పుడు ఆదేశాలను ఆచరించటమే ఆ భక్తుడు చేయవలసిన కర్తవ్యం. హేమాడ్‌పంత్ భార్యను పిలిచి అడిగాడు ఇంట్లో వంద తమలపాకులు ఉన్నాయా? అని. ఆమె ఉన్నాయి అన్నది. అయితే ఆ వంద తమలపాకులను ఎంతో దూరంలో ఉన్న స్వామిని మలానందకు మధ్యాహ్నం 12 గంటలలోపు పంపటం అసాధ్యం. ఆలోచించాడు. మహనీయుల ఏకత్వం ఆయనకు తెలుసు.

వెంటనే ఆ తమలపాకులను షిరిడీలో నున్న సాయినాధునకు పంప నిశ్చయించు కున్నాడు. అయితే సాయినాధునకు పంపటమెలా? మేడమెట్లు ఎవరో ఎక్కుతున్నట్లు చప్పుడు అయింది. వచ్చినది అన్నాచించీనీకర్. అతడు షిరిడీ నుండే వచ్చాడు. కానీ వెంటనే షిరిడీ పోవటం లేదు చించీనీకర్. అయినా సలహా ఇచ్చాడు బాలకృష్ణ విశ్వనాథరేవ్ అనే మరో భక్తుడు. షిరిడీకి పోనున్నాడని, ఆకులను ఆయనతో పంపుమని. హేమాడ్‌పంత్ వంద తమలపాకులను చీవిదేవ్‌తో పంపాడు. రెండు రోజులు ఆలస్యంగా దేవ్ షిరిడీ చేరాడు. వెంటనే సాయికి సమర్పించాడు. సంతోషంగా ఆకులను సాయి స్వీకరించాడు. ఆకు ఎండిపోయాయి. కానీ భక్తి మాత్రం ఎండిపోలేదు. సాయికి అదే కావాలి. - ***యం.పి.సాయినాథ్***

కానుక

▮ జీలకర్రను దోరగా వేయించి మెత్తగా చూర్ణం చేసి రెండు గ్రాముల మోతాదుతో కొద్దిగా నెయ్యి కలిపి రోజూ రెండుసార్లు సేవిస్తే ప్రయోజనం చేకూరుతుంది.

▮ వామును బుగ్గనపెట్టుకుని నమిలి చప్పరిస్తూ రసాన్ని మింగితే గొంతులో నొప్పి గురగురశబ్దాలు తగ్గుతాయి.

▮ ఎండిన వేపపూతను తడిలేకుండా చూసి తేనెలో వేసి ఎండలో కొన్నాళ్ళుంచి గట్టిపడిన తర్వాత ప్రతిరోజూ ఉదయాన ఒక చెంచా చొప్పున తింటే కఫదోషం పోయి జీర్ణశక్తిని కలిగించడమే కాక ఆకలిని పుట్టిస్తుంది.

▮ తాళాలకు తుప్పుపట్టకుండా ఉండాలంటే వానిలో కొంచెం కొబ్బరినూనె వేస్తే మంచిది. ▮ మేకప్ బ్రష్‌లు మెత్తగా ఉండాలంటే తరుచు వాటిని హెయిర్ కండీషనర్‌తో కడగాలి.


▮ వారానికి రెండుసార్లు సాంబ్రాణి ధూపంవేస్తే దోమలు, కీటకాలు నశిస్తాయి.

▮ జాపత్రిని పాలలో బాగా అరగదీసి రాత్రి పడుకునేముందు ముఖం మీద నల్లనిమచ్చలు వున్నచోట రాయండి.

ఉదయాన్నే లేచి గోరువెచ్చని నీటితో ముఖం కడగండి. పదిరోజులు ఇలా చేస్తే ముఖంమీద మచ్చలు పోతాయి. ❐

కౌమారదశలో వ్యాధినిరోధకత

ఏడుకంటే తక్కువ వయసు ఉండే పిల్లలతో పోలిస్తే 7 నుండి 14ఏళ్ల పిల్లలు కాస్తంత ఎక్కువ వ్యాధి నిరోధకశక్తిని కలిగి ఉంటారు.



అందుకే ఈ వయసుకు వచ్చేసరికి అటోపిక్ డర్మటైటిస్ ఉన్న పిల్లలకు లక్షణాల్లో తీవ్రత ఒకింత తగ్గుతుంది. ఈ వయసుపిల్లల్లోనూ చర్మం పొడిబారు తుంది. అస్తమా అటాక్ వచ్చి శ్వాసతీసుకోవడం కష్టం కావచ్చు. రాత్రివేళ శ్వాససరిగా అందక సరైన నిద్ర ఉండదు. ముక్కు కారుతుంటుంది. ఈ సమస్యలతో పాటు కొందరిలో సైనసైటిస్ కూడా ఉండవచ్చు ఫలితంగా ఈ సీజన్‌లో వాళ్ళ జీవనశైలిలో నాణ్యత కొరవడుతుంది. అంటే తరచూ స్కూల్ ఎగ్గొటాల్సి రావడం చదువుపై సరిగా దృష్టి నిలపలేకపోవడం, క్లాస్‌లో వెనకబడటం జరగవచ్చు. ఇక కొందరు పిల్లల్లో తరచూ చర్మంపై హెర్పిస్ సింప్లెక్స్ వంటి వైరల్, స్టెఫాలోకోకల్ వంటి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు కనిపించవచ్చు. ❐

వార్తాఫలం

మేషం: దూర దేశ ప్రయాణాలు చేస్తారు. కొద్దిగా అనారోగ్యానికి అవకాశం. దేశాంతర వాసుల గోష్ఠి. బంధువులతో చర్చించి కీలక నిర్ణయాలను తీసుకుంటారు. కుటుంబ అనుబంధాలకు ప్రాధాన్యతనిస్తారు.

వృషభం: సౌఖ్యం, ప్రయత్న కార్యసిద్ధి, వృద్ధులను దర్శనం చేసుకుంటారు. మానసిక ఆందోళనలకు అవకాశం. రుణాలు చేస్తారు. చిక్కుబడిన ధనం చేతికంది వస్తుంది. బంధువుల నుండి శుభవార్తలను అందుకుంటారు.

మిథునం: ఉద్యోగ సౌఖ్యం, వృత్తియందు ధనలాభాలను పొందుతారు. సమావేశాలకుగాను ఆహ్వానాలు అందివస్తాయి. యోగా మెడిటేషన్ వంటివి అమితంగా ఆకర్షిస్తాయి. ఆరోగ్యపరంగా స్వల్పమైన ఒడిదుదుకులను ఎదుర్కొనే సూచన.

కర్కాటకం: గుమస్తాలతో వైరంకు అవకాశం. జాయింటు వ్యవహారాలు. సౌఖ్యం, ఉద్యోగప్రాప్తి. మీ ఆలోచనలలో స్వల్పమైన మార్పులు చోటు చేసుకుంటాయి. కొత్త వ్యక్తులు పరిచయమవుతారు.

సింహం: వృత్తి వ్యవహారాలందు సామాన్య ధనలాభాలను పొందుతారు. వాస్తవాలను పరిశీలించి వాటి ప్రాతిపదికగా నిర్ణయాలు తీసుకుంటారు. కొంగ్రొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. దైవ దర్శనం.

కన్య: బంధువుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ వుండడం మంచిది. వృత్తిలో సామాన్య ధనలాభాలను పొందుతారు. ఉన్నత పదవులకు అవకాశం. కీర్తి, ప్రమోషన్స్ పొందుతారు.

తుల: విదేశీ ప్రయాణాలు చేస్తారు. వృత్తియందు చికాకులకు అవకాశం. రుణ సంబంధమైన విషయాల నుండి ఊపిరి పీల్చుకోగలుగుతారు. ప్రతిష్ట పెరుగుతుంది.

వృశ్చికం: గృహమునందు రుణాలు, సమస్యలకు అవకాశం. అధిక శ్రమలకు అవకాశం. జీవిత భాగస్వామితో సంప్రదింపులు జరిపి ఒక కీలక నిర్ణయాన్ని తీసుకుంటారు.

ధనుస్సు: మిత్ర ద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం. మానసిక చంచలత్వం. దీర్ఘకాలిక ఆలోచనల కన్నా వెనువెంటనే తీసుకునే నిర్ణయాల వలన లాభపడతారు. కుటుంబ సభ్యులతో స్వల్పమైన వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి.

మకరం: ధన వ్యయం, అనుకున్నది సాధించలేకపోవుట. ద్రవ్యనాశనం. వ్యాపారంలో మీ ప్రతిభాపాటవాలను కనబరుస్తారు. వృత్తిలో వృద్ధి ఉంటుంది. కుటుంబంలో చికాకులకు అవకాశం.

కుంభం: వ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. విలాసములు, రుణాలు తీరుస్తారు. టెండర్స్, కాంట్రాక్టర్స్, వర్క్ ఆర్డర్స్ లాభదాయకంగా ఉంటాయి.

మీనం: వ్యాపారపరమైన ధనలాభాలను పొందుతారు. అయినా వ్యాపారంలో లాభాలు కనబడతాయి. ముఖ్యంగా బ్యాంకింగ్ వ్యవహారాలు ప్రాధాన్యతను సంతరించుకుంటాయి.

- ***పాలకుర్తి సంతోష శర్మ,*** విజయపురి కాలనీ, హైదరాబాద్



మెగాస్టార్ 151వ చిత్రం పూజా కార్యక్రమాలు



కొణిదెల ప్రొడక్షన్స్ సంస్థ కార్యాలయంలో పూజా కార్యక్రమాలతో మెగాస్టార్ చిరంజీవి 151వ చిత్రం గ్రాండ్‌గా ప్రారంభమైంది. స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా ఈచిత్రాన్నితెరకెక్కిస్తున్నారు.. ఈచిత్రాన్ని కొణదెల ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రామ్‌చరణ్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఆగస్టు22న మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్స వాన్నిపురస్కరించుకుని ఈసినిమా టైటిల్‌తోపాటు , మోషన్‌పోస్టర్‌ను విడుదల చేయాలని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారు.. ఈ పూజా కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, సురేఖ, అల్లు అరవింద్, పరుచూరి బ్రదర్స్, డాక్టర్ కె. వెంకటేశ్వరరావు తదితరులతోపాటు చిత్ర నిర్మాత రామ్‌చరణ్, దర్శకుడు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేడుకతో కోలీవుడ్ లోకి ఎంట్రీ

సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం చేస్తున్న 'స్పైడర్' చిత్రం తెలుగతోపాటు తమిళంలో కూడ ఒకేసారి రిలీజ్‌కానున్న సంగతి తెలిసిందే..తమిళ మార్కెట్ లోకి తన పరిధిని విస్తరిం చాలని భావిస్తున్నారు.. అందుకే అక్కడ కూడ భారీ ఎత్తున విడుదల ప్లాన్ చేశారు.. అంతేకాక తమిళంలో నేరుగా విడుదలకానున్న మహేష్ మొదటి చిత్రం కావటంతో ఇదే ఆయనకు కోలీవుడ్‌లోకి అధికారిక ప్రవేశం కానుంది. దీంతో అక్కడ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తున్న నిర్మాతలు మహేష్ ఎంట్రీ కోసం గ్రాండ్‌గా లాంచింగ్ వేడుకను సిద్ధం చేశారు.. ఈవేడుక సెప్టెంబర్ 9న చెన్నైలో జరగనుంది.. తమిళపరిశ్రమలోకి మహేష్ ఎంట్రీ జరగనుంది. మురుగదాస్ ఈచిత్రాన్ని డైరెక్టు చేస్తుండటం, హారీశ్ జైరాజ్‌మ్యూజిక్ ఇవ్వటం, ఎస్‌జె.సూర్య , భరత్‌వంటి తమిళనటులు నటించటంతో ఈసినిమాపట్ల అక్కడి ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి. సెప్టెంబర్ 27న రిలీజ్ చేయనున్నారు.

సాయిధరమ్‌తేజ్ కొత్త చిత్రం



సాయిధరమ్ తేజ్, ఎ.కరుణాకరన్ కాంబినేషన్‌లో కెఎస్ రామారావు భారీ చిత్రం ప్రారంభంమైంది.. సుప్రీం హీరోసాయిధరమ్‌తేజ్ హీరోగా ఎ. కరుణాకర్ దర్శకత్వంలో హిట్ చిత్రాల నిర్మా ణ సంస్థ క్రియేటివ్ కమర్షియల్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కెఎస్ రామారావు ప్రొడక్షన్ నెం: 45గా నిర్మిస్తున్న భారీ చిత్రం పూజా కార్యక్రమాలు ఆగస్టు 16న హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో జరిగాయి.. అనంతరం విలేకరులతో మాట్లాడారు.. కె.ఎస్.రామారావు మాట్లాడుతూ, మా క్రియేటివ్ కమర్షియల్స్ బేనర్‌లో ఇది 45 చిత్రం అన్నారు.. ఇవాళ పూజా కార్యక్రమాలతో ప్రారంభమైందని, విజయదశమి రోజున ఈచిత్రం షూటింగ్ పారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ఇవాళ మా సినిమా కార్యక్రమాలు మొదలయ్యా యని అన్నారు.. మా డైరెక్టర్‌గారు మ్యూజిక్ సిట్టింగ్స్‌లో ఉన్నారన్నారు.. సాయిధరమ్ తేజ్‌తో సినిమా చేయటం అంటేమా కుటుంబంలోని ఒక యంగ్‌స్టర్‌తో చేస్తున్న ఫీలింగ్ ఉందన్నారు.. ఈసినిమా ప్రారంభానికి సాయిధరమ్‌తేజ్ ఎంతగానో కృషిచేశారన్నారు.. మా బేనర్‌లో ఈసినిమా మరోహిట్ అవుతుం దన్న నమ్మకం ఉందన్నారు. దర్శకుడు ఎ.కరుణాకర్ మాట్లాడుతూ, తేజుతో సినిమా చేస్తున్నందుకు చాలా ఎక్సైటెడ్‌గా



మెగా హీరోతో జోడీ

మలయాళంలో 'ప్రేమమ్' సినిమాతో బాక్సాఫీస్ హీరోయిన్‌గా పేరుతెచ్చుకున్న భామ అనుపమ పరమేశ్వరన్ ఇప్పటి వరకు ఈ భామ నటించిన అన్నిసినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాల్ని అందుకున్నాయి.. ముఖ్యంగా 'అఆ ' సినిమాలో చేసింది సైడ్ హీరో యిన్‌గా అయినా తనపాత్రకు న్యాయంచేసి అందరినీ ఆకట్టు కుంది.. ఇక తెలుగు ప్రేమమ్‌లో అలాగే శతమానం భవతి సినిమాతో హీరోలకు అదృష్టలక్ష్మి గా మారిపోయింది.అయితే ఇపుడు ఈ అదృష్టలక్ష్మి మెగా హీరోకి జోడికట్టే ఛాన్స్ కొట్టేసింది.. సాయిధరమ్‌తేజ్ హీరోగా తెరకెక్కుతున్న లవ్‌స్టోరీలో సాయితో కలిసి రొమాన్స్ చేయటానికి సిద్ధమపోయింది.. ఈక్రేజీ కాంబినేషన్‌ను ప్రముఖ దర్శకుడు కరుణాకరన్ డైరెక్టుచేయ బోతున్నారు.. లవ్‌స్టోరీస్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న కరుణాకరన్ సాయిని లవర్‌బాయ్‌గా చూపించబో తున్నారు.. చాలా రోజుల నుంచి కరుణాకరన్‌కి సరైన హిట్ లేదు.. ఇక సాయి ధరమ్‌తేజ్‌తో కూడ మంచి బాక్సాఈస్ హిట్ కోసం ఎదురుచూ స్తున్నారు..



'సవ్యసాచి'గా నాగచైతన్య

డైరెక్టర్లలో చందు మొండేటి స్టయిల్ కొంచెం డిఫరెంట్‌గా ఉంటుంది.తాజాగా కొత్త కథను తయారుచేసితన రెండోసినిమా హీరోతోనే మూడో సినిమాని కూడ డైరెక్టుచేస్తున్నారు.. నాగచైతన్య హీరోగా చందు ఒక కొత్త కాన్సెప్ట్‌తో టైటిల్ కూడ కొత్తగా ఉండేలా సవ్యసాచి అని పేరు పెట్టారు.. బుధవారం పూజాకార్యక్రమాలతో అఫీషియల్‌గా సెట్స్ మీదకి వెళ్లింది.. సినిమా ఓపెఇంగ్‌తో పాటే ఫస్ట్‌లుక్‌ని కూడ విడుదలచేశారు. ఆ ఫస్ట్‌లుక్‌లో చైతు ఉన్నాడుచూడండి.. సవ్యసాచి టైటిల్‌కి తగ్గట్టే ఫస్ట్‌లుక్ ఉంది.. నాగచైతన్య వెనుకగా తనరెండుచేతుల్లోనూ చోరో బాణాన్ని పట్టుకున్నట్టు ఫస్ట్‌లుక్‌ని డిజైన్‌చేశారు.. ఈ సవ్యసాచి ఒక డిఫరెంట్‌కథతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసు ందని ఈ టైటిల్ లోగోని బట్టి అర్థమవుతుందని అంటున్నారు . చిత్రంలో హీరోయిన్ ఫైనల్ కావాల్సి ఉంది.



న్యూ ఫొటోలుక్ -ప్రజ్ఞాజైస్వాల్

'నెపోలియన్' ట్రైలర్ విడుదల

ఆచార్య క్రియేషన్స్ , ఆనంద్ రవి కాన్సెప్ట్ బ్యానర్స్‌పై రూపొందుతున్నచిత్రం 'నెపోలియన్' . ఆనంద్ రవి దర్శకుడు. భోగేంద్ర గుప్త మండుపల్లి నిర్మాత.. ఈసినిమా ట్రైలర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు.. కెవెల్ దామోదర్ ప్రసాద్, హీరో సందీప్‌కిషన్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. కార్యక్రమంలో నటీనటులు చక్కగా ఫెర్ఫామ్ చేసినట్టు కనపడిందన్నారు. ఆనంద్ రవి చాలా పరిణితితో సినిమాచేసినట్టు తెలుస్తోందన్నారు.. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని అని అన్నారు. సందీప్‌కిషన్ మాట్లాడు ప్రతినిధి సినిమా తానుచేయాల్సింది అని కానీ కుదరలేదని



నిర్మాత భోగేంద్ర గుప్తాకు చెందిన ట్రిపుల్ ఎస్ అనే ఎన్‌జిఒ సంస్థ అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టు వరప్రసాద్‌కు రూ.25 వేల చెక్కును అందజేశారు. ఈచెక్‌ను సీనియర్‌పాత్రికేయులు బిఎ రాజు, పసుపులేటి రామారావు అందుకున్నారు. కెవెల్ దామోదర్‌ప్రసాద్ మాట్లాడుతూ, సినిమా గురించి చెప్పాలంటే టెక్నికల్‌గా మంచి సినిమా అన్నారు. తెలిపారు. తదుపరి మూవీ అయినా చేయాలనుకుంటున్నట్టు తెలిపారు.. రవన్న సినిమా కథలన్నీబాగుంటాయని అన్నారు.. కార్యక్రమంలో నిర్మాత భోగేంద్ర గుప్తా మదుపల్లి, ఆనంద్ రవి, లక్ష్మీభూపాల్, కోమలి, మ్యూజిక్ డైరెక్టర్ సిద్ధార్థ సదాశివుని తదితరులు మాట్లాడారు. ఆనంద్‌రవి, కోమలి, రవివర్మ, కేదార్ శంకర్, మధుమణి, అల్లు రమేష్ ప్రధాన తారాగణం.

వచ్చేనెల్లో వస్తున్న 'మేడమీద అబ్బాయి'



వినోదాత్మక చిత్రాల కథానాయకుడు అల్లరి నరేష్ నటిస్తున్న తాజా చిత్రం మేడమీద అబ్బాయి.. జాహ్నవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీమతి నీలిమ సమర్పణలో బొప్పన చంద్రశేఖర్ నిర్మిస్తు న్నారు.. నిఖిల విమల్ కథానాయక.. జి.ప్రజిత్ దర్శకత్వం వహిస్తున్నారు.. చిత్రీకరణను పూర్తిచేసుకున్న ఈచిత్రం నిర్మాణానంతం పనులు తదిదశకుచేరుకున్నాయి.. కాగా ఈచిత్రంలోని పాటలను అతి త్వరలో విడుదల చేసి సెప్టెంబర్ మొదటి వారంలోచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈసంద ర్భంగా నిర్మాత మాట్లాడుతూ, కొత్తదనంతో కూడిన కథతో చేస్తున్న విభిన్నచిత్రమిదని అన్నారు.. నరేష్ కెరీర్‌లో మరో మైలురాయిలా ఈచిత్రం నిలిచిపోతుందని అన్నారు.. గమ్యం , శంభోశివ శంభో తర్వాత ఈ తరహా సున్నితమైన కథతో నరేష్ చేస్తున్నచి త్రమిదని అన్నారు. రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో స్క్రీన్‌ప్లే హైలెట్‌గా ఉంటుందన్నారు.. సహజమైన అంశాలతో థ్రిల్లింగ్‌గా ఉంటూనే నరేష్ శైలి వినోదంగా ఉంటుందన్నారు.. సెప్టెంబర్ మొదటి వారంలో ప్రేక్షకుల ముందుకు ఈచిత్రాన్ని తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.అవసరాల శ్రీనివాస్, జయప్రకాష్, తులసి, సుధ,సత్యం, రాజేష్, మధునందన్, జబర్దస్త్ ఆది, పద్మ జయంతి, రవిప్రకాష్, వెన్నెల రామారావు తదితరులు నటిస్తున్నారు.

అమ్మకాల ఒత్తిడి ఉన్నా ఈస్టాక్స్ పనితీరు భేష్!

ముంబయి,ఆగస్టు 16: మార్కెట్లలో అమ్మకాల ఒత్తిళ్ల కారణంగా నిఫ్టీ పదివేల మార్కు నుంచి దిగజారింది. గతవారంలో నిఫ్టీ 3.5 శాతం క్షీణించి 9710పాయింట్లస్థాయికి దిగిపోయింది. సెన్సెక్స్ సైతం 3.44శాతం పతనంతో 32,325 నుంచి 31,213కిచేరు కుంది. సాంకేతికంగా మార్కెట్లలో సెంటిమెంట్ బలహీనంగా ఉందని మరింత దిగువకు చేరే అవకాశాలు కనిసిస్తున్నాయని ప్రభుదాస్ లీలాధర్ వంటి సంస్థలు అంచనా వేస్తున్నాయి. రాను న్న రోజుల్లో మార్కెట్లుమరింత క్షీణించే అవకాశం ఉన్నా ఒక వేళ రికవరీ అయినా ఈ 15స్టాక్స్ మాత్రం మంచి లాభాలు పంచుతా యని, రెండు, మూడువారాలకోసం ఈ స్టాక్స్ పొజిషన్ తీసు కోవచ్చని బ్రోకరేజి సంస్థలు అంచనావేస్తున్నాయి. ఆనంద్ రాఠీ ఫైనాన్షియల్‌సర్వీసెస్ బాటా ఇండియాను సిఫారసుచేస్తోంది. ధర రూ.675గా ఉంటే స్టాప్‌లాస్ రూ.600అని పేర్కొంది. పలు నెలల ప్రతికూలతనల జోన్ నుంచి ఈ స్టాక్ బయటపడింది. ఎగువ ప్రాంత ఛానల్‌కు వస్తోందని, బొలింగర్‌బ్యాండ్‌ను ఈ స్టాక్ త్వరలోనే బ్రేక్‌చేస్తుందని అంచనావేసింది. విఐపి ఇండస్ట్రీస్ ధరలు 220గా ఉంటే స్టాప్‌లాస్ రూ.175గా ఉంది. అమ్మకాల సిఫారసులనుంచి ఇటీవలే కొనుగోళ్ల సిఫారసులకు వచ్చింది. ఇక ప్రభుదాస్ లీలాధర్ సిఫారసుచేస్తున్న సంస్థల్లో బజాజ్‌ఫైనాన్స్ ఒకటి. రూ.1850ధరవద్ద కొనుగోలుచేస్తే స్టాప్‌లాస్ రూ.1580గా ఉంటుందని చెపుతోంది. రానున్నరోజుల్లో మరింత రికవరీ ఉంటుందని బ్రోకరేజి సంస్థ అంచనావేస్తోంది. క్వాలిటీ సంస్థ షేర్లు రూ.155టార్గెట్ అయితే స్టాప్‌లాస్ రూ.130గా ఉంది. రూ.152 స్థాయినుంచి సవరణలు తీసుకున్న ఈస్టాక్స్ రూ.135 సమీపం లో పునరేకీకరణ అవుతోంది. అక్కడ మరింతగా పటిష్టం కావడం తో ఎగువప్రాంతానికి రికవరీ వచ్చే అవకాశం ఉందని చెపుతోంది. బిపిసిఎల్ టార్గెట్ రూ.530 అయితే స్టాప్‌లాస్ రూ.465గా ఉంది. ఈస్టాక్స్ కొంత కరెక్షన్ తీసుకున్న తర్వాతరూ.471వరకూ తగ్గి తర్వాత బుల్లిష్‌గా మారింది. ఈస్టాక్స్ క్రమేపీ బౌన్స్‌బ్యాక్ అవుతుందని అంచనా. ఇక ఏంజెల్‌బ్రోకింగ్ సంస్థ అయితే టాటాకమ్యూనికేషన్స్‌ను సిఫారసుచేస్తోంది. టార్గెట్ రూ.632 అయితే స్టాప్‌లాస్ రూ.570వరకూ ఉంటుంది. రెండునెలల వ్యవధిలోనే 20శాతానికిపైగా ధరలు కోల్పోయింది. పలుపర్యాయాలు చారిత్రాత్మక మద్దతుస్థాయి రూ.580-585కు చేరింది. సమీపభవిష్యత్తులో మరింత పెరుగుతుందని అంచనా. ఎస్ఎంసి ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్‌అడ్వయిజర్స్ సంస్థ హెక్సావేర్‌ను రూ.290వద్ద కొనుగోలు చేసుకోవచ్చని చెపుతోంది. స్టాప్‌లాస్ రూ.230వరకూ ఉంటుంది. 235-265స్థాయిలలోనే గతమూడు నెలలుగా ఈ స్టాక్ ట్రేడ్ అవుతోంది. ఎగువ ప్రాంత బ్రేక్ ఔట్ కావడంతో కొంత మెరుగుపడే అవకాశం ఉంది.ఎండ్యూరెన్స్ టెక్నాలజీస్ లక్ష్యం రూ.1090 అయితే స్టాప్ లాస్ 880వద్దకు ఉంటుందని అంచనావేసింది.ఇక జూబిలియంట్ ఫుడ్ లక్ష్యం ధర రూ.1430 అయితే స్టాప్‌లాస్ రూ.1150గాఉంది. రూ.900 నుంచి రూ.1300వరకూ స్మార్ట్‌గా ట్రేడింగ్ జరిగింది రూ.1250-1300మధ్యలోనే ట్రేడ్ అవుతుంది. ఇక హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్‌పరంగాచూస్తే బయోకాన్ రూ.375 వద్ద కొనుగోలుచేస్తే స్టాప్‌లాస్ రూ.316 వరకూ ఉండొచ్చని అంచనావేసింది. గత పెరుగుదలనుంచి ఖచ్చితంగా 80 శాతం దిగివచ్చిన స్టాక్ రూ.329వద్ద మద్దతుతీసుకుంది. ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్ ధరలు రూ.455గా ఉంటే స్టాప్‌లాస్ రూ.381వరకూ ఉండొచ్చు. ఈ ఆయిల్‌మార్కెటింగ్ కంపెనీ గడచిన రెండువారాలుగా శరవేగంతోముందుకు వస్తోంది. స్వల్పకాలిక దిగువలైన్‌ను తాకడంతో రికవరీ అవుతుందని అంచనా. ఆద్యట్రేడింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఇన్ఫోసిస్ షేర్లను రూ.1040 వద్ద కొనుగోలు లక్ష్యం అయితే స్టాప్‌లాస్ రూ.965 వరకూ ఉంటుందని అంచనావేసింది. 50రోజుల కదలికసగటువద్ద పటిష్టంగా మద్దతు ఉంది. గత శుక్రవారం 20రోజుల కదలికల సగటుకు ఎగువన ముగిసింది. సానుకూలమేనని చెప్పాలి. ఇదే సంస్థ క్రాంప్టన్ అండ్‌గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ రూ.245గా చెపుతున్నారు. స్టాప్‌లాస్ రూ.217 ఉంటుందని అంచనావేసింది. ఇక ఛాయిస్ బ్రోకింగ్స అయితే బజాజ్ ఫిన్‌సర్వ్‌ను రూ.5353 వద్ద కొనుగోలు చేస్తే స్టాప్‌లాస్ రూ.4850 వద్ద ఉంటుందని అంచనా వేసింది. ఇక టాటాగ్లోబల్ బేవరేజెస్ మద్దతు ధర రూ.178-185 వరకూ ఉంటుంది. స్టాప్‌లాస్ రూ.150వద్ద ఉండవచ్చని అంచనా వేసింది. వందరోజుల కదలిక సగటుదగ్గర కంపెనీస్టాక్ మద్దతు తీసుకుంటున్నట్లు బ్రోకింగ్ సంస్థలు పేర్కొంటున్నాయి.



రిలయన్స్ జ్యూయెల్స్‌వార్షికోత్సవ ఆఫర్లు

ముంబయి, ఆగస్టు 16: విశిష్టడిజైన్లను అందిస్తున్న రిలయన్స్‌జ్యూయెల్స్ ప్రతి సందర్భంలోనూ ప్రత్యేకడిజైన్లను అందిస్తోంది. రిలయన్స్ బ్రాండ్ పదవ వార్షికోత్సవం పురస్కరించుకొని కొనుగోలుదారులకు రిలయన్స్‌జ్యూయెల్స్ తాజాగా రూ.10 వేలకే దేశవ్యాప్తంగా పెండెంట్, చెవిరింగులు ప్రత్యేకించి డైమండ్‌సెట్లను అందిస్తోంది. వార్షికోత్సవ ఆఫర్‌కింద బంగారు ఆభరణాల తయారీ చార్జీలపై 50శాతం తగ్గింపు, వజ్రాభరణాల తయారీ ఛార్జీలపై 100శాతం తగ్గింపు పొందవచ్చని ప్రకటించింది.



సంస్థ సిఇఒ సునీల్‌నాయక్ మాట్లాడుతూ ఎస్‌బిఐ క్రెడిట్ డెబిట్‌కార్డులపై ఐదుశాతం క్యాష్‌బ్యాక్ వర్తిస్తుందని, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ ఆఫర్ అందిస్తున్నట్లు వెల్లడించారు. కస్టమర్లకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు ముంబైలోని మాతుంగ, బెంగళూరు కమ్మన్‌హళ్లిలలోని ట్రెండ్స్ షోరూంలలో షాప్‌ఇన్ షాప్ రిలయన్స్ జ్యూయెల్ కియోస్క్‌ను ప్రారంభించినట్లు నాయక్ వివరించారు. పదేళ్లలో గణనీయమైన వృద్ధిని సాధించినట్లు వివరించారు.

లాభాలు / నష్టాలు
రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
ఐటిసి	279.30	3.01
భెల్	129,85	2.69
మదర్‌సన్‌సుమి	332.40	2.59
టెక్‌మహీంద్ర	418.15	4.42
జెట్‌ఎయిర్‌వేస్	586.75	3.76
టాటామోటార్స్	389.05	3.57
నాట్కోఫార్మా	765.70	3.57
అపోలోటైర్స్	272.35	3.56
ప్రెస్టీజ్	267.45	3.36
డిసిబిబ్యాంకు	185.30	2.21
ఇండిగో	1310.75	2.39

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

బయోకాన్	328.80	-5.86
గెయిల్‌ఇండియా	370.25	-0.47
ఒఎన్‌జిసి	161.00	-0.46
ఎల్‌అండ్‌టి	1141.05	-0.43
గ్రాసిమ్	1104.30	-0.41
హావెల్స్	465.40	-2.20
ఇన్ఫోసిస్	976.80	-0.27
గ్లెన్‌మార్క్	621.55	-1.39
ఎస్‌బ్యాంకు	1761.45	-0.99
ఏసియన్‌పెయింట్స్	1143.20	-0.94
అరబిందోఫార్మా	714.20	-0.13

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870
(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్డ్	(Dressed)	91
విత్ స్కిన్	(with skin)	127
స్కిన్‌లెస్	(Skinless)	150

గుడ్ల ధరలు

Ph:040-23234068
నెక్ రేట్లు (17 - 8 - 2017) NECC RATES
వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	351	Hyderabad
(రిటైల్ ధర రూ.4.10		(Retail Price Rs.4.10)
విజయవాడ	357	Vijayawada
గోదావరి	357	Godavari
విశాఖపట్నం	360	Visakha
వరంగల్	353	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	396	Mumbai
న్యూఢిల్లీ	370	New Delhi
కోల్‌కతా	390	Kolkata
బెంగళూరు	375	Bangalore
నమక్కల్	384	Namakkal

బులియన్ ధరలు

	16 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29550	29010
22 క్యారెట్లు (10గ్రా)99.5	27670	27130
వెండి .999 (కేజి)	42236	41072
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29540	28980
22 క్యారెట్లు (10గ్రా)99.5	27660	27100
వెండి .999 (కేజి)	42229	41061
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29590	29000
22 క్యారెట్లు	27710	27120
వెండి బార్ (కేజి)	42277	41085
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29560	29030
22 క్యారెట్లు (10గ్రా)	27680	27150
వెండి (కేజి)	42252	41083
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29590	29000
22 క్యారెట్లు (10గ్రా)99.5	27710	27120
వెండి .999 (కేజి)	42238	41072
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29710	29000
22 క్యారెట్లు	27830	27120
వెండి బార్ (కేజి)	42428	41072

సింగిల్‌బెడ్‌రూం అపార్టుమెంట్లకే ఏడునగరాల్లో భారీ డిమాండ్!

హౌసింగ్ డాట్‌కామ్ సర్వే

హైదరాబాద్, ఆగస్టు 16: నిర్మాణరంగంపరంగా దేశంలోని ఐటిహబ్‌లలో అసంపూర్తిగా ఉన్నప్పటికీ సింగిల్‌బెడ్‌రూం అపార్టుమెంట్లకు భారీ డిమాండ్ ఉన్నట్లు హౌసింగ్ డాట్‌కామ్ విశ్లేషించింది. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, పుణె వంటి నగరాల్లో అద్దె ఇళ్లకు భారీ డిమాండ్‌ఉందని వెల్లడించింది. ఎలారా టెక్నాలజీస్ భాగంగా ఉన్న హౌసింగ్ డాట్‌కామ్ ప్రాప్‌టైగర్ డాట్‌కామ్, మకాన్‌డాట్‌కామ్‌లు సంయుక్తంగా ఈ అద్దె ఇళ్ల తీరుతెన్నులను విశ్లేషించాయి. దేశంలోని ఏడునగరాల్లో ప్రస్తుతం అద్దె ఇళ్లకు ఉన్న డిమాండ్‌పై అధ్యయనంచేసాయి. ముంబై, గురుగ్రామ్, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, పుణె నగరాల్లో ఈ సర్వే నిర్వహించాయి. మొత్తం 57శాతం మంది సింగిల్‌బెడ్‌రూం అపార్టుమెంట్లను ఎక్కువ అద్దకు కోరుకుంటున్నారు. ఎక్కువగా ముంబై, గురుగ్రామ్, బెంగళూరు, పుణెనగరాల్లో ఈ ఒరవడి కనిపించింది. 40శాతం ఇళ్లల్లో ఉండేవారికి చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్‌లలో టూబెడ్‌రూం అపార్టుమెంట్లు కోరుతున్నారు. ఎక్కువశాతం అంటే 61శాతంమంది అపార్టుమెంట్ నుంచి స్వతంత్రంగా ఉన్న ఇంటిని తీసుకోవాలని భావిస్తున్నారు. గుర్‌గావ్, బెంగళూరు నగరాల్లో 30శాతం, 26శాతం మంది వీటికి ప్రాధాన్యతనిస్తున్నారు. కోల్‌కతాలో 25శాతం మంది నివాసితులు స్వతంత్రఇంటిని అద్దెకు తీసుకునేందుకు ప్రాధా



న్యతనిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాల్లో 85శాతం మంది అద్దెకుంటే కుటుంబాలు అసంపూర్తిగా ఉన్నప్పటికీ తీసుకుంటున్నారు. గురుగావ్‌లో 44 శాతం, ముంబైలో 27శాతం, పుణెలో 13శాతం మంది పూర్తి హంగులతో ఉన్నవాటికి ప్రాధాన్యతనిస్తున్నారు. ఇక 38శాతం మంది గురుగావ్, బెంగళూరు, కోల్‌కతా, హైదరాబాద్, పూణె నగరాల్లో రెండేళ్ల నిర్మాణ అవధిని దాటని ఇళ్లలోనే నివసిస్తున్నారు. 30శాతం మంది చెన్నైలో అద్దెఇళ్లకే ప్రాధాన్యతనిస్తున్నారు. ఐదు నుంచి పదేళ్లలోపు నిర్మాణం జరిగిన ఇళ్లనే ఎక్కువ కోరుతున్నారు. ఎక్కువశాతం థానే వెస్ట్, అంధేరి వెస్ట్, ఎయిరోలి, అంధేరి వెస్ట్,గోరేగావ్ వెస్ట్‌లలో నివసిస్తున్నారు. గురుగావ్‌లోని సెక్టార్ 24,43,47,48,49లలో ఎక్కువ మంది నివసించేందుకు ఇష్టపడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అయితే కూకట్‌పల్లి, మియాపూర్, బంజారాహిల్స్, కొండాపూర్, మణికొండ ప్రాంతాల్లోనే ఇష్టపడుతున్నారు. 44శాతానికిపైగా ప్రజలు రూ.10వేలలోపుఅద్దెకుఉంటున్నారు. చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్‌లలో ఈపరిస్థితిఉంది. గురుగావ్, బెంగళూరు, పుణెలలో 42శాతం మంది రూ.10వేలనుంచి రూ.20వేల అద్దెల్లో నివసిస్తున్నారు. మొత్తంమీద నిర్మాణం జరిగిన ఇళ్లలోకంటే అద్దెకు తీసుకుని నివసించేందుకే ఎక్కువమంది ఇష్టపడుతున్నట్లు హౌసింగ్‌డాట్‌కామ్ సర్వేలో తేలింది.

పదివేలమందికిపైగా ఎస్‌బిఐ పునర్నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 16: అనుబంధ బ్యాంకులు, భారతీయ మహిళా బ్యాంకును విలీనం చేసుకున్నత ర్వాత భారతీయ స్టేట్‌బ్యాంకు తన సిబ్బదిని 6622 మందిని తగ్గించింది. ప్రపంచంలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటిగా ఎస్‌బిఐనిలిచిన తర్వాత శాఖల నెట్‌వర్క్ కూడా 24వేలకు పెరిగాయి. నిర్వహణ వ్యయం తగ్గించేందుకు సిబ్బందిని తగ్గించి కొందరికి విఆర్‌ఎస్ ఆఫర్‌ఇచ్చిన బ్యాంకు తాజాగా 10,600 మంది సిబ్బందిని తమతమ పరిపాలనా కార్యాలయాలు,శాఖలనుంచి తప్పించి ఇతర బాధ్యతలు అప్పగిస్తున్నట్లు వెల్లడించింది. 37 కోట్ల సంపద కలిగిన బ్యాంకుగా రూపాంతరం చెందిన ఎస్‌బిఐ ఇకపై నిర్దిష్ట వ్యవధిలో సిబ్బంది తగ్గుతారని, రెండేళ్ల వ్యవధి పడుతుందని అన్నారు. ఎస్‌బిఐ ఎండి రజనీష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగులకు బాధ్యతలు మార్చడంవల్లనైతేనేమి, విలీనం తర్వాత వెంటనే అయితేనేమి కొందరు సిబ్బందిని తగ్గించామని, అయితే ఎలాంటి లేఆఫ్‌లు ఉండవని ఆయన ధీమా వ్యక్తంచేసారు. ఇప్పటివరకూ తాము విఆర్‌ఎస్ ఆఫర్ చేసామని, సహజంగానే కొందరు బ్యాంకుల నుంచి నిష్క్రమించారని వీరందరిని తిరిగి భర్తీచేసినట్లు వివరించారు. డిజిటల్‌కార్యాచరణల వల్ల మానవవనరులను సైతం తగ్గించామని అన్నారు. 2వేల మంది ఉద్యోగులను తిరిగి నియమించామని, మొత్తం శాఖల్లో



8616 మంది ఉద్యోగులకు తిరిగి పునః బాధ్యతలు అప్పగించింది. వీరిలో 30శాతం మందికి అమ్మకాల బాధ్యతలు అప్పగిస్తారు. 122 పాలనా కార్యాలయాల్లో ఎస్‌బిఐ 594 శాఖలను విలీనం చేసుకుంది. దీనివల్లనే సాలీనా 1160 కోట్లు పొదుపు అవుతుందన్నారు. అంతేకాకుండా నిర్వహణ వ్యయాన్ని కూడా ఎస్‌బిఐ తగ్గించ గలుగుతున్నదన్నారు. సెప్టెంబరు చివరినాటికి శాఖల విలీనం పూర్తవుతుందన్నారు. విఆర్‌ఎస్‌ద్వారా సిబ్బంది 3569 మందికి 473.4కోట్లు చెల్లించింది. దీనివల్ల కూడా సాలీనా రూ.400 కోట్లు పొదుపు చేయగలుగుతామన్నారు. సిబ్బంది ఖర్చులను 13.3శాతం తొలిత్రైమాసికంలోనే తగ్గించింది. గత ఏడాది నాలుగో త్రైమాసికంతో పోలిస్తే సిబ్బందిఖర్చులు భారీగా తగ్గాయి. ఐదు అసోసియేట్ బ్యాంకులు భారతీయ స్టేట్‌బ్యాంకులో విలీనం అయిన సంగతి తెలిసిందే. వీటితోపాటే భారతీయ మహిళా బ్యాంకును కూడా ఎస్‌బిఐ విలీనం చేసుకుంది. బ్యాంకు తన సంఘటిత తొలిత్రైమాసిక పలితాలు ప్రకటించింది. తొలిత్రైమాసికంలోనే నికరలాభం 3105.35 కోట్లుగా ఉంది. పూర్తికాలపు రిటైర్‌మెంట్లు ఈ ఏడాది 15,460 మందికిపైగా ఉండవచ్చని ఎస్‌బిఐ అంచనా వేసింది.

బాష్ నుంచి కొత్త పవర్‌టూల్స్

బెంగళూరు, ఆగస్టు 16: నిర్మాణరంగం, ఉడ్ వర్కింగ్, మెటల్ రంగ పరిశ్రమలకు అవసరమైన పవర్‌టూల్స్‌ను బాష్ పవర్‌టూల్స్ ఇండియా బాష్ బ్రాండ్‌కు చెందిన హైప్రెషర్ వాషర్స్‌ను మార్కెట్‌కు తెచ్చింది. యూనివర్సల్ ఆక్వాటెక్ 135, అడ్వాన్స్‌డ్ ఆక్వాటక్ 150, అడ్వాన్స్‌డ్ ఆక్వాటెక్ 160 హైప్రెషర్ వాషర్స్ వీటిలో ఉన్నాయి. సంస్థ రీజనల్ సేల్స్ డైరెక్టర్ బిజినెస్ హెడ్ పణీష్ పికె మాట్లాడుతూ సులువుగా మెటల్ రంగం, నిర్మాణరంగంలో పనులు పూర్తి చేసుకునేందుకు ఈ కొత్త ఉత్పత్తులు సాంకేతికతలు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. 350 లీటర్ల నుంచి 410 లీటర్ల దాకా నీటిప్రవాహనరేటు పరంగా అలాగే 120బార్ నుంచి 135బార్‌దాకా గరిష్ట పీడనాలతో ఈహైప్రెషర్ వాషర్స్ ఒకదానికొకటి భిన్నంగా ఉంటూ వివిధ అవసరాలకు తగిన పవర్‌ను అందిస్తాయన్నారు. వివిధ క్లీనింగ్ అవసరాలకు తగినశక్తిని అందిస్తుందని అన్నారు. హైప్రెషర్ పెన్సిల్‌జెట్, రోటరీ నాజిల్, 90డిగ్రీ నాజిల్‌లతో కూడిన రీడిజైన్డ్ ట్రిఇన్‌వన్ స్ప్రేజెట్ సిస్టమ్ హైప్రెషర్ డిటర్జంట్ నాజిల్‌తో ఏకకాలంలో పనులు పూర్తి చేసుకోవచ్చని అన్నారు.

245కేసుల్లో చివరిదశకు సెబి దర్యాప్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 16: మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి ఇప్పటివరకూ 245కేసుల్లో 84శాతం విచారణలు పూర్తి చేసింది. ఆదాయపుపన్నుశాఖ నుంచి అందిన గణాంకాలపై దృష్టిపెట్టిన సెబి ఈమేరకు విచారణనిర్వహించింది. మార్కెట్లలో అవకతవకలకు పాల్పడటం, ధరల రిగ్గింగ్, ఇన్‌సైడర్‌ట్రేడింగ్, టేకోవర్లో ఉల్లంగనలు వంటివి ఎక్కువ ఉన్నాయి. 2016-17లో 245 కొత్తకేసులను సెబి దర్యాప్తునకు స్వీకరించింది. అంతకుముందు ఏడాది 133 కేసులతో పోలిస్తే రెట్టింపు అయినట్లు అంచనా.155 కేసుల్లో విచారణ పూర్తి చేసింది. గత ఏడాది 123కేసుల్లో విచారణలు జరిగాయి. గత ఏడాది 245 కేసుల్లో మొత్తం 185కేసులు అంటే 76శాతం కేసులు దర్యాప్తునకు బదలాయించారు.ఇన్‌సైడర్ ట్రేడింగ్,నిబంధనల ఉల్లంఘించి టేకోవర్ కేసులు 14శాతం, ఒకటిశాతంగా ఉన్నాయి. కొన్ని కంపెనీలపై దర్యాప్తుల్లో అనేక ఉల్లంఘనలు ఉన్నట్లు తేలిందని సెబి వివరించింది. ప్రధాన అభియోగాలు, ఉల్లంఘనల ఆధారంగా స్టాక్స్ కేటగిరీలు మారుస్తామని వివరించింది. దర్యాప్తుపూర్తిచేసిన తర్వాత తుదివిడత చర్యలకు సంబంధిత ప్రభుత్వశాఖలకు సెబి పంపిస్తుంది.

ఫెయిర్‌సెంట్ పెట్టుబడులతో రిటర్నులు ఎక్కువ

న్యూఢిల్లీ, ఆగస్టు 16: దేశంలో అతిపెద్ద పి2పి రుణపరపతి ప్లాట్‌ఫామ్ ఫెయిర్‌సెంట్‌లో పెట్టుబడులు యువతరానికి ఒక లాభదాయకమైన అవకాశాలు కల్పిస్తున్నదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫెయిర్‌సెంట్ డాట్‌కామ్ ఆన్‌లైన్ రుణపరపతి తాజా గణాంకాలు, విశ్లేషణల నివేదికనుచూస్తేరుణదాతల్లో 90శాతంమంది 18శాతం నుంచి 26శాతం స్థూలరాబడి, 18కోట్లకంటే ఎక్కువ రుణాలను ఈ ప్లాట్‌ఫామ్‌పై పంపిణీ చేసినట్లుతేలింది. ఇన్వెస్టర్లకు ఎక్కువ లాభదాయకమైన రాబడిని ఫెయిర్‌సెంట్ డాట్‌కామ్ అందిస్తున్నది. సంస్థ ఇన్వెస్టర్ రాహుల్‌కుమార్ మాట్లాడుతూ పి2పి పద్ధతిలో రుణప్లాట్‌ఫామ్‌ను వినియోగించుకుంటే ఎక్కువరాబడులు సాధించ గలరని అన్నారు. ఉత్పత్తిని అధ్యయనంచేసి పెట్టుబడితో ముందుకుసాగితే లాభదాయకత పెరుగుతుందని రాహుల్‌అన్నారు. 120కంటే ఎక్కువ పారామీటర్లతో దరఖాస్తుదారు విశ్వసనీయతను అంచనావేసే స్టేట్‌ఆఫ్‌ది ఆర్ట్‌టెక్నాలజీల వాడకంతో ఫెయిర్‌సెంట్ డాట్‌కామ్ రుణదాతకు సమస్యలను తగ్గిస్తుంది.

లాభాలతో ఈక్విటీ రికవరీ

ముంబయి, ఆగస్టు 16: అంతర్జాతీయ స్థాయిలో రాజకీయ అనిశ్చితులు పూర్తిస్థాయిలో తొలగకపోవడంతో కన్సాలిడేషన్ బాటపట్టిన మార్కెట్లు ప్రస్తుతం లాభాల్లోకి ప్రవేశించాయి. సెన్సెక్స్ 56పాయింట్లు బలపడి 31,505కు చేరింది. తద్వారా 31.500 పాయింట్ల కీలకస్థాయిని దాటి నిఫ్టీసైతం 13పాయింట్లు పెరిగి 9,807 వద్ద ట్రేడవుతోంది. దీంతో సాంకేతికంగా కీలకమైన 9.800పాయింట్ల స్థాయిని అధిగమించి కదులుతోంది. సోమవారం మెరుగుపడ్డ సెంటిమెంటు కారణంగా వరుసగా రెండోరోజు లాభాలతోత మొదలైన మార్కెట్లు లాభనష్టాల మధ్య ఊగిసలాడుతున్నాయి. ట్రేడర్లు ఆచితూచి వ్యవహరిస్తుండటమే దీనికి కారణమని నిపుణులు పేర్కొన్నారు. ఇక ఎన్‌ఎస్‌ఈలో ప్రభుత్వ, ప్రైవేటురంగ బ్యాంకు కౌంటర్లలో అమ్మకాల కారణంగా నిఫ్టీ బ్యాంకు 0.5శాతం బలహీనపడగా, ఎఫ్‌ఎంసిజి దాదాపు 2శాతం పుంజుకోవడం ద్వారా మార్కెట్లకు అండగా నిలుస్తోంది. ఈ బాటలో ఆటో 1శాతం, ఫార్మా 0.5శాతం బలపడగా, నిఫ్టీ దిగ్గజాలలో టెక్‌మహీంద్రా 4.5 శాతం జంప్‌చేసింది. మిగిలిన బ్లూచిప్స్‌లో టాటాపవర్, ఐటిసి, ఐబి హౌసింగ్, సన్‌ఫార్మా, ఐఒసి, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌యూఎల్, టాటామోటార్స్, హీరోమోటో 3.6-1.5శాతం మధ్య ఎగశాయి. అయితే మరోపక్క



బిఒబి 3శాతం పతనంకాగా, ఎస్‌బ్యాంకు, ఏసియన్‌పెయింట్స్, ఎల్‌అండ్‌టి, బాష్, ఆర్‌ఐఎల్, ఒఎన్‌జిసి, అల్ట్రాటెక్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్2-1శాతం మధ్య నీరసించాయి. మిశ్రమ విదేశీ సంకేతా నడుమ ఒడిదుడుకులతో మొదలైన దేశీ స్టాక్ మార్కెట్లు జోరందుకున్నాయి. ఉత్తరకొరియా - అమెరికా మధ్య యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి తొలగడంతో సెంటిమెంటు బలపడింది. దీనికి తోడు యూరప్ మార్కెట్లు సానుకూలంగా ప్రారంభంకావడంతో ఇన్వెస్టర్లకు ఉత్సాహమొచ్చింది. ప్రస్తుతం సెన్సెక్స్ లాభాల సెంచరీ సాధించింది. 143 పాయింట్లు ఎగసి 37,592నుతాకింది. నిఫ్టీ సైతం 38పాయింట్లు పెరిగి 9,831 వద్ద ట్రేడవుతోంది. మార్కెట్ల బాటలో చిన్నషేర్లకూ డిమాండ్ పుట్టింది. బిఎస్‌ఈలో మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం బలపడగా, స్మాల్‌క్యాప్ మరింత అధికంగా 0.9శాతం ఎగసింది. ఇప్పటివరకూ ట్రేడైన షేర్లలో 1463 లాభపడితే, 918మాత్రమే నష్టపోయాయి. స్మాల్‌క్యాప్స్‌లో శ్రేయాస్ షిప్పింగ్ 20శాతం దూసుకెళ్లగాత ఎడిఎఫ్ ఫుడ్స్, సిగ్నిటి, వెంకీస్, టాటాఇన్వెస్ట్, గాడ్‌ఫ్రే ఫిలిప్స్, ఎన్‌డిఎల్, విఐవిక్లాతింగ్, జిందాల్ స్టెయిన్‌లెస్, సోరిల్, ఎన్‌సిఎల్, పెన్నార్, గ్రాన్యూల్స్ తదితరాలు 13-6శాతం మధ్య జంప్‌చేశాయి. గతవారం ఉత్తరకొరియా-అమెరికా మధ్య ఏర్పడ్డ యుద్ధ భయాలు ప్రస్తుతానికి ఉపశమించడంతో యూరోపియన్ స్టాక్ మార్కెట్లు సానుకూలంగా ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం యూకే, ఫ్రాన్స్, జర్మనీ 0.5శాతం చొప్పున బలపడి కదులుతున్నాయి. అమెరికా సైనిక స్థావరాలున్న గువామ్‌పై క్షిపణి దాడిని ఆలస్యం చేయనున్నట్లు తాజాగా ఉత్తరకొరియా నేత కిమ్‌జాంగ్ ఉన్ ప్రకటించటడంతో ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లకు ప్రోత్సాహం లభించింది. మరోపక్క జూలైనెలలో అమెరికా రిటైల్ విక్రయాలు 0.6శాతం మేర జోరందుకోవడంతో సెంటిమెంటు బలపడగా, డాలర్ ఇండెక్స్ మూడువారాల గరిష్టానికి చేరింది. కాగా నేడు యూరోపియన్ సంస్థలలో కార్ల్స్‌బెర్గ్, అడ్మిరల్‌గ్రూప్, మాయెర్స్ తదితర దిగ్గజాలు క్యూ2 ఫలితాలు వెల్లడించనున్నాయి. ప్రస్తుతం ఆసియా మార్కెట్లలో సింగపూర్ 0.85శాతం పతనంకాగా, చైనా, తైవాన్, థాయ్‌లాండ్, జపాన్ 0.3 -0.1శాతంమధ్య క్షీణించాయి. మరోపక్కహాంకాంగ్, కొరియా, ఇండోనేసియా0.7శాతంస్థాయిలో బలపడ్డాయి.

విద్యుత్ వాహన ఉత్పత్తిని మరింత ప్రోత్సహించాలి

ఎస్ఎంఇవి అధ్యక్షుడు సోహిందర్‌గిల్

న్యూఢిల్లీ, ఆగస్టు 16: విద్యుత్ వాహనాలకు కేంద్రప్రభుత్వం ఇస్తున్నప్రోత్సాహంతో భవిష్యత్తులో మంచి మార్కెట్ సాధిస్తాయని విద్యుత్‌వాహన ఉత్పత్తిదారుల సొసైటీ(ఎస్ఎంఇవి) ప్రకటించింది. విద్యుత్ వాహన పరిశ్రమపరంగా కేంద్ర ప్రభుత్వ ప్రణాళికలను సంస్థ ఛైర్మన్ సోహిందర్‌గిల్ స్వాగతించారు. 2032 నాటికి భారత్‌లో పూర్తిస్థాయిలో విద్యుత్ వాహనాలే ఉత్పత్తి అవుతాయని, ప్రపంచం మొత్తం ఈపరిణామాన్ని ఆసక్తిగా గమనిస్తోందని గిల్ అన్నారు. ఫేమ్1, ఫేమ్2 పరంగా చూస్తే విద్యుత్ వాహనాలకు ఎంతో మేలుచేస్తాయన్నారు. ప్రభుత్వ విధానాలవల్ల భారీస్థాయిలో విద్యుత్‌వాహనఉత్పత్తినిచేపట్టేందుకు వీలుకలుగుతుందని సోహిందర్‌గిల్ వెల్లడించారు. లిథియంబ్యాటరీలు విద్యుత్ టూవీలర్ల పరంగా విడిగా విక్రయిస్తారని దీనిపై 28శాతం జిఎస్‌టివల్ల కొంతభారం అవుతున్నదని ఆయన అన్నారు. ద్విచక్రవాహనాలకు ఈవిద్యుత్‌బ్యాటరీలు మరింత భారం అవుతున్నందున 28శాతం జిఎస్‌టిని పరిశీలించాలని సోహిందర్‌గిల్‌కోరారు. సొసైటీలో కీలకకంపెనీలు హీరో ఎలక్ట్రిక్, మహీంద్ర, ఏవన్, ఆంపేర్, ఎలక్ట్రోథెర్మ్ వంటి సంస్థలున్నాయి. ఉద్గారాలతగ్గింపుదిశగా భారత్-4వాహనాలుప్రస్తుతం అమలులో ఉన్నందున భవిష్యత్తులో క్లీన్‌ఎనర్జీ వినియోగాన్ని పెంచేందుకు మద్దతునిస్తున్న కేంద్రం తాజాగా విద్యుత్ వాహనాల ఉత్పత్తిపై కూడా ఎక్కువ దృష్టిపెట్టింది. ఈ వాహనాలకు రాయితీలు,ప్రోత్సాహకాలు అందించాల్సినఅవసరం ఉంది. అయితేజిఎస్‌టిని 28శాతంగా చేర్చడం వల్ల విద్యుత్ టూవీలర్లకు అమర్చే లిథియాన్ బ్యాటరీలుమరింత ఖరీదవుతున్నాయనితక్షణమే పునరాలోచనచేయాలని ప్రభుత్వంమరింతగా ప్రోత్సహిస్తే భవిష్యత్తులో విద్యుత్ వాహనాలదే మార్కెట్ అవుతుందని సోహిందర్‌గిల్ వెల్లడించారు.

వంటనూనెల్లో 'రైస్‌బ్రాన్'కే ఎక్కువ మార్కెట్ వాటా!

హైదరాబాద్, ఆగస్టు 16: వంటనూనెల వినియోగంలో శుద్ధిచేసిన పొద్దుతిరుగుడు నూనెల వినియోగం నుంచి మార్కెట్‌లలో ఎక్కువగా రైస్‌బ్రాన్ ఆయిల్(తౌడునుంచి తీసిన వంటనూనె)లకు ప్రాధాన్యం పెరిగింది. ఆరోగ్యానికి ఎంతోమేలు చేస్తున్న ఈరైస్‌బ్రాన్ ఆయిల్‌వినియోగంవల్ల గుండెసంబంధిత జబ్బులకు దూరంగా ఉండవచ్చని వివరించారు. ఈ నూనెల్లో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే గుణం ఉంటుందని కంపెనీలు ఎక్కువగా వీటిమార్కెట్‌ను విస్తరించేందుకు యోచిస్తున్నాయి. కొవ్వు సమతుల్యతను పరిరక్షించడంతోపాటు ఎస్‌ఎఫ్‌ఎ, ఎంయుఎఫ్‌ఎ, పియుఎఫ్‌ఎ, ఆదర్శ నిష్పత్తి ప్రపంచ ఆరోగ్యసంస్థ సిఫారసులకు అనుగుణంగా ఉంటుందని అంచనా. ఇప్పటికే విదేశాల నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటున్న పొద్దుతిరుగుడు, పామాయిల్‌నూనెలకు బదులుగా దేశంలోనే ఉత్పత్తి చేసేరైస్‌బ్రాన్ ఆయిల్‌కు మార్కెట్ ఎక్కువ ఉందని కంపెనీలు గుర్తించాయి. ఫ్రీడమ్ బ్రాండ్ కంపెనీ తాజాగా రైస్‌బ్రాన్ ఆయిల్‌పై దృష్టిపెట్టింది. బంగారపు వర్ణంలో ఉండే ఈ ఆయిల్‌ను మరింత శుద్ధిచేసి ఆరోగ్యానికి ఎలాంటి చేటుచేయని తీరులో మార్కెట్‌చేస్తోందని సెలబ్రిటీ చెఫ్ సంజీవ్‌కపూర్ వెల్లడించారు. రైస్‌బ్రాన్‌అనేది పాన్‌ఫ్రైయింగ్ లేదంటే డీప్‌ఫ్రైయింగ్‌లాంటి అత్యధిక ఉష్ణోగ్రతలవద్ద చేసే వంటకాలకు ఎంతో అనువుగా ఉంటుందన్నారు. అన్నిబ్రాండెడ్ రైస్‌బ్రాన్‌ఆయిల్స్‌లోఒకే తరహా ఒరిజనాల్ ఉండక పోవచ్చని, ఫ్రీడమ్ ఫిజికల్లీ రిఫైన్డ్ రైస్‌బ్రాన్ ఆయిల్‌లో సరైన ప్రమాణాల్లో ఒరిజనాల్ ఉంటుందని కంపెనీ చెపుతోంది. అందువల్లనే ఫ్రీడమ్‌రైస్ బ్రాన్ ఆయిల్ అమ్మకాలు వేగంగా మార్కెట్ వాటాను సాధిస్తోందని ఫ్రీడమ్ వైస్‌ప్రెసిడెంట్ పి.చంద్రశేఖరరెడ్డి వెల్లడించారు.

రూపేకార్డుదారులకు ప్రమాదబీమా క్లెయింలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16: ప్రధాని ప్రకటించిన జన్‌ధన్ యోజన స్కీంలో ప్రమాదబీమా క్లెయింలు వేగవంతం అయ్యాయి. రూపే కార్డుదారులకు మొత్తం 1767 క్లెయింలను పరిష్కరించినట్లు ఆర్థికశాఖ వెల్లడించింది. మొత్తం 2514 ప్రమాద బీమా క్లెయింలు పిఎంజెడివైకింద దాఖలయ్యాయి. లక్ష రూపాయలు ప్రమాద బీమాను పొందారు. 2014 ఆగస్టులో ప్రారంభించిన ఈస్కీంకింద మొత్తం 1767క్లెయింలకు సొమ్ముచెల్లించామని, 167 పరిశీలనలో ఉన్నాయని, 544 క్లెయింలు తిరస్కరించినట్లు ఆర్థికశాఖ ప్రకటించింది. మరో 36 క్లెయింలు చెల్లింపులకు సిద్ధం అయ్యాయి. పిఎంజెడివై జీవితబీమా కింద ఖాతాదారులకు రూ.30వేలు చెల్లిస్తారు. ఈ కేటగిరీలో 4165 క్లెయింలు ఆగస్టు 4వ తేదీ వరకూ చెల్లింపులుజరిగాయి. మొత్తం 577 క్లెయింలు తిరస్కరించారు. పదిక్లెయింలు చివరిదశ పరిశీలనలోఉన్నాయి. 2014ఆగస్టు 15న ప్రధాని మోడీ ఆర్థిక చేకూర్పును ప్రకటించారు. అదేనెల 28వ తేదీనాటికి పిఎంజెడివైనుప్రారంభించారు. మొత్తం 29.48 కోట్లమందిఖాతాదారులు ఈస్కీంకింద ఉంటేవారిలో 22.7 కోట్లమందికి రూపేకార్డులను జారీచేసినట్లు ఆర్థికశాఖప్రకటించింది.



టేస్టీబైట్‌లో మెజార్టీ వాటా సాధించిన మార్స్‌ఫుడ్

ముంబయి, ఆగస్టు 16: భారతీయ రుచులు, ఆసియా ఆహార ఉత్పత్తుల కంపెనీ టేస్టీబైట్‌లో మెజార్టీ వాటాను బెల్జియంకు చెందిన మార్స్‌ఫుడ్ సంస్థ కొనుగోలుచేసింది. టేస్టీబైట్ సంస్థ శాకాహార ఉత్పత్తులు, భారతీయ,ఆసియా రుచులకు సంబంధించినవి, మసాలా దినుసులు, భోజన ప్యాకెట్లు, సేంద్రీయ బియ్యం ఉత్పత్తులు ఇతర పప్పుదినుసులు వంటి వాటిని ఉత్పత్తిచేసి విక్రయిస్తుంది. ఉత్తరఅమెరికాలో ఎక్కువగాఅంతర్జాతీయ బ్రాండ్లు, కొందరు తయారీదారుల నుంచి ఉన్న ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నది. బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు టేస్టీబైట్ సంస్థ తన భారతీయ ఛానెల్ నుంచే ఎగుమతులుచేస్తోంది. మార్స్‌ఫుడ్ విభాగంలో తన బ్రాండ్ల పోర్టుఫోలియోను మరింత విస్తృతంచేసినట్లవుతుందని, అకుల్‌బెన్స్, మాస్టర్ ఫుడ్స్,డోలమియో, సీడ్స్‌ఫా ఛేంజ్ వంటి బ్రాండ్లు మార్స్‌ఫుడ్స్‌లో ఉన్నాయి. పూణెలోని ఉత్పత్తి కేంద్రంలో తయారవుతున్న టేస్టీబైట్ ఉత్పత్తులు ఎక్కువగా ఎగుమతులు అవుతాయి. అమెరికాలో ఎక్కువ గిరాకీ ఉన్న ఉత్పత్తులను, అంతర్జాతీయ ప్రమాణాలతో తయారుచేస్తోంది. బాంబేస్టాక్ ఎక్ఛేంజిలోను, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజిలో కూడా జాబితా అయిన టేస్టీబైట్ సంస్థ వాటా విక్రయం తర్వాత కూడా ఎక్ఛేంజిల్లో కొనసాగుతుంది. ఈ కొనుగోలు ప్రక్రియ మొత్తం 2017 నాలుగో త్రైమాసికంలో పూర్తవుతుంది. మోర్గాన్ స్టేన్లీ అండ్‌కో ఆర్థికసలహాదారుగా మార్స్‌ఫుడ్‌కు వ్యవహరిస్తోంది. న్యాయ సలహాదారులుగా స్కాడెన్ ఆర్ప్స్ స్లేట్ మీఘర్ అండ్ ఫ్లామ్ సంస్థలు వ్యవహరిస్తుంటే టేస్టీ బైట్‌కు గోల్డ్‌మాన్ శాక్స్, గియానుజ్జీగ్రూప్ శార్దూల్ అమర్‌చంద్ మంగల్‌దాస్ సంస్థలు న్యాయ సలహాదారులు,ఆర్థికసలహాలను ఇస్తోంది.

పసిడి ఆప్షన్స్‌కు అనుమతి పొందిన ఇండియా ఇంక్స్

హైదరాబాద్, ఆగస్టు 16: దేశంలో మొట్టమొదటి అంతర్జాతీయ ఎక్ఛేంజి బిఎస్ఇ పరిధిలోని ఇండియా ఇంక్స్ బంగారం విభాగంలో ఆప్షన్స్ కాంట్రాక్టు వాణిజ్యం నిర్వహించేందుకు సెక్యూరిటీస్ ఎక్ఛేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)నుంచి అనుమతులు పొందింది. దేశంలో ఈ అనుమతులు పొందిన ఏకైక సంస్థగా ఇండియాఇంక్స్ నిలిచింది. ఈనెల 30వ తేదీనుంచి లావాదేవీలు ప్రారంభిస్తుంది. కాంట్రాక్టుల్లో అండర్ లైయింగ్ అసెట్, ఇండియా ఇంక్స్ గోల్డ్‌ఫ్యూచర్స్, ఆప్ట్‌కామ్, కాంట్రాక్టు విలువలు 32 అమెరికా డాలర్లుగా ఉంటుంది. కనీస కొనుగోళ్లు 0.10 డాలర్లుగా ఉండాలి. జనవరి,మార్చి,మే,జులై, సెప్టెంబరు, నవంబరు నెలలకుగాను కాంట్రాక్టు ట్రేడింగ్ జరుగుతుంది. సంస్థఎండి సిఇఒ వి.బాలసుబ్రహ్మణియం మాట్లాడుతూ ఈనెల్లోనే గోల్డ్‌ఆప్షన్స్ కాంట్రాక్టు వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. రోజువారి ఒడిదుడుకులప్రమాదం ఉంటుందని భయపడే అవసరంలేకుండా భాగస్వాములకు తమరిస్క్‌ను అధిగమించే అవకాశం కల్పిస్తుందన్నారు. భవిష్యత్‌తేదీలో ముందుగా నిర్ణయించుకున్నధరకే కొనుగోలుదారుడు అమ్మడం లేదా కొనుగోలు చేసే హక్కును తెలియజేస్తుందని ఎండి వెల్లడించారు. బిఎస్ఇ ఇన్క్స్‌పై ఇతర బంగారం కాంట్రాక్టులను పరిశీలిస్తే తాము ప్రతిరోజూ 35 మిలియన్ డాలర్ల సగటు టర్నోవర్‌ను సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు.



కిలీ మంజారో పర్వత శిఖరంపై కెసిఆర్ చిత్రపటం

బిసి హాస్టల్ విద్యార్థి ఘనత

హైదరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త: ప్రపంచంలోనే అత్యంత ఎత్తున ఉండే దక్షిణాఫ్రికా టాం జానియాలోని కిలీ మంజారో పర్వత శిఖరంపై ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటాన్ని ఎగుర వేశారు బీసీ సంక్షేమ కాలేజీ హాస్టల్ విద్యార్థి పి.చరణ్‌రాజ్. సికింద‌రాబాద్‌లోని బీసీ కాలేజీ హాస్టల్‌లో ఉండి బిఎస్సీ రెండవ సంవత్సరం చదువుకుంటున్న చరణ్‌రాజ్‌కు బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అశోక్ కుమార్ ప్రోత్సహించి కిలీ మంజారో పర్వతారోహణకు పంపారు. భూమికి దాదాపుగా 20 వేల అడుగుల ఎత్తున ఉండే కిలీ మంజారో పర్వత శిఖరాన్ని అధిరోహించిన చరణ్‌రాజ్ ఆ శిఖరంపై సిఎం కెసిఆర్‌తో పాటు బిసి సంక్షేమ శాఖ మంత్రి జోగురామన్నతో కూడిన చిత్రపటాన్ని ఎగురవేశారు. చరణ్‌రాజ్ సాహసాన్ని మంత్రి జోగురామన్న, ముఖ్య కార్యదర్శి అశోక్‌కుమార్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ శ్రీనివాస్, అదనపు సంచాలకుడు కిరాడ్ అకోలక్‌కుమార్ తదితరులు అభినందించారు. తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలు వ్యాపింపచేసిన చరణ్‌రాజ్ అభినందనీయుడని కొనియాడారు.

నేటి సమ్మేళనానికి అన్ని విపక్ష నేతలు హాజరు

జెడియు అధ్యక్షుడు శరద్‌యాదవ్

న్యూఢిల్లీ, ఆగస్టు 16 ప్రభాతవార్త: బిజెపి అవలంభిస్తున్న నీచమైన రాజకీయ వ్యవహారాలకు నిరసనగా గురువారం తాము నిర్వహిస్తున్న 'సజ్‌హ్ విరాసత్ బచావో..సమ్మేళన్'కు దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీల ముఖ్యనేతలు, మేధావులు, రైతునాయకులు, దళితులు, గిరిజనులు పెద్దఎత్తున హాజరవుతారని జనతాదళ్ (యూనైటెడ్) అధ్యక్షులు శరద్‌యాదవ్ బుధవారం తెలిపారు. ఇటీవల బీహార్ అధికార కూటమి జెడీయు-ఆర్జెడీలో విభేదాలు వచ్చి ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ రాజీనామా చేసి అనంతరం బిజెపి మద్దతుతో ఆపార్టీ కూటమిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై శరద్‌యాదవ్ తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారు. ఈదశలో ఈకూటమికి వ్యతిరేకంగా బిహార్‌లో అన్ని విపక్షాలను ఏకం చేసేందుకు దేశవ్యాప్తంగా కూడా బిజెపి అవలంభిస్తున్న అవకాశవాద రాజకీయాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని శరద్‌యాదవ్ ఈసందర్భంగా ప్రకటించారు.

ఒమన్‌లో మోసపోయి వచ్చిన కార్మికులు



బుధవారం ఒమన్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కార్మికులు

శంషాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త: బతుకుదెరువు కోసం ఒమన్ దేశానికి వెళ్లి అక్కడ మోసపోయిన పలువురు తెలుగు రాష్ట్రాలకు చెందిన కార్మికులు బుధవారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. ఒమన్‌లోని పెట్రోన్‌గల్ఫ్ కంపెనీలో పనిచేస్తున్నప్పటికీ అక్కడి యాజ మాన్యం జీతాలు చెల్లించకపోవడంతో అష్టకష్టాలు ఎదుర్కొన్న వీరు అతికష్టం మీద స్వరాష్ట్రానికి చేరుకున్నారు. తెలంగాణకు చెందిన జడల బాబయ్య, ఒట్కార్ భూమేష్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుజ్జ లక్ష్మణ్‌మూర్తి, కింత తులసీరావు, దల్లి పురుషోత్తం, మోటూరి గణేష్‌లు ఒమన్‌లోని పరిశ్రమలో పనిచేశారు. వారికి జీతాలు చెల్లించకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇండియన్ ఎంబసీ వీరికి స్వరాష్ట్రాలకు వెళ్లడానికి ఉచిత విమాన టికెట్ ఏర్పాటు చేయడంతో బుధవారం ఇక్కడికి చేరుకున్నారు.

18 నుంచి విద్యుత్ ఉద్యోగుల సమాఖ్య జాతీయ మహాసభలు

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 16 ప్రభాతవార్త: ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇం డియా(ఈఫి) 8వ జాతీయ మహాసభలను విజయవంతంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఆహ్వానసంఘం సమన్వయకర్త ఆర్.సుధాభాస్కర్, ప్రధానకార్యదర్శి ఎన్. వెంకటేశ్వర్లు(కిరణ్), కోశాధికారి కె.ఈశ్వరరావు వివరించారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య కళానిలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఫెడరేషన్ ప్రతినిధులు వివరాలు వెల్లడించారు. ఆగస్టు 18నుంచి 20వ తేదీ వరకు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈ మహాసభలు జరుగుతాయని వెల్లడించారు. విద్యుత్ రంగంలోని కాంట్రాక్ట్ కార్మికుల సంఘాల నుంచి ఇంజనీర్ల సంఘాల వరకు ఈఫీ మహాసభను తమదిగా భావంచడం ప్రత్యేకత అని అన్నారు. ఈఫీ జాతీయ మహాసభలకు నగరంలోని ప్రతి విద్యుత్ కార్యాలయాన్ని అలంకరణలు చేయడంతో పాటు సెక్షన్ కార్యాలయాలు, డివిజన్ కార్యాలయాలు, సబ్‌స్టేషన్లన్నింటిని వద్ద ఈఫి-టిఎస్‌యుఇఇయు పతాకాలను ఆవిష్కరించాలన్నారు. 18న మహాసభ ప్రారంభ సభ సిఐటియు అఖిల భారత అధ్యక్షురాలు హేమలత, ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్‌లతో పాటు 7 మంది సిఐటి యు అఖిలభారత బాధ్యులు పాల్గొంటారన్నారు.

కేరళలో లవ్ జిహాద్ కేసు కొత్త మలుపు

'నియా' చేత విచారణ చేయించాలని సుప్రీం కోర్టు ఆదేశం



హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: కేరళ రాష్ట్రంలో సంచలనం రేపిన లవ్ జిహాద్ కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో నిజానిజాలు వెలికి తీసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ (నియా)చేత విచారణ చేయించాలని సుప్రీంకోర్టు బుధవారం ఆదేశించింది. నియా దర్యాప్తును సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి రవీంద్రన్ పర్యవేక్షిస్తారని కూడా సుప్రీం కోర్టు పేర్కొంది. అఖిల అశోకన్ అనే మహిళను ఇస్లాం మతంలోకి మార్చి ఓ ముస్లిం యువకుడికి ఇచ్చి వివాహం చేయడాన్ని నియా అధికారులు సుప్రీం కోర్టు బెంచ్‌కు తీసుకురాగా దీనిపై జరిగిన విచారణపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ తరహా వివాదం ఇదే మొదటిసారి కాదని, పెద్దవాళ్ల ఇష్టాలకు వ్యతిరేకంగా హిందూ బాలికలను ఇస్లాంలోకి మార్చిన ఉదంతాలు అనేకమున్నాయని నియా ఉన్నతాధికారి మహేందర్ సింగ్ సుప్రీంకోర్టుకు వివ రించారు. ఈ విషయంలో నియా విచారణపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కేరళ సర్కారు కూడా స్పష్టం చేసింది. నియాతో పాటు కేరళ పోలీసుల విచారణను పరిశీలించిన సుప్రీం కోర్టు ఈ విషయమై ఇస్లాంలోకి మారిన అఖిల అభిప్రాయం కూడా తెలుసుకోవాలని భావిస్తున్నట్లు పేర్కొంది. దీనిపై విచారణ వాయిదా పడింది.

బీహార్‌లో 72 మంది, అసోంలో 123 మంది మృతి

బెంగళూరులోనూ వరద బీభత్సం

న్యూఢిల్లీ, ఆగస్టు 16 ప్రభాతవార్త: భారీ వర్షాలు దేశంలోని పలు రాష్ట్రాల్లో ఆస్తి, ప్రాణనష్టం అధికంగా కనిపిస్తుంది. రోడ్లు, రైల్వే ట్రాక్‌లు దెబ్బతినడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. బీహార్ రాష్ట్రంలోని ఉత్తరప్రాంతా జిల్లాలో 74లక్షల మంది వరదల వల్ల ఇబ్బందులు పడగా, 72 మంది మృతి చెందారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ కూడా రంగంలోకి దిగింది. పెద్ద ఎత్తున ఇళ్లు, భవనాలు, పాఠశాలలు అన్ని కూలిపోయాయి. కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. 250 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆహారపొట్లాలను అందిస్తుంది. అసోంలో గత 24గంటలుగా కురుస్తున్న వర్షాలవల్ల వరద తీవ్రత అధికంగా ఉంది. ఇప్పటి వరకు 123మంది మృతి చెందినట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. 2,970 గ్రామాల్లో 33 లక్షలమంది భారీ వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. 304 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. బెంగాల్‌లో వరద ప్రభావం వల్ల నలుగురు మృతి చెందారు. అదేవిధంగా బెంగ ళూరులో వరద బీభత్సం సృష్టించింది. ఒకేరోజు 14సెం.మీటర్ల వర్షం కురవడంతో నగరం జలమయం అయింది. ముఖ్యంగా టెక్కీలు నివాసం ఉండే ప్రాంతాల్లో వరద ప్రభావం అధికంగా ఉంది. భవనాల్లోకి నీరు చేరి బురదమయంగా మారింది.

బెంగళూరులో 'ఇందిరమ్మ క్యాంటీన్లు'

5 రూపాయలకు టిఫిన్, రూ.10కి భోజనం

ప్రారంభించిన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్

బెంగళూరు, ప్రభాతవార్త : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంపై కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ఘాటైన విమర్శలు చేశారు. ఎర్రకోట నుంచి మోడీ చేసిన ప్రసంగం సుమారు 54 నిమిషాల్లోనే ముగించడంపై రాహుల్ సెటైర్లు వేశారు. మోడీ ఇప్పుడు మాట్లాడటానికి ఏమీ లేదు. అందుకే తక్కువ సమయంలోనే ప్రసంగాన్ని ముగించేశారు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఎర్రకోట వద్ద జరిగిన వేడుకలకు హాజరయ్యారని తెలిపారు. ఆమె అక్కడి నుంచి తిరిగి వచ్చిన తరువాత తనతో మాట్లాడారనీ, మోడీ చాలా తక్కువ సేపు మాట్లాడారని చెప్పారన్నారు. మెట్రోపాలిటన్ నగరమైన బెంగళూరులో పేదలకు తక్కువ ధరకే రుచికరమైన భోజనాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్లను ఆయన బుధవారం బెంగళూరులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కలసి ప్రారంభించారు. ఈ క్యాంటీన్లలో ఇకపై రూ. 10కే భోజనం, రూ. 5కు అల్పాహారం లభించనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ లాగా కుటిల రాజీకీయాలు తమకు చేతకావని వ్యాఖ్యానించారు. దేశంలోని నిరుపేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బృహత్ బెంగళూరు మహానగర పాలిక (బీబీఎంపీ) బెంగళూరు నగరంలో మొత్తం 101 కాన్యటీన్లను నిర్మించింది. జయనగర్‌లోని కనకనపాల్య వద్ద ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను ప్రారంభించిన రాహుల్ వెంట కర్ణాటక ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, బెంగళూరు మేయర్ సహా పలువురు నేతలు ఉన్నారు. ఈ క్యాంటీన్లను ప్రారంభించిన అనంతరం లోపలికి వెళ్లిన రాహుల్ క్యాంటీన్‌లో కలియతిరిగి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిఎం సిద్ధరామయ్య మార్చి నాటి రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ఆగస్టు 15 నాటికి ఇందిర క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఆమేరకు బెంగళూరు మహానగరంలో 198 క్యాంటీన్ల నిర్మాణానికి బీబీఎంపీ ప్రణాళికలు సిద్ధం చేయగా, నిర్ణీత గడువులోగా 101 క్యాంటీన్లను మాత్రమే పూర్తి చేసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తెరచి ఉండే ఇందిర క్యాంటీన్లలో రూ. 5కే అల్పాహారం, రూ. 10కే భోజనాన్ని అందిస్తారు. గతంలో ఉత్తరాఖండ్‌లోనూ నాటి కాంగ్రెస్ సీఎం హరీష్ రావత్ ఇందిర భోజనశాల పేరుతో ఈ తరహా క్యాంటీన్లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కాగా, ఇందిరమ్మ క్యాంటీన్లను ప్రారంభించిన సమయంలో రాహుల్ గాంధీ పొరపాటున అమ్మ క్యాంటీన్లు అంటూ నోరు జారారు.మరికొద్ది నెలల్లోనే కర్ణాటకలోని అన్ని ప్రాంతాలకు చెందిన పేదలు అమ్మ..కాదు కాదు ఇందిర క్యాంటీన్లలో కడుపు నిండా భోజనం చేయగలుగుతారని పేర్కొన్నారు. అనంతరం ఇందిర క్యాంటీన్లలో ఆయన కూడా కాంగ్రెస్ కార్యకర్తలతో కలసి భోజనం చేశారు.



బుధవారం బెంగళూరులో ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభించి భోజనం చేస్తున్న రాహుల్ గాంధీ.చిత్రంలో కర్నాటక సిఎం సిద్దరామయ్య తదితరులు

గోరఖ్‌పూర్‌లో చిన్నారుల మృతికి జ్వరాలే కారణం

కేంద్ర ప్రభుత్వ అధికార కమిటీ నివేదిక వెల్లడి - ఘటనపై నిజాల నిర్ధారణకు నిపుణులను పంపిన ఐఎంఎ

గోరఖ్‌పూర్ (ఉత్తరప్రదేశ్) : అవి జ్వరంతో జరిగిన మరణాలు, గత సంవత్సరంతో పోలిస్తే ఈ మరణాలు తక్కువగా ఉన్నాయి, ఆసుపత్రి వర్గాలు తమకు అందించిన సమాచారం ప్రకారం, ఆక్సీజన్ సరఫరా లేనందువల్ల జరిగినవి కావు అని ఉత్తరప్రదేశ్‌లోని బిఆర్డీ మెడికల్ కళాశాల ఆసుపత్రిని సందర్శించిన కేంద్రప్రభుత్వ కమిటీ బుధవారం వెల్లడిం చింది. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఉన్న బిఆర్డీ ఆసుపత్రిలో కేవలం మూడు రోజుల వ్యవధిలో దాదాపు 70 మంది పిల్లలు ఈ ఆసుపత్రిలో ఆక్సిజన్ కొరతతో మరణించినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాద్‌దాస్ ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఈ అంశం దేశవ్యాప్తంగా చర్చనీ యాంశమైంది. చిన్నారుల మరణాలకు రాష్ట్రప్రభుత్వ వైఫల్యమే కారణమని మాజీ ముఖ్య మంత్రి అఖిలేష్ యాదవ్ ఘాటుగా విమర్శించారు. దీంతో పాటు చిన్నారుల మరణం రాజకీయంగా వివాదాస్పదం కావడంతో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంది. ప్రధాని మోడీ కూడా తన కార్యాలయం ద్వారా ఈ ఆసుపత్రి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిం చారు. ఈ మేరకు చిన్నారులు మృతి చెందడానికి గల కారణాలు తెలుసుకునేందుకు కేంద్రం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని నియమించింది. అయితే, కేవలం 40 మంది మాత్రమే చనిపోయినట్లు ఈ కమిటీ తన మధ్యంతర నివేదికలో ప్రస్తావించింది. తమకు అందించిన సమాచారం ప్రకారం ఆక్సీజన కొరత వల్ల ఈ మరణాలు జరగలేదనీ, నివేదికలో తెలిపారు. ఈ కమిటీలో ప్రముఖ ఆసుపత్రులైన సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి కళాశాల, ఇమ్యునైజేషన్ విభాగం నుంచి వైద్య నిపుణులు ఉన్నారు. దీనికితోడు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కూడా తమ బృందాన్ని ఈ ఘటన జరగడానికి దారి తీసిన పరిస్థితులపై నిజానిజాల నిర్ధారణకు పరిశీలనకు పంపింది. ఈ కమిటీ తమ నివేదికను గురువారం అందజేయాలని ఆదేశించింది. భారత దేశానికి చెందిన వైద్యులంతా ఈ విషయాన్ని తెలుసుకోవాలనుకుంటున్నాం, ఆక్సీజన్ అందకపోవడం వల్లనే ఇంతమంది చిన్నారుల మరణాలు జరిగాయని భావిస్తే దీనికి మరిన్ని సమాధానాలు వెల్లడి కావాల్సి ఉంది. ఒక వారం రోజుల ముందే ఇలాంటి సమస్య వస్తుందని ఎందుకు హెచ్చరికలు చేయలేదు? ఆక్సిజన్ సరఫరా నిలచిపోయేలా పరిస్థితి ఉంటే ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఈ మేరకు ఇంజనీరింగ్ విభాగం ఎందుకు అప్రమత్తం కాలేదు? వైద్యం అందించడంలో నిర్లక్ష్యం ఎంత? లేక పరిపాలనా పరమైన నిర్లక్ష్యం ఉందా? మరణాలు జరగకుండా నిరోధించే యంత్రాంగం లేదా అని ఐఎంఎ జాతీయ అధ్యక్షుడు డా.కెకె. అగర్వాల్ అన్నారు. నిపుణుల బృందం నివేదిక పరిశీలించిన తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.



దేవాదాయశాఖకు గుదిబండగా ఇఒలు

ఒకే చోట ఏళ్లుగా తిష్ట వేస్తూ అక్రమాలు

బదిలీ చేస్తే రాజకీయ నాయకులతో పైరవీలు

అధికారులను ముప్పుతిప్పలు పెడుతున్న చెర్వుగట్టు ఇఒ

హైదరాబాద్, ఆగస్టు 16ప్రభాతవార్త : తెలంగాణలోని ప్రధాన దేవాలయాలలో ఏళ్ల తరబడి తిష్ట వేసిన కార్యనిర్వహణాధికారులు (ఈవో) దేవాదాయ శాఖకు గుదిబండగా మారుతున్నారు. ఒకే చోట చాలా కాలంగా పనిచేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. అవినీతి ఆరోపణలతో ప్రభుత్వం బదిలీ వేటు వేయాలని చూస్తే పలుకుబడి కలిగిన రాజకీయ నాయకులతో పైరవీలు చేయించి తిరిగి అదే స్థానంలో కొనసాగుతున్నారు. కొందరు అధికారులు ఉద్యోగం పొందినప్పటి నుంచి పదవీ విరమణ వరకూ అదే స్థానంలో కొనసాగుతుండటం గమనార్హం. దీనికి తోడు రాజకీయ పలుకుబడి కూడా తోడు కావడంతో వారిని అక్కడి నుంచి కదిలించడం ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. దక్షిణ తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నల్లగొండ జిల్లాలోని చెర్వుగట్టు దేవస్థానంలో గత మూడేళ్లుగా పని చేస్తున్న ఈవోపై అవినీతి ఆరోపణలు పెల్లుబికాయి. దేవాలయానికి సంబంధించిన నిర్మాణపు పనులు దీర్ఘకాలంగా ఒకే కాంట్రాక్టరుకు అప్పగించడం, ఒకే వ్యక్తి దేవాలయానికి సంబంధించిన కిరాణ, ఇతర సామాగ్రి సరఫరా చేయడం వంటి వ్యవహారాలలో భారీ అవినీతి జరిగినట్లు వెలుగుచూసింది. దీనికి తోడు అవసరం లేని పనులకు సైతం రూ. కోట్లు కుమ్మరించడం, కొనుగోలు చేసిన వస్తువులలో నాణ్యత లేకపోవడం వంటి వ్యవహారాలలో సదరు ఈవో భారీ ఎత్తున అవినీతికి పాల్పడినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో దేవాదాయ శాఖ విజిలెన్స్ విభాగం ఉన్నతాధికారి ఈవోపై వచ్చిన అవినీతి ఆరోపణలపై చెర్వుగట్టు దేవస్థానానికి వెళ్లి విచారణ నిర్వహించారు. చెర్వుగట్టు దేవాలయానికి సంబంధించి జరిపిన చెల్లింపులలో బేరసారాలు, అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వహించడం, దేవస్థానానికి వచ్చే భక్తులు అసౌకర్యాల కారణంగా పడుతున్న ఇబ్బందులు నిజమేనని ఆ అధికారి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. కొండపై నిర్మించిన అతిధి గృహం పనులలో నాణ్యత లోపించిందనీ, దీని ద్వారా కాంట్రాక్టరు నుంచి ఈవోకు భారీ ఎత్తున ముడుపులు అందాయని ఆ నివేదికలో పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వం చెర్వుగట్టు ఈవోపై చర్యలకు సిద్ధమైంది. తాజాగా మరొక అధికారికి అక్కడి దేవస్థానం బాధ్యతలు అప్పగించింది. అయితే, ఆ స్థానాన్ని వదులుకోవడం ఇష్టం లేని ఆ ఈవో తన కుమార్తె వివాహం ఉందంటూ మరో అధికారికి బాధ్యతలు అప్పగించకుండా రేపు మాపు అంటూ వాయిదా వేశారు. ఈ విషయాన్ని స్వయంగా దేవాదాయ శాఖ కమిషనర్ తీవ్రంగా పరిగణించి చెర్వుగట్టు ఈవోగా ఇన్‌చార్జికి బాధ్యతలు ఆ అధికారికి అప్పగించాల్సిందేనని ఆదేశించారు. ఈలోపు స్థానిక రాజకీయ నేతలతో బదిలీని నిలిపి వేయాలని ఫోన్లు చేయించడంతో ఆశ్చర్యపోవడం ఉన్నతాధికారుల వంతయింది. రాజకీయ నాయకులు తీవ్ర స్థాయిలో ఆ ఈవో బదిలీని నిలిపి వేయాలని తీవ్ర స్థాయిలో ఫోన్లు వస్తుండటంతో ఈ అధికారి విషయంలో ఏం చేయాలనే దానిపై మల్లగుల్లాలు పడుతున్నారు. కాగా గతంలో నల్లగొండ జిల్లాలో ఉండి ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాగా మారిన వలిగొండ మండలంలోని మత్స్యగిరి లక్ష్మీనృసింహస్వామి దేవాలయానికి సైతం ఈ అధికారే అదనపు ఈవోగా కొనసాగుతుండటం గమనార్హం. మరోవైపు రాజధాని హైదరాబాద్‌లోని సుప్రసిద్ధ గణేష్ దేవాలయంలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ ఈవోగా విధులు నిర్వర్తిస్తున్న అధికారి దేవుడికే శఠగోపం పెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆలయానికి వస్తున్న విరాళాలకు సంబంధించిన ఒరిజినల్ రశీదులకు నకిలీ రశీదులను సృష్టించి వాటిలో తప్పుడు లెక్కలు రాసి విరాళాలను కాజేస్తున్నట్లు విమర్శలు పెల్లుబికుతున్నాయి. ఈ ఈవో కూడా చాలా కాలంగా ఇదే ఆలయంలో విధులు నిర్వర్తిస్తుండగా, బదిలీ చేసేందుకు ప్రయత్నిస్తున్న అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

ముగిసిన అత్యున్నత న్యాయస్థానం గడువు

అమలుకానిత ప్రభుత్వ హామీలు... అధ్వాన్నంగా పాఠశాలలు -టీచర్ల నియామకంలోనూ నాన్చుడు

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో పాఠశాలలు దుర్భరంగా కొనసాగుతున్నాయి. మౌలిక సదుపాయాల కొరతతో విద్యార్థులు తీరని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాఠశాలల పునఃప్రారంభం నాటికే పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలను కల్పి స్తామని ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు తెలిపాయి. పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలైంది. కానీ ఇప్పటి వరకు సౌకర్యాల విషయంలో తెలుగు రాష్ట్రాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా తెలంగాణలో ప్రభుత్వ ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కూడా ఇప్పుడప్పుడంటూ పులి కథను తలపిస్తుంది. ఉపాధ్యాయ ఖాళీలతో పాటు మౌలిక సదుపాయాలను కల్పన పట్ల దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సదుపాయాలతో పాటు టీచర్ల భర్తీని పూర్తిచేసి నివేదికను అందజేయాలని ఆదేశించినా స్పందన లేదు. పైగా పలు రకాల సాకులను చూపి సమయాన్ని కోరాయి. దీంతో ప్రభుత్వాలు కోరిన సమయం శుక్రవారంతో ముగిసింది. అయినా ఇప్పటి వరకు రెండు రాష్ట్రాలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం.

ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులివి: ప్రతి ఒక్కరు చదువుకోవాలి... 14ఏళ్ల లోపు వారు పాఠశాలల బయట కనపడకూడదు , నిర్బంద విద్య రాజ్యాంగంలోని ప్రధానాంశాలలో ఒకటి. రెండు తెలుగు రాష్ట్రాల వైఖరిలు చూస్తే ఒకరు కేజి టు పీజి ఉచిత విద్య అని, మరొకరు విద్యారంగంలో తాము చేస్తున్న సంస్కరణలు భేష్ అంటూ వారికి ఇరు రాష్ట్రాలు ఎవరికి వారే కితాబిచ్చేసుకుంటున్నారు. ప్రతివిద్యాసంవత్సరం ఆరంభంలో బడిబాట అంటూ అధికారులను, టీచర్లను ఇంటింటికి తిప్పి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పి స్తుంటారు. అంతేకాదు ఫలితాలు రాకుంటే ఖబడ్దార్ అనడమే కాదు చక్కటి ఫలితాలు రాని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్లపై చర్యలు తీసుకుంటున్నారు. ఇంత వరకు బా గానే ఉన్నా,చదువుకోవాలంటే ప్రశాంత వాతావ రణం, మౌలిక వసతులు ఉండాలి. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. విద్యార్థినులు మూత్ర విసర్జన చేయాలన్నా లేని టాయ్‌లెట్లు ఇలా చెప్పుకుంటూ పోతే సర్కారు బడులు అసౌకర్యాలకు నిలయాలుగా మారాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినా తర్వాత పాఠశాలలను పటిష్టం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలుగు రాష్ట్రాలు ప్రకటించాయి. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కనీసం ఆ దిశగా చర్యలు అనవాళ్లు కూడా లేవు. పాఠశాలల మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులతో పాటు ఉపాధ్యాయులు లేకపోవడంతో తగ్గుతున్న విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని దేశ అతు య్నత న్యాయ స్థానం స్పందించింది. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో టీచర్ల పోస్టులను భర్తీ చేయాలని ఇరు రాష్ట్ర ప్రభుత్వాలను సు ప్రీంకోర్టు ఆదేశించింది.

ఉపాధ్యాయ ఖాళీలను జూన్ 24వ తేదీలోపు భర్తీ చేసి జూలై 24వ తేదీన నివేదికను అందించాలని మార్చి 23న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ము ందుగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను నిర్వహించాల్సి ఉంటుందని జూలై 24వ తేదీన ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. టెట్ నిర్వహణను పూర్తి చేశామని.. త్వరలోనే ఫలితాలను విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఇందుకోసం సెప్టెంబర్ 11వ తేదీ వరకు సమయం కావాలని సర్కార్ కోర్టును అభ్యర్థించింది. ఈ లోగా డిఎస్సీ నోటిఫికేషన్‌కు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తీసుకున్న సమయం ముగిసినా టీచర్ల నియామకాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఒక స్పష్టతకు రాలేదు. సౌకర్యాల కల్పన విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిది కూడా అదే పరిస్థితి.

ప్రచార ఆర్భాటాలే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పాఠశాల విద్యను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తామని ప్రకటించాయి. ఒక అడుగు ముందుకు మూడడుగులు వెనక్కు అన్న చందంగా ఈ ప్రయత్నాలు మారాయి.

ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు విద్యా ప్రగతి కోసం కీలకమైన మార్పులు తీసుకుంటామన్నారు. దీంతో పాటు ప్రైవేటు పాఠశాలలపై ప్రభుత్వం అజా మాయిషీ ఉండేందుకు ఒకటి నుంచి ఐదవ తరగతి కూడా ప్రభుత్వ పాఠ్యాంశాలనే వినియోగించాలని, ఫీజు క్రమబద్ధీకరణకు సైతం కమిటీ ఏర్పాటు చేసింది. కానీ ఇప్పటి వరకు అధికారులు వీటి అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మా రింది. ఇన్ని రకాల సమస్యలతో ప్రభుత్వం ఆశిస్తున్న ఫలితాలు పలిస్తాయనేది కూడా అంత చిక్కని వ్యవహారమే.

వైద్య, పర్యాటక హబ్‌గా

అమరావతి పురోగతి


బుధవారం మంగళగిరిలో మెడిసిటీ నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎపి సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్. చిత్రంలో మంత్రులు కామినేని, పత్తిపాటి, నారాయణ తదితరులు

వైద్య రంగంలో భారీ స్థాయిలో పెట్టుబడులు

దాదాపు 20మెడికల్ కాలేజీలు రాక

150ఎకరాల్లో రూ.1000కోట్లతో ఇండో-యుకె హాస్పిటల్

2018 గాంధీ జయంతికి మొదటి దశ

దేశంలో ఏర్పాటు చేయనున్న 11బ్రాంచిలకు అమరావతి హెడ్ క్వార్టర్: ఎపి సిఎం చంద్రబాబు

విజయవాడ,ఆగస్టు16 ప్రభాతవార్త: నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిని రానున్నరోజుల్లో వైద్య పర్యాటకహబ్‌గా మారబోతోందని, చికిత్సకోసం వచ్చేవారు ఇక్కడే ఉంటారని అందుకోసం 3స్టార్, 5స్టార్‌హోటల్స్ ఏర్పాటుకానున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఎర్రపాలెం వద్ద రూ.1000కోట్ల వ్యయంతో 150 ఎకరాల్లో నిర్మించనున్న ఇండో-యునైటెడ్ కింగ్‌డమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్(ఐయుఐహెచ్) మెడ్ సిటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బుధవారం విజయవాడ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో రిమోట్ కంట్రోల్ ద్వారా చంద్రబాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడులు రావడంతో పాటు నాలెడ్జ్‌లో యూనైటెడ్ కింగ్‌డమ్ బాగా అభివృద్ధి సాధించిందన్నారు. గతంలో బ్రిటిష్‌వారు మన రాష్ట్రంలో ధవళేశ్వరం ఆనకట్టనిర్మించారని, ప్రకాశంబ్యారేజీకి ముందున్న ఆనకట్ట కూడా నిర్మించారని,సంగం ఆనకట్ట నిర్మించారన్నారు. కింగ్స్ కాలేజీ హాస్పిటల్‌కి 200సంవత్సరాల చరిత్ర ఉందని, యూరప్ ప్రజలంతా దీనినే ఉపయోగించుకుంటారని అందుకే యూరప్ అంతా అమరావతికే వస్తుందన్నారు. విదేశాలలో చికిత్సకు ఖర్చు ఎక్కువ అవుతుందని మన దగ్గర తక్కువ అవుతుందని అందుకే ఇక్కడికి వస్తారని,దీని వల్ల ఇక్కడికి టూరిజం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆఫ్రికా తదితర దేవాల నుంచి కూడా రాష్ట్రానికి వైద్య చికిత్స నిమిత్తం వస్తారన్నారు. అమరావతిలో ఎయిమ్స్ ఆసుపత్రి, బిఆర్‌షెట్టి, అమృత్, ఎస్‌ఆర్‌ఎమ్, విట్ తదితర ప్రపంచ ప్రసిద్ధి చెందిన విద్యాలయాలు వస్తున్నాయన్నారు. ఇప్పటికే రాజధానిలో ఎస్‌ఆర్‌ఎమ్ క్లాసులు ప్రారంభించిందన్నారు. అంతేకాక ఇప్పటికే 13మెడికల్ కాలేజీలు వున్నాయని, అవి 20వరకు చేరే అవకాశం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా లేని విధంగా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ.2.5లక్షలు వైద్య ఖర్చులకు ఇస్తున్నామని, 1044 వ్యాధులకు వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య రక్ష ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువున వున్న కుటుంబాలకు, ఉద్యోగులకు, జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు అందించామన్నారు. చంద్రన్న చికిత్స ద్వారా 277వాహనాలు అందుబాటులో వున్నాయని, స్వాస్థ్య విద్యా వాహిని ద్వారా వైద్య విద్యా ర్థులు గ్రామాల్లో చికిత్స అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోయిన వారిని గౌరవంగా వారు ఇంటి వద్దకు తీసుకెళ్లేందుకు మహాప్రస్థానం వాహానం అందుబాటులో వుంచామన్నారు. అమరాతి రాజధానిలో ఇండో-యుకె ఇన్‌స్టిట్యూట్ రావడం చాలా సంతోష దాయకమన్నారు. యూరప్‌లోనే పెరెన్నికగల ఆసుపత్రిగాకింగ్స్ కాలేజీ ప్రసిద్ధిగాంచిందన్నారు. భారత్‌దేశంలో 11ప్రదేశాలలో ఏర్పాటు చేయడానికి 2015 నవంబర్‌లో ప్రధాని మోడీ బ్రిటన్ పర్యటన సందర్భంగా ఇరు దేశాల ఆధ్వర్యంలో ఐయుఐహెచ్ కార్యక్రమాన్ని చేపట్టాలని సంయుక్త ప్రకటనలో వెల్లడించారని తెలిపారు. అందుకనుగుణంగా కింగ్స్ కాలేజీ అధినేతలు నా వద్దకు రాగా అమరావతిలో 150ఎకరాల భూమి ఇస్తానని, తొలి దశలో 50ఎకరాల్లో 1000పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయను న్నారని తెలిపారు.

దేవాదుల ఆయకట్టు స్థిరీకరణకు తుపాకుల గూడెం ప్రాజెక్టు కీలకం



హైదరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త: శ్రీరాంసాగర్ రెండో దశ తుపాకుల గూడెం ప్రాజెక్టు పనులను 2018 జూన్ వరకు పూర్తిచేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్‌రావు అధికారులను ఆదేశించారు. బుధవారం జలసౌధలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్టేజ్-2, తుపాకుల గూడెం ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఇకపై ప్రతి వారం పనుల పురోగతిని సమీక్షించాలని మంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. తుపాకులగూడెం పూర్తయితేనే 10నెలల పాటు పంపలు నిరంతరాయంగా పనిచేస్తాయన్నారు. తుపాకులగూడెం వల్ల దేవాదుల ప్రాజెక్టులో ఆరు లక్షల ఎకరాల స్థిరీకరణ జరుగుతుందన్నారు. ఎస్‌ఆర్‌ఎస్‌పి రెండో దశ నుంచి పూర్వ నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాల్లో నాలుగు లక్షల ఎకరాలకు నీటిని అందించే పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. ఎస్‌ఆర్‌ఎపి స్టేజ్-2 కింద మొత్తం రూ.1321కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. 2005-2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎస్‌ఆర్‌ఎస్‌పి స్టేజ్-2 పరిధిలో 2.25లక్షల ఎకరాలను స్థిరీకరించిందని, మరో 1.75లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నారు. ఈ పథకం కింద నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉందన్నార. కాకతీయ ప్రధాన కాలువలో లైనింగ్ దెబ్బతినడం, పూడిక తీత వంటి కారణాలతో వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కరువు పీడిత ప్రాంతాల్లో భూములకు నీరందడం లేదని మంత్రి తెలిపారు. ఆయా ప్రాంతాల్లో సాగునీటిని అందించేందుకు ఈ మరమత్తు పనులను పూర్తిచేసి ఫీల్డ్ ఛానల్స్ అన్నింటిని ఉపయోగంలోకి తీసుకుని రావాలన్నారు. ఈ పథకంతో పాత నల్గొండ జిల్లాల్లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2,13,175 ఎకరాలకు, ఖమ్మం జిల్లాలో పాలేరు మధిర అసెంబ్లీ నియోజకవర్గాలలో 75,262 ఎకరాలకు, వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట, పాలకుర్తి, డోర్నకల్ నియోజకర్గాలలో 1,09,512 ఎకరాలకు సాగునీరందుతుందని గుర్తుచేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుఆయకట్టు చివరిభూములకు సాగునీరుఅందించాలని సిఎం కెసిఆర్ నడుం బిగించారన్నారు. స్థానిక ప్రజా ప్రతినిదులు, ఎంఎల్‌ఏ, ఎంపిల సహాకారంతో తీసుకుని బాటిల్‌నెక్స్ సమస్యలను పరిష్కరించాలన్నార. వచ్చే యేడాది కాళ్ళేరంతో ఎస్‌ఆర్‌ఎస్‌పిని కనెక్ట్ చేస్తున్నందున, ఈలోపు శ్రీరాంసాగర్ రెండో దశ పనులు పూర్తికావాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎల్‌ఎండికి ఎగువ దిగువ ప్రాంతాల్లో కాలువల్లో నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండాచూడాలన్నారు. శ్రీరాంసాగర్ నీరు ఇప్పటివరకు చూడని జయశంకర్ భూపాల్‌పల్లి, మహబుబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనితెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ ఈఎన్‌సి మురళీధర్, ఈఎన్‌సి అడ్మిన్ నాగేందర్‌రావుతో పాటు వివిధ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు

భార్యపై హత్యాయత్నానికి పాల్పడ్డ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలి కుటుంబసభ్యులు


చికిత్స పొందుతున్న పుష్పశ్రీ

శేరిలింగంపల్లి, అగస్టు 16 ప్రభాతవార్త: మియాపూర్‌లో ఓ దారుణం చోటుచేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీరయిన ఓ కసాయి భర్త కట్టుకున్న భార్య బట్టలు చింపి, గొంతుపై కాలితో తొక్కి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. హృదయవిదారక సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాదితురాలి తల్లిదండ్రుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం మండలం, కొండపాక గ్రామస్థురాలు పుష్పశ్రీ (26) విజయవాడకు చెందిన బ్రహ్మేశ్వర్ (30)లకు ఆరేళ్ల క్రితం వివాహమయ్యింది. మియాపూర్‌లోని ఫ్రెండ్స్‌కాలనీలో ప్రియాంక రెసిడెన్సీలో నివసిస్తున్న బ్రహ్మేశ్వర్ గచ్చిబౌలిలోని టీసీఎస్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కాగా పిల్లలు పుట్టడంలేదని వేధిస్తున్నాడని, పిల్లలు పుట్టకపోవడానికి లోపం అల్లుడిదే అయినప్పటికీ తమ బిడ్డను చిత్రహింసలు పెడుతున్నాడని తల్లిదండ్రులు తెలిపారు. మంగళవారం రాత్రి కూడా బార్యను విచక్షణారహితంగా కొట్టి, బట్టలు చింపేసి, కిందపడేసి గొంతుపై కాలితో తొక్కి చనిపోయిందని నిర్ధారించుకుని పారిపోయాడని చెప్పారు. కాగా అనుమానం వచ్చిన పక్కింటి వాళ్లు పుష్పశ్రీ తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం తెలియజేటంతో కృష్ణానగర్‌లో ఉంటున్న సోదరునికి సమాచారం అందించారు. బుదవారం ఉదయం వచ్చి మదీనగూడలోని మైత్రీనగర్‌లో గల శ్రీకర అసుపత్రిలో పుష్పశ్రీని చేర్పించారు. నిన్ను చంపేస్తానని, నీవాళ్లందరినీ చంపేస్తానని, ఎవరేం చెసుకుంటారో చేస్తానని తరచూ బెదిరించేవాడని బాదితురాలు పుష్పశ్రీ తెలిపింది. తండ్రి మోహన శంకరరావు పిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో గొర్రెల పంపిణీ అస్తవ్యస్తం

గొర్రెలు, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: రాష్ట్రంలో గొల్ల, కుర్మలకు పంపిణీ చేస్తున్న గొర్రెలు అస్తవ్యస్తంగా ఉంటున్నాయని ఇందులో అంతులేని అవినీతి జరుగుతోందని వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. వెంకట్రాములు విమర్శించారు. అవినీతిని అరికట్టేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని గొర్రెలు, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు కాల్వ నర్సయాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని వెంకట్రామ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా, గొర్రెల పెంపకం దారుల ద్వారానే గొర్రెలు కొనుగోలు చేయాలని, మధ్యదళారీ వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. ప్రచార ఆర్భాటానికే కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం మాని పెంపకం వృత్తిదారుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. కాల్వ నర్సయాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాల్లోని గొల్ల కుర్మలకు వడ్డీలేని రుణాలిచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని, 5 సంవత్సరాలు నిండిన వారికి నెలకు రూ.3 వేలు, పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సబ్‌ప్లాన్ సాధన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ పాండురంగాచారి, గొర్రెల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శ్రీరాములు, నాయకులు శ్రవణ్‌కుమార్, కటికరెడ్డి బుచ్చన్నయాదవ్, దాసరియాదమ్మ, బి.యాదగిరి, వి.యాదమ్మ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

రెండోవిడత మెడికల్ సీట్ల కేటాయింపు

వెబ్‌సైట్‌లో పెట్టని అధికారులు..అయోమయంలో విద్యార్థులు!

హైదరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్, డెంటల్ కాలేజీల్లో ఎంబిబిఎస్, బిడిఎస్ రెండో విడత సీట్లను బుధవారం కేటాయించారు. ఈమేరకు ఆయా విద్యార్థుల సెల్‌ఫోన్లకు అధికారులు సమాచారం అందించారు. కానీ అధికారికంగా కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో పెట్టకపోవడడంతో సీట్లురాని విద్యార్థుల్లో అందోళణ..అయోమయం నెలకొంది. ఈ రెండోవిడతలో ఎంబిబిఎస్ సీట్లు..216..డెంటల్ సీట్లు 241 కేటాయించారు. వీరు ఈనెల 19వతేదీవరకు సీట్లుకేటాయించిన ఆయా మెడికల్‌కాలేజీల్లో జాయినింగ్ రిపోర్టుఇవ్వాలని హెల్త్ యూనివర్సిటీ సూచించింది. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత మూడో విడత సీట్ల కేటాయింపు ఉంటుందని సదరు అధికారులు చెబుతున్నారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీలలో ఏ కేటగిరిలో 1700 ఎంబిబిఎస్ సీట్లు ఉన్నాయి. వీటిలో మొదటి విడతలో సీట్ల కేటాయించగా..రెండో విడతలో 447 సీట్లను కేటాయించారు. ఇక బి కేటగిరిలో మొదటి విడత పూర్తయ్యాక 137 మెడికల్, 134 డెంటల్ సీట్లు మిగిలాయి. వీటిని కూడా రెండోవిడతలో భర్తీ చేయడానికి చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉంటే ఈ సీట్ల కేటాయింపులో జరుగుతోన్న తీవ్ర జాప్యం..కేటాయించిన తర్వాత సదరు సమాచారాన్ని వెబ్‌సైట్‌లో పెట్టకపోవడంపై అటు తల్లిదండ్రులు..ఇటు విద్యార్థులు అధికారులపై తీవ్రంగా మండి పడుతున్నారు.

బాసర అమ్మవారి విగ్రహం మాయమైన ఘటనపై విచారణకు ఆదేశం

విచారణాధికారిగా ఆర్జేసి కృష్ణవేణి

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార: తెలంగాణలో సంచలనం సృష్టించిన ప్రఖ్యాత బాసర ఆలయంలో అమ్మవారి విగ్రహం మాయమైన ఘటనపై విచారణకు దేవాదాయ శాఖ ఆదేశించింది. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్‌కుమార్‌తో పాటు రుత్విక్కుడు ప్రణవ్ శర్మను కూడా సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా బుధవారం ఆలయంలో పనిచేస్తున్న మరో అర్చకుడిని కూడా సస్పెండ్ చేసింది. మరోవైపు, అసలు అమ్మవారి విగ్రహం ఎక్కడే ఉందనే విషయంపై సస్పెన్స్ ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆర్జేసీ కృష్ణవేణిని ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని ఆదేశించింది. ఘటన ఎలా జరిగింది ? దీనికి బాధ్యులు ఎవరు ? అనే విషయాలపై లోతైన దర్యాప్తు జరిపి నెల రోజుల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఈమేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఐటిఐఆర్‌పై అంత నిర్లక్ష్యమా?


నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారు, మంత్రి కెటిఆర్ లేఖపై అనుమానాలు: పిసిసి ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్

హైదరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త: తెలంగాణాలో నిరుద్యోగులు ఉద్యోగుల కోసం పడిగాపులు కాస్తుంటే లక్షలాది మంది ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉన్న ఐటిఐఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కి, నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్ విమర్శించారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఐటి శాఖ మంత్రిగా ఉన్న పొన్నాల లక్ష్మయ్య, కేంద్రం 18శాఖల నుంచి అనుమతితో ఎంతో శ్రమించి ప్రాథమికంగా, సాంకేతికంగా అన్ని పనులు పూర్తిచేసినా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఫలితంగా లక్షలాది మంది నిరుద్యోగుల పొట్టకొట్టిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో మంజూరైన పథకాన్ని కొనసాగిస్తే ఆ పాలకులకు మంచి పేరు వస్తుందన్న కారణంతో మంత్రి కెటిఆర్ ఐటిఐఆర్‌పై నిర్లక్ష్యం చేశారన్నారు. 50వేల ఎకరాల్లో 2.19లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చేలా హైదరాబాద్‌కు నాలుగు దిక్కులా ఐటి అభివృద్ధి జరిగేలా ఎంతో ప్రణాళికలతో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ పథకాన్ని చేపడితే టిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా పాడుచేసిందన్నారు. 2013లో ఈ పథకం కేంద్రం మంజూరీ చేస్తే అధికారంలోకి వచ్చిన టిఆర్‌ఎస్ మూడు సంవత్సరాల్లో మత్తులో ఉండి ఇప్పుడు కేంద్రానికి లేఖ రాయడం నిరుద్యోగులను మోసం చేయడమేన న్నారు. 15లక్షల మంది సాంకేతిక నిపుణులకు నేరుగా ప్రత్యక్ష ఉద్యోగాలు, మరో 60లక్షల మందికి పరోక్ష ఉపాధి లభించే ఎంతో గొప్ప పథకాన్ని టిఆర్‌ఎస్ నాశనం చేసిందన్నారు. దీనిపై టిఆర్‌ఎస్ పాలకులు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. టిఆర్‌ఎస్ నాయకులు కమిషనర్లు దండిగా తెచ్చి పెట్టే మిషన్ భగీరథ పథకంలో పావువంతం ఈ పథకాన్ని కేటాయిస్తే యేడా 50వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చేవన్నారు. కేంద్రానికి మంత్రి రాసిన లేఖలో అనుమానాలు ఉన్నాయన్నారు. కేంద్రంపైనే ఒత్తిడి చేసినట్లు లేదని, పథకం అటకెక్కినట్టేనా అంటూ ఎద్దేవా చేసిన, దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.

టిడిపికి 'పవన్' షాక్

తటస్థంగా ఉంటామన్న జనసేన

నంద్యాల, కాకినాడ ఎన్నికలపై ప్రభావం



బల్లేపల్లి శ్రీనివాసరావు / అమరావతి

జనసేన పార్టీ వ్యవస్థాపకులు సినీ హీరో పవన్ కల్యాణ్ తెలుగుదేశం పార్టీకి ఊహించని షాక్ ఇచ్చారు. ఉప ఎన్నికల్లో గట్టెక్కేందుకు జనసేనాని చేయూతనిస్తాడని ఆశిస్తుండగా తామెవరికీ మద్దతు ఇవ్వబోమని, ఎవరైనా జనసేనమద్దతు తమకేఅని చెప్పినా నమ్మవద్దంటూ కార్యకర్తలు, అభిమానులకు పిలుపునివ్వడం ఊహించని పరిణామం. తమపార్టీ నిర్మాణం ఇంకాపూర్తి కాలేదని, 2019 ఎన్నికల్లోనే పోటీచేస్తామని, ఈలోగా ఏఎన్నికల్లో తాము పోటీచేసేది లేదని, ఏ పార్టీకిమద్దతు ఇచ్చేది కూడా ఉండదంటూ పవన్‌కల్యాణ్ తెగేసి చెప్పడం ప్రధానంగాఅధికార పార్టీకి మింగుడు పడని అంశం. పాలక సంస్థలు మొదలు, ఏ ఎన్నికలు జరపడానికి ఇష్టం చూపని టిడిపికి నంద్యాల ఉపఎన్నికల అనివార్యమైంది. 2014లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించి, కొద్దిరోజుల తర్వాత టిడిపిలో చేరిన భూమానాగిరెడ్డి హఠాన్మరణం చెందడంతో నంద్యాల ఉపఎన్నికల ప్రకటన వెలువడిన విషయం తెలిసిందే. ఉపఎన్నికల తప్పనిసరైన నేపథ్యంలో ఇక్కడగెలుపుపై దృష్టిసారించిన అధికారపార్టీ విజయం సాధించేందుకు పూర్తిశక్తి సామర్థ్యాలను ఉపయోగిస్తుంది. గడచిన మూడు సంవత్సరాల పాలనకు రిఫరెండంగా మారిన ఈఎన్నికల్లో విజయం సాధించి, ప్రతిపక్షాలకు ధీటైన సమాధానం చెప్పాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో సగమంది పైగా నంద్యా లలోనే మకాం పెట్టి ఎన్నికలను పర్యవేక్షిస్తున్నారు. ఎంపీలు, శాసన సభ్యులు, వివిధ కులాలకు సంబంధించిన నాయకులు రంగంలోదిగారు. రాష్ట్రవ్యాప్తంగా పలువురుచురుకైన కార్యకర్తలను కూడా నంద్యాలకు పంపించి భారీగా ప్రచారం, ప్రతి ఓటరును కలుసుకుంటూ తమ వైపు ఆకర్షించేందుకు, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలుపించుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. విజయానికి కలిసివచ్చే ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకుండా వ్యూహాత్మకంగా పనిచేస్తున్న తెలుగుదేశం పవన్‌కల్యాణ్‌పై కూడా ఆశలు పెట్టుకుంది. 2014 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మద్దతుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ, ఉప ఎన్నికల్లో కూడా పవన్ సహాయం ఉంటుందని ఆశించింది. కాపు ఓటర్లు ఎక్కువగానే ఉన్న నంద్యాలలో వారితోపాటు, వివిధ సామాజిక వర్గాల్లో ఉన్న పవన్‌కల్యాణ్ అభిమానాలు, జనసేన కార్యకర్తలను తమవైపు తిప్పుకునేందుకు తెలుగుదేశం ప్రయత్నించింది. పవన్ మద్దతు తమకే ఉండబోతుందని బాగానే ప్రచారం చేసింది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి కుమార్తె భూమా అఖిలప్రియ మరో ముందడుగువేసి తమ తల్లిదండ్రులతో పవన్‌కల్యాణ్‌కు అనుబంధం ఉందని, ఆయన మద్దతు తమకే ఉంటుందని కూడా చెప్పారు. తీరా పోలింగ్‌కు వారం రోజుల గడవు మాత్రమే ఉన్న సమయంలో ఊహించని విధంగా పవన్‌కల్యాణ్ చేసిన ప్రకటన తెలుగుదేశం వర్గాల్లో కలకలం సృష్టించింది.

కథ అడ్డం తిరిగింది

ఓ వైపు రాష్ట్రంలో నంద్యాల శాసనసభ ఉప ఎన్నికల సందడి జరుగుతుండగా ఇటీవలనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉద్దానం కిడ్నీ బాధితులను సమస్యను చర్చించేందుకు హార్వర్డ్ విశ్వవిద్యాలయం వైద్యప్రముఖులతో కలసి రాష్ట్రరాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుతో భేటీఅయ్యారు. ఈ సందర్భంగా పవన్‌కు ముఖ్యమంత్రి ప్రత్యేక మర్యాదలు చేశారు. ఆ తర్వాత చాలా సేపు పవన్, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా మంతనాలు సాగించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులకు సంబంధించిన అంశాలపై కూడా చర్చ జరిగిందన్న ప్రచారం కూడా జరిగింది. ఆ భేటి అనంతరం విజయవాడలో జరిగిన మీడియా సమావేశంలోనూ ఉత్సాహంగా పాల్గొన్న పవన్ నంద్యాల ఉప ఎన్నికల అంశాన్ని ప్రస్తావించారు.

కాపులను బిసి జాబితాలో కలిపితే బిసిలకు తీరని అన్యాయం

బిసి సంఘాల కోర్ గ్రూపు సమావేశం హెచ్చరిక

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: ఎపి ప్రభుత్వం కాపులను బిసి జాబితాలో కలిపితే బిసిలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇది చారిత్రక తప్పిదమవుతుందని దీనిని గట్టిగా వ్యతిరేకిస్తామని జాతీయ బిసి సంక్షేమ సంఘం కోర్ గ్రూపు కమిటీ సమావేశం హెచ్చరించింది. బుధవారం జరిగిన అత్యవసర సమావేశానికి ఎమ్మెల్యే, సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు గుజ్జకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కృష్ణయ్య ప్రసంగిస్తూ కాపులకు కేవలం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు మాత్రమే కల్పిస్తామని రాజకీయ రిజర్వేషన్లు (స్థానిక సంస్థల)కు కల్పించబోమని సిఎం చంద్రబాబు ప్రకటించారు కానీ..ఇది ఆచరణలో సాధ్యం కాదన్నారు. ఎందుకంటే ఉమ్మడి ఏపిలో మైనార్టీలను బిసి జాబితాలో కలిపినపుడు వీరికి విద్యా, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు కల్పించేవిధంగా జీవో జారీ చేశారు కానీ ఆతర్వాత కొందరు మైనార్టీలు కోర్టుకెళ్లి స్థానికసంస్థల్లో కూడా బిసి కోటా కావాలని కేసులు వేశారన్నారు.

వాటర్‌షెడ్ పథకాల అధ్యయనం

కర్ణాటకకు వెళ్లిన 35 మంది అధికారుల బృందం

హైదరాబాద్, ఆగస్టు 16 ప్రభాతవార్త: రాష్ట్రంలో నీరాచల్ వాటర్ షెడ్ పథకం అమలు మరింత సమర్థవంతంగా అమలు జరగాలని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నీతు ప్రసాద్ కోరారు. బుధవారం కర్నాటక వెళ్తున్న బృందానికి జెండా ఊపారు. నీరు లభ్యతగా తక్కువగా ఉన్న ప్రాంతాలాకు మార్గదర్శకంగా మారాలని కోరారు. వాటర్‌షెడ్ కార్యక్రమాలలో పనిచేస్తున్న అధికారులను క్షేత్రస్థాయి సందర్శన కోసం కర్నాటక రాష్ట్రంలోని కామరాజ్‌నగర్ జిల్లాలోని హావారే సుజల షెడ్ పథకానికి అమలు పరిచిన కార్యక్రమాలను పరిశీలించి, వాటి ఫలితాలను తెలుసుకునేందుకు 35 మంది అధికారుల బృందం మొదటి విడదగా నాలుగు రోజుల పాటు బుధవారం బయలు దేరి వెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి శాఖ అమలు చేస్తున్న వివిధ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన కార్యక్రమంలో అమలవుతున్న సమగ్ర వాటర్ షెడ్ యాజమాన్య పథకంలో భాగంగా నిరాంచల్‌జాతీయ వాటర్ షెడ్ పథకం అనే కార్యక్రమం కూడా తెలంగాణలో అమలు చేస్తున్నారు. ఐడబ్లుఎంపి వాటర్ షెడ్ కార్యక్రమాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని శాస్త్రీయ పద్ధతిలో ఉపయోగించి తద్వారా వ్యవసాయ ఉత్పత్తులు పెంచడానికి ఉపయోగపడనుంది. ప్రస్తుతం ఆరు జిల్లాల నుంచి మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, జోగులాంబ, గద్వాల్, సూర్యపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల నుంచి వాటర్‌షెడ్ కార్యక్రమాలలో పనిచేస్తున్న అధికారులకు క్షేత్రస్థాయిలో సందర్శన కోసం క్నాటక రాష్ట్రంలోని ఇదివరకే అమలు పరిచిన కార్య క్రమాలను చూసి దాని ఫలితాలను తెలుసుకునేందుకు మొదటి బ్యాచ్‌లో 35 మంది బయలుదేరి వెళ్లారు.

ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల అహ్వానం

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: బీసీ స్టడీ సర్కిల్‌లో సివిల్ సర్వీసెస్ శిక్షణ తీసుకునే అభ్యర్థులకు పేపర్-1, పేపర్-2 లకు సంబంధించిన సబ్జెక్టులు బోధించుటకు అర్హత, అనుభవం కలిగిన ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులను ఆహ్వానించారు. ఈ మేరకు స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి గల ఫ్యాకల్టీ తమ బయోడేటాతో డైరెక్టర్, బీసీ స్టడీ సర్కిల్, రోడ్ నంబర్-8 లక్ష్మినగర్ కాలనీ, సైదాబాద్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ 040-24071178 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ఆగష్టు 22న ఎస్సీ సంక్షేమ కమిటీ సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: షెడ్యూల్డు కులాల సంక్షేమ కమిటి సమావేశం అసెంబ్లీలోని కమిటీహాలులో ఆగష్టు 22న జరుగుతుందని అసెంబ్లీ కార్యదర్శి డా.ఎస్.రాజా సదారాం తెలిపారు. తెలంగాణ రోడ్డు రవాణ సంస్థలో ఎస్సిలకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇతర అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును ఈ సమావేశంలో చర్చించనున్నారు.

దేశంలో 30 నగరాల్లో జరుగనున్న రిలయన్స్ జాతీయ ఫుట్‌బాల్ టోర్నీ

5 నెలల పాటు 3వేల విద్యాసంస్థల నుంచి 60వేల మంది పాల్గొననున్న చిన్నారులు



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: రిలయన్స్ ఫౌండేషన్ యూత్ స్పోర్ట్స్ (ఆర్ఎఫ్‌వైఎస్) జాతీయ ఫుట్‌బాల్ టోర్నమెంటు రెండో సీజన్ ప్రారంభమైంది. సమీప భవిష్యత్తులో భారత్‌ను బహుళ క్రీడల దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బుధవారం కోచిలో ఆర్ఎఫ్‌వైఎస్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ ఈ టోర్నీని ప్రారంభించారు. కోచిలోని రాజగిరి పబ్లిక్ స్కూల్‌లో వందలాది మంది పాఠశాల విద్యార్థుల కేరింతలనడుమ భారత స్ట్రైకర సి.కె.వినీత్‌తో కలిసి నీతా అంబానీ ఈ సీజన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. దేశంలోని 30 నగరాల్లో జరిగే ఈ టోర్నీకి ఆమె శ్రీకారం చుట్టారు."రిలయన్స్ ఫౌండేషన్ యూత్ స్పోర్ట్స్ పాఠశాలలు, కళాశాలల్లో క్రీడా స్ఫూర్తిని పెంచుతుంది. ఆర్ఎఫ్‌వైఎస్ ద్వారా ఏకీకృత క్రీడా వ్యవస్థను రూపొందించడమే మా లక్ష్యం. దీనిలో భాగంగా ఒలింపిక్ ప్రధాన క్రీడలన్నింటికీ సంపూర్ణ ప్రణాళిక మా దగ్గర ఉంది. దేశంలోని యువతకు క్రీడల ద్వారా తగిన అవకాశాలు కల్పించాలని కోరుకుంటున్నాం" అని నీతా అంబానీ అన్నారు.

దేశంలో గ్రామీణ స్థాయి నుంచి ఆటను ప్రోత్సహించడంలో ఆర్ఎఫ్‌వైఎస్ అతిపెద్ద టోర్నీగా అవతరించనుంది. వచ్చే ఐదు నెలల్లో 3000 విద్యాసంస్థల నుంచి 60వేలకు పైగా చిన్నారులు ఈ టోర్నీలో పాల్గొననున్నారు. తొలి ఏడాది 8 ఐఎస్ఎల్ జట్ల వేదికల్లో ప్రారంభమైన ఈ టోర్నీ ఈసారి బెంగుళూరు, అహ్మదాబాద్, షిల్లాంగ్, ఐజ్వాల్, ఇంఫాల్, హైదరాబాద్, జంషెడ్‌పూర్‌లలో కూడా జరగనుంది. ఫుట్‌బాల్‌లో ప్రతిభకు పెట్టింది పేరైన కేరళ, గోవాలలోని ప్రతి పాఠశాల, కళాశాలకు ఆర్ఎఫ్‌వైఎస్ 2016-18 సీజన్ విస్తరించింది. కోచీలోని నిర్మల కళాశాలకు చెందిన 20ఏళ్ల అజిత్ శివన్ ఐఎస్ఎల్‌లో కేరళ బ్లాస్టర్స్‌లోకి అడుగుపెట్టడం ఆరంభోత్సవంలో ఆకట్టుకుంది."గత ఏడాది ఆర్‌శ్రీప్‌వైఎస్‌లో అజిత్ సత్తా చాటాడు. అతను నాణ్యమైన ఆటగాడినని నిరూపించాడు. వెంటనే బ్లాస్టర్‌స అతడిని ఎంపిక చేసుకుంది. భవిష్యత్తులో మరింత మంది అజిత్ శివన్‌లను వెలుగులోకి తీసుకొస్తాం. గ్రామీణ స్థాయిలో క్రీడల్ని బలోపేతం చేయడమే మా లక్ష్యం" అని నీతా అంబానీ గర్వంగా ప్రకటించారు. ఆర్ఎఫ్‌వైఎస్ జాతీయ ఫుట్‌బాల్ టోర్నీ నాలుగు విభాగాల్లో జరుగుతోంది. జూనియర్ బాలురు, సీనియర్ బాలురు, సీనియర్ బాలికలు, కళాశాల బాలురు విభాగాల్లో పోటీలు ఉంటాయి. ప్రతినగరంలో ప్రీ క్వాలిఫయింగ్ రౌండ్‌లతో పోటీలు ప్రారంభమవుతాయి. అందులో సత్తాచాటిన జట్టు మెయిన్ డ్రాలో బరిలో దిగుతాయి. విజేతలుగా నిలిచినజట్లు జాతీయ స్థాయిలో తలపడతాయి. మెయిన్ డ్రా నుంచి ఫైనల్స్ వరకు మ్యాచ్‌ల వీడియో ఫుటేజీలను రిలయన్స్ ఫౌండేషన్ యూత్ స్పోర్ట్స్ అందుబాటులో ఉంచనుంది. దేశ వ్యాప్తంగా ఉన్న సహజసిద్ధమైన ప్రతిభావంతుల్ని గుర్తించడానికి ఇదెంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా వీడియో ఫుటేజీలను సాంకేతిక విశ్లేషణ కోసం పంపిస్తారు. ఇలా చేయడం ద్వారా ప్రారంభ దశలోనే విద్యార్థుల లోపాల్ని సరిదిద్దవచ్చు. దేశంలో గ్రామీణ స్థాయిలో క్రీడా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు చిన్నారులు, యువత క్రీడల పట్ల ఆకర్షితులవడానికి ఈ టోర్నీ దోహదం చేయాలన్నది అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యురాలు నీతా అంబానీ ఆశయం. ప్రతి చిన్నారి తన ప్రతిభను సానబెట్టుకోవడానికి బడికో వేదిక కావాలన్నది ఆమె లక్ష్యం.

మైదానంలోకి శ్రీశాంత్



న్యూఢిల్లీ: స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణలతో నిషేధానికి గురై నాలుగేళ్లు క్రికెట్‌కి దూరమైన భారత ఫాస్ట్ బౌలర్ శ్రీశాంత్ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. సహచర క్రికెటర్లు అతడి పునరాగమనాన్ని గులాబీలు అందించి స్వాగతించారు.

కోచి వేదికగా జరిగిన ఓ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో జట్టుకి కెప్టెన్‌గా వ్యవహరించిన శ్రీశాంత్ స్థానిక అభిమానుల్ని అలరిస్తూ బౌలింగ్ చేశాడు. ఈ ఫాస్ట్ బౌలర్ క్రికెట్ ఓనమాలు నేర్చుకున్న ఈ మైదనాంలోనే మళ్లీ పునరాగమనం చేస్తుండటంతో పెద్దసంఖ్యలో అభిమానులు మ్యాచ్‌ని చూసేందుకు వచ్చారు. మైదనాంలోకి మళ్లీ వచ్చినందుకు చాలా హ్యాపీగా ఉంది. ఇక్కడే నేను క్రికెట్ నేర్చుకున్నాను. త్వరలో పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించి దేశవాళీ మ్యాచ్‌లు అనంతరం టీమిండియాకి ఆడాలనేది నా ఆశ అని శ్రీశాంతో వెల్లడించారు.

2013 ఐపిఎల్ సీజన్‌లో ఫిక్సింగ్ ఆరోపణలు రావడంతో శ్రీశాంత్‌ని బిసిసిఐ జీవితకాలం నిషేధించింది. అయితే...ఢిల్లీ పోలీసులు ఫిక్సింగ్‌పై సరైన సాక్ష్యాధారాలను కోర్టుకి సమర్పించలేకపోవడంతో అతను నిర్దోషిగా బయిటపడ్డాడు. కానీ...బిసిసిఐ మాత్రం నిషేధాన్ని తొలగించకపోవడంతో ఈ ఫాస్ట్ బౌలర్ కేరళ హైకోర్టుని ఆశ్రయించి విజయం సాధించాడు.

మారడోనాతో మ్యాచ్‌కు గంగూలీ సై



కోల్‌కతా: టీమిండియా మాజీ సారథి సౌరవ్ గంగూలీ 1986 ఫిఫా ప్రపంచకప్ విజేత డిగో మారడోనాతో కలిసి ఛారిటీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడనున్నాడు. మ్యాచ్ ఫర్ యూనిటీ పేరుతో కోల్‌కతాలోని బర్సాత్‌లో అక్టోబర్ 2న ఈమ్యాచ్ నిర్వహిస్తారు. భారత హాకీ జట్టు మాజీ సారథి ధన్‌రాజ్ పిళ్లై, బెంగాలీ నటుడు అబిర్‌ఛటర్జీ, క్రికెటర్లు మనోజ్ తివారీ, దీప్‌దాస్ గుప్తా ఈపోరుకు అందుబాటులో ఉంటారు. మారడోనా అక్టోబర్ 2నుంచి 4వ తేదీ వరకు కోల్‌కతాలో బస చేస్తారు. మోహన్ బగాన్ క్లబ్ ఫార్వర్డ్ సోనీ నోర్డె, మాజీ ఆటగాళ్లు చిమ ఒకెరీ, జోస్ రిమరెజ్, ఒడాఫా ఒకిలె, భారత ఫుట్‌బాల్ మాజీ ఆటగాళ్లు ప్రసూన్ బెనర్జీ, కార్ల్టన్ చప్‌మన్; దీపెందు విశ్వాస్...మారడోనాతో కలిసి మ్యాచ్ ఆడతారు. బైచుంగ్ భుటియాను నిర్వాహకులు ఆహ్వానించగా అతడింకా తన సమ్మతి తెలపలేదు. ఛారిటీ మ్యాచ్ ప్రారంభమైన అరగంట తర్వాత ఫుట్‌బాల్‌యేతర ఆటగాళ్లను గేమ్‌లోకి ఆహ్వానిస్తారని సమాచారం.

సెహ్వాగ్ బాటలో ధోనీ



కొలంబో: భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాళ్లు సౌరవ్ గంగూలీ, వివిఎస్ లక్ష్మణ్, యువరాజ్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్ బాటలో మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోని కూడా పయనిస్తున్నాడు. ఇంతకీ ఏ బాట అన్నది అర్థంకాలేదా...! క్రికెట్ అకాడమీని ప్రారంభించడంలో ఔను..ధోని త్వరలో ఓ క్రికెట్ అకాడమీని ప్రారంభించబోతున్నాడు. కాకపోతే అది ఇండియాలో కాదు దుబాయ్‌లో.. దుబాయ్ పసిఫిక్ స్పోర్ట్స్ క్లబ్ (పిఎస్‌సి)తో సంయుక్తంగా కలిసి ధోనీ ఈ అకాడమీని నెలకొల్పనున్నాడు. దీనికి ధోనీనే బ్రాండ్ అంబాసిడర్.

ధోనీతో కలిసి పనిచేసేం దుకు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నట్లు ఈ సందర్భంగా పసిఫిక్ వెంచర్స్ ప్రతినిధి పర్వేజ్ ఖాన్ తెలిపారు. ఈ అకాడమీకి 'ఎమ్ఎస్ ధోనీ క్రికెట్ అకాడమీ' పేరును పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. యూఏఈలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే ఎహెస్‌డిసిఏపై ధోని సర్వహక్కులు కలిగి ఉంటాయని , ఓ క్రికెటర్‌తో కలిసి కొత్త ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం ఇదే మొదటిసారని ఖాన్ అన్నారు. క్రికెట్ అకాడమీ ఏర్పాటు కోసం పిఎస్‌సితో కలిసి పనిచేయడం పట్ల ధోనీ సంతోషం వ్యక్తం చేశాడు.

భారత్‌తో వన్డే సిరీస్ కోసం లంక జట్టు ప్రకటన



కొలంబో: భారత్ చేతిలో 0-3తేడాతో టెస్టు సిరీస్ చేజార్చుకున్న శ్రీలంక కనీసం వన్డే సిరీస్‌లోనైనా గట్టిపోటీనివ్వాలని ఆశిస్తోంది. ఆగస్టు 20 నుంచి ఐదు వన్డేలు, ఒక టీ20 మ్యాచ్ జరగనున్ననేపథ్యంలో తాజాగా శ్రీలంక వన్డే జట్టుని ప్రకటించింది. ఇటీవల ముగిసిన జింబాబ్వే పర్యటనలో 2-3 తేడాతో సిరీస్ ఓటమికి బాధ్యత వహిస్తూ వన్డే కెప్టెన్సీ నుంచి మాథ్యూస్ తప్పుకున్న విషయం తెలిసిందే. దీంతో తాజాగా ఉపుల్ తరంగకి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన శ్రీలంక 15మందితో కూడిన జట్టుని ప్రకటించింది. ఈ జట్టులోని సీనియర్ పేసర్ మలింగకి ఛాన్స్ ఇచ్చిన సెలెక్టర్లు...అనూహ్యంగా టెస్టు కెప్టెన్ దినేశ్ ఛండీమాల్‌ని విశ్రాంతి పేరుతో పక్కనపెట్టారు. యువక్రికెటర్ విశ్వ వన్డేల్లోకి ఆరంగేట్రం చేయనున్నాడు. భారత్‌తో టెస్టుల్లో ఆశించిన మేర రాణించలేకపోయినా... యువ క్రికెటర్లకి మరో అవకాశమివ్వాలనే ఆలోచనతో సెలెక్టర్లు కొంతమందిని వన్డేజట్టులోనూ కొనసాగించారు.

వన్డే జట్టు: ఉపుల్ తరంగ (కెప్టెన్), మాథ్యూస్, డిక్వెలా, గుణతిలక, మెండిస్, కపుగెదర, మిలింద, పుష్పకుమార, ధనుంజయ, సండకన్, తిసార పెరీరా, హాసరంగ, లసిత్ మలింగ, చమీరా, విశ్వ

ఒకే ఓవర్‌లో 40 పరుగులు



న్యూఢిల్లీ: టీ20 ప్రపంచకప్ ఫైనల్లో వెస్టిండీస్ విజయానికి చివరి ఓవర్‌లో 19 పరుగులు అవసరం కాగా...ఇంగ్లాండ్ బౌలర్ బెన్‌స్టోక్స్ బౌలింగ్‌లో కార్లోస్ బ్రాత్‌వైట్ భీకరంగా 6, 6, 6, 6 బాదేసి ఔరా అనిపించాడు. భారత మాజీ కెప్టెన్ ధోనీ సైతం...ఎన్నో సార్లు మ్యాచ్‌ల్ని చివరి ఓవర్‌లో వరుసగా సిక్సర్లతో గెలుపుగా ముగించాడు. తాజాగా ఆక్స్‌ఫర్డ్‌షైర్ క్రికెట్ అసోసియేషన్ మ్యాచ్‌లో డార్క్‌స్టర్ జట్టు విజయానికి చివరిఓవర్‌లో 35 పరుగులు అవసరం అయ్యాయి. ప్రతి బంతికి సిక్సర్ బాదితే తప్ప ఆ జట్టు గెలుపొందనని...చివరి ఓవర్‌లో ఆ తరహా హిట్టింగ్ ఇప్పటివరకు సాధ్యం కాలేదని ప్రత్యర్థి స్విన్‌బ్రూక్ టీమ్ హ్యాపీగా ఉంది. ఆఖరి ఓవర్‌లో 35 పరుగులు సాధించడం అసాధ్యమని అందరికీ తెలుసు. అది కూడా లక్ష్యచేధనలో....పైగా ఆఖరి ఓవర్..అందరూ అదే అనుకున్నారు. కానీ, చరిత్ర గుర్తుంచుకోదగ్గ అద్భుతమే జరిగింది. ఆచివరి ఓవర్‌లో 40 పరుగులు వచ్చాయి. దీంతో ఓటమి అంచుల దాకా వెళ్లిన డార్క్‌స్టర్ జట్టు 40పరుగులు పిండుకుని విజయ కేతనం ఎగురవేసింది. ఇంతకీ ఇది ఎక్కడ చోటు చేసుకుందంటే ఆక్స్‌ఫర్డ్ క్రికెట్ అసోసియేషణ నిర్వహించిన ఓ మ్యాచ్‌లో ఇది సాధ్యమైంది. ఓ క్లబ్ మ్యాచ్‌లో భాగంగా స్విన్‌బ్రూక్ - డార్క్‌స్టర్ మధ్య మ్యాచ్ నిర్వహించారు. తొలుత బ్యాటింగ్ చేపట్టిన స్విన్‌బ్రూక్ నిర్ణీత ఓవర్లలో 239 పరుగులు చేసింది. 240 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన డార్క్‌స్టర్ తడబడింది. దీంతో ఆఖరి ఓవర్‌లో 35 పరుగులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, అనూహ్యంగా ఆ ఓవర్‌లో డార్క్‌స్టర్ జట్టు 40 పరుగులు సాధించి స్విన్‌బ్రూక్ ఆశలపై నీళ్లు చల్లింది.

ఇంతకీ ఒకే ఓవర్‌లో 40పరుగులు ఎలా వచ్చాయంటే....మొదటి బంతి నోబాల్ విసరడంతో అదికాస్త సిక్స్‌గా వెళ్లింది దీంతో 7 పరుగులొచ్చాయి. తర్వాత బంతికి సిక్స్,దీంతో ఒక బంతి ముగిసేసరికి డార్క్‌స్టర్ 13 పరుగులొచ్చాయి. రెండో బంతి డాట్‌బాల్... దీంతో ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. 4బంతుల్లో 22 పరుగులు అవసరం అయ్యాయి. మూడో బంతి ఫోర్.. మళ్లీ నాలుగోబంతి నోబాల్...అది కాస్తా ఫోర్‌గావెళ్లడంతో ఐదు పరుగులొచ్చాయి. దీంతో మరోసారి వేసిన నాలుగో బంతిని బ్యాట్స్ మెన్ సిక్స్‌కొట్టాడు. ఇక్కడ...ఒక బంతికే 11 పరుగులొచ్చాయి. ఇక చివరి రెండు బంతుల్ని బ్యాట్స్‌మెన్ కళ్లు చెదిరే రీతిలో సిక్సర్లుగా మలచడంతో ఏకంగా 40 పరుగులొచ్చాయి. ఈ వార్తని బిబిసి.కామ్ ప్రత్యేకంగా పబ్లిష్ చేసింది.



బుధవారం హైదరాబాద్‌లో హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న ఒలింపిక్ సిల్వర్ మెడలిస్ట్ పి.వి. సింధు

బంతి తగిలి పాకిస్థాన్ యువ క్రికెటర్ మృతి



ఇస్లామాబాద్: బౌలర్ వేసే బంతిని అంచనా వేయకపోవడం వల్ల మైదానంలో యువ క్రికెటర్ మృత్యువాత పడ్డాడు. పాకిస్థాన్‌కు చెందిన జుబైర్ అహ్మద్ మర్దాన్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తుండగా బౌలర్ విసిరిన బౌన్సర్ అతని తలను బలంగా తాకింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈసంఘటన ఆగస్టు 14న జరిగింది. ఈ విషయాన్ని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తన ట్విట్టర్ ద్వారా వెల్లడించింది. జుబైర్ మరణం ఆటగాళ్లకు భద్రత ముఖ్యమనే విషయాన్ని గుర్తుచేస్తోందని వ్యాఖ్యానించింది.ఎల్లవేళలా హెల్మెట్ ధరించాలని సూచిస్తూ, మృతుడి కుటుంబానికి సంతాపాన్ని తెలిపింది.

పాక్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మార్దన్‌లో జరిగిన టీ20 మ్యాచ్‌లో జుబైర్... క్వెట్టా బియర్స్ జట్టు తరుపున ఆడుతున్నాడు. క్వెట్టా బియర్స్ జట్టు తరుపున నాలుగు లిస్ట్ ఏ, టీ20 మ్యాచ్‌లు ఆడాడు. కొన్నేళ్ల క్రితం దేశవాళీ టోర్నీలో ఆడుతూ ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్, ప్రత్యర్థి జట్టు బౌలర్ సీన్ అబాట్ వేసిన బంతి తగిలి మృతిచెందిన సంగతి తెలిసిందే. వర్థమాన ఆటగాడు జుబైర్ అహ్మద్ జమనాస్ అకాడమీలో సభ్యుడు. కామెంటేటర్, ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు డీన్ జోన్స్ తన ట్విట్టర్‌ఖాతా ద్వారా జుబైద్ మృతికి సంతాపం తెలియజేశారు.

పాంటింగ్‌ను గుర్తుకు తెస్తున్న కోహ్లీ : మైకేల్ హస్సీ





న్యూఢిల్లీ: అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్న విరాట్ కోహ్లీపై ప్రశంసల జల్లు కురుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆస్ట్రేలియా ఆటగాడు మైకెల్ హస్సీ విరాట్‌ను ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌తో పోల్చాడు. మైదానంలో అతని నాయకత్వ లక్షణాలకు ముగ్ధుడైన ఆయన కోహ్లీ నాయకత్వ శైలి రికీపాంటింగ్‌కు దగ్గరగా ఉందని పేర్కొన్నాడు. కోహ్లీ అద్భుతమైన ఆటగాడు. ఆయన కెప్టెన్సీ నిర్వహించే విధానం నాకు నచ్చుతుంది. మైదానంలో అతని దందుడుకు స్వభావం, హావభావాలు, గెలవాలన్న తపన నన్ను అమితంగా ఆకట్టుకున్నాయి. జట్టును వీలైనంత ముందుకు నడపడానికి కోహ్లీ ప్రయత్నిస్తాడు. శిక్షణలో, ఆటలో నాణ్యత పాటించడంలో అతనికి అతనే సాటి. మ్యాచ్ గెలవాలన్న తపన,పోటీతత్వం లాంటిలక్షణాలు పాంటింగ్‌ను గుర్తుతెస్తాయి అని హస్సీ అన్నారు. మరోసారి ఐపిఎల్‌లో అడుగుపెడుతున్న చెన్నై సూపర్ కింగ్స్ జట్టు గురించి మాట్లాడుతూ...ఐపిఎల్‌లో సిఎస్‌కె పునరాగమనం చాలా ఉత్తేజంగా ఉందని అన్నారు.

జట్టుతో తనకు చాలా జ్ఞాపకాలు ముడిపడి ఉన్నాయని తెలిపారు. రెండు సంవత్సరాల తర్వాత తిరిగి వస్తోంది కాబట్టి జట్టుకు ఇది సవాల్ లాంటిదే అని అన్నారు. ఈ జట్టుకు కోచ్‌గా పనిచేసేందుకు ఆసక్తి ఉందా అన్న ప్రశ్నకు సమాధానంగా అవకాశం వస్తే తప్పకుండా చేస్తానని తెలిపారు. సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో భారత్ వన్డే సిరీస్ ఆడనున్న విషయం తెలిసిందే. శ్రీలంకతో టెస్టు సిరీస్ విజయం తర్వాత భారత్ ఆత్మవిశ్వాంస పెరిగిందని చెబుతూ...మ్యాచుల్లో భారత్ ప్రదర్శన మేటిగా ఉందన్నారు. అయితే ఆస్ట్రేలియా సిరీస్ మాత్రం భిన్నంగా ఉంటుందని వ్యాఖ్యానించారు.

షరపోవాకు యుఎస్ ఓపెన్ వైల్డ్‌కార్డ్



మాస్కో: 18నెలల నిషేదం ముగిసిన తర్వాత మాజీ వరల్డ్ నంబర్ వన్, రష్యా స్టార్ మరియా షరపోవా తొలి గ్రాండ్‌స్లామ్‌లో ఆడాలన్న ఆశ ఎట్టకేలకు తీరింది. షరపోవాకు యుఎస్ ఓపెన్ వైల్డ్‌కార్డ్ లభించింది. ఈమేరకు యుఎస్ ఓపెన్ ప్రతినిధులు అధికారిక ప్రకటన చేశారు. నిషేధిత ఉత్ప్రేరకం వాడినందుకు 15 నెలల నిషేధానికి గురైన షరపోవా ఏప్రిల్‌లో తిరిగి కోర్టులో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. అయితే నిషేధం ముగిసినప్పటికీ ఫ్రెంచ్ ఓపెన్ నిర్వాహకులు ఆమెకు వైల్డ్‌కార్డ్ ఇచ్చేందుకు తిరస్కరించారు. అంతకుముందు వైల్డ్‌కార్డు ఎంట్రీతోనే స్టట్‌గార్ట్, మాడ్రిడ్, రోమ్ వంటి టోర్నీల్లో షరపోవా ఆడింది.

30ఏళ్ల షరపోవాకు వైల్డ్‌కార్డ్ ఇవ్వడాన్ని చాలా మంది ఆటగాళ్లు వ్యతిరేకించారు. గాయం కార ణంగా వింబుల్డన్ క్వాలిఫయింగ్ టోర్నీ నుంచి షరపోవా తప్పుకున్న షరపోవా ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 148వ ర్యాంకులో ఉంది. షరపోవాతో పాటు అమెరికాకు చెందిన టేలర్ టౌన్సెండ్, క్యాలాడే, సోఫియా కెనిన్, ఆష్లే క్రాట్జర్; బ్రియాన్నే మైనర్, అమన్డినే హెస్సీలకు వైల్డ్ కార్డు ఎంట్రీ లభించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.